
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

18-10-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 259 పేజీలు: 16 వెల: 8.00

## కాంగ్రెస్‌తో దోస్తీకి డిఎంకె గుడ్‌బై

## రష్యా చమురు దిగుమతిపై ఆంక్షలు ఎత్తివేత

5లో

# ఇంటర్నెట్ వినియోగం పిల్లల ప్రాథమిక హక్కు

- వయసు ఆధారిత నిషేధానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- ఆన్‌లైన్ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలి
- అభ్యంతరకర కంటెంట్ తొలగింపులో వైఫల్యంపై అసహనం
- సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నియంత్రణ ఉండాలి
- ప్రాథమిక పాఠశాల నుంచే అవగాహన కల్పించాలి
- కేంద్రానికి ద్విసభ్య ధర్మాసనం కీలక సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఇంటర్నెట్ వినియోగాన్ని పిల్లలకు కూడా ఒక ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించింది. ఇంటర్నెట్ వినియోగంపై వయసు ఆధారిత నిషేధం విధించ డాన్ని సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. ఇంటర్నెట్‌ను పొందడం, వినియోగించడం పిల్లలకు కూడా ప్రాథమిక హక్కేనని స్పష్టం చేసింది. "రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ)తో కలిపి చదివిన ఆర్టికల్ 21 ప్రకారం, ఇంటర్నెట్‌ను వినియోగించుకునే, పొందే హక్కు ప్రతి వ్యక్తి ప్రాథమిక హక్కు అని చెప్పడానికి మాకు ఎలాంటి సంకోచం లేద్ను అని పేర్కొంది. "మన పిల్లలు, వారి వయస్సుతో సంబంధం లేకుండా, అవే హక్కులను అనుభవి స్తారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రక్షి ంచదగిన మనస్సాక్షి లేదా వ్యక్తీకరించదగిన వాక్ స్వాతంత్రం లేదని చెప్పడం ఎంత అసంబద్ధమో, ఆ హక్కులను పూర్తిగా నిరాకరించడంకూడా అంతే అసం >>2



## పురపాలిక ఎన్నికలు

# రెండో రోజు భారీగా నామినేషన్లు

1400 పైబడి దాఖలు

నేడే ఆఖరి రోజు

3లో

# స్ట్రైక్ రేటు 100% సాధించాలి



## కూటమి అభ్యర్థుల విజయం ఖాయం

## వైసిపి చర్యలపై అప్రమత్తంగా ఉండండి

### రెచ్చగొడితే రెచ్చిపోకండి సంయమనంతో మెలగాలి

### ఎన్‌డియే నేతలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చంద్రబాబు పిలుపు

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసే ఘట్టం నుంచి పోలింగ్ వరకు కూటమి అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు సమన్వయంతో ఉండాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికలను ఏదో విధంగా అడ్డుకోవాలని వైసిపి ప్రయత్నిస్తుందన్నారు. అల్లర్లు సృష్టిస్తుందన్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. సహనంతో, కలిసి కట్టుగా మనం ఈ పరిస్దితులను ఎదుర్కొవాలన్నారు. కూటమి అభ్యర్థులు పోటీ చేసిన అన్ని స్దానాల్లో 100శాతం స్ట్రైక్‌రేటుతో గెలుస్తారన్నారు. నామినేషన్ల దాఖలుకు కూటమి నేతలు అభ్యర్థులతో కలిసే వెళ్లాలని సూచించారు. రెచ్చగొడితే రెచ్చిపోకండి, వెంటనే అధికారులకు, పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇవ్వండన్నారు. శనివారం సిఎం చంద్రబాబు మూడు పార్టీల నేత లకు కీలక దిశానిర్దేశంచేసారు. నామినేషన్ల వేళ కూటమి నేతలకు సిఎం చంద్రబాబు కీలక సూచనలు చేసారు. శనివారం ఉదయం కూటమి నేతలతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలిరోజుఘటనలను దృష్టిలో >>2

# పురపోరు.. రణరంగం

నామినేషన్ల సందర్భంగా ఘర్షణలు

రాయలసీమలో పలుచోట్ల ఉద్రిక్తతలు

పులివెందులలో గాలిలోకి కాల్పులు

ఎంపి అవినాష్‌రెడ్డికి ఎస్పీ హెచ్చరిక

కడపలో టిడిపి-వైసిపి పరస్పర దాడులు

మాజీ డిప్యూటీ మేయర్ కొడుక్కి కత్తిపోట్లు

రవీంద్రనాథరెడ్డి, అంజద్ బాషాకు నోటీసులు

రాయచోటిలో దాడులు, వాహనాలు ధ్వంసం

అంతర్రాష్ట ముఠా అరెస్టు, ఆయుధాలు స్వాధీనం

రాజంపేటలో ఎమ్మెల్యే ఇంటిపై మూకదాడి

తాడిపత్రిలో వేర్వేరుగా నామినేషన్ కేంద్రాలు

దర్శిలో వైసిపి- టిడిపి వర్గాల మధ్య తోపులాట

పల్నాడు జిల్లాలో వైసిపి నేతలు గృహనిర్బంధం

పులివెందుల, తిరుపతి, కడప ఘటనలపై

హైకోర్టులో వైఎస్సార్సీపి పిటిషన్

దాడులను ఖండించిన మాజీ సిఎం జగన్

నేడు గవర్నర్‌తో భేటీ, ఫిర్యాదు యోచన



రాజంపేటలో కర్రలు, రాళ్లతో పరస్పర దాడులు



కడప ఎంపి అవినాష్ రెడ్డికి నోటీసులు అందజేస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్



పులివెందులలో ఆందోళనకారులను అదుపు చేయడానికి గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవాక్తప్రతినిధి:** తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఎపిలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ కొనసాగుతుంది. నామినేషన్ల రెండవ రోజైన శనివారం రాష్ట్రమంతటా కీలకంగా రాయలసీమ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకుంది. పులివెందుల్లో అధికార, విపక్షాల కవ్వింపులు, ఘర్షణల నేపథ్యంలో పోలీసులు కాల్పులు జరిపారు. దాదాపుగా రాష్ట్రంలో కీలకనగరాలు, పట్టణాల్లోనామినేషన్ కేంద్రాల వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది, నామినేషన్ల తొలిరోజు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలు దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికలకోడ్, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున సమస్యాత్మక ప్రాంతాల్లో వైఎస్సార్సీపి నేతలకు నోటీసులు ఇచ్చారు. పలువురు నేతలను గృహ నిర్బంధం చేశారు. కడప జిల్లాలో వైఎస్సార్సీపి నేతలు అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, అంజాద్‌బాషాకు నోటీసులు అందజేశారు. అల్లర్లు, గొడవలు సృష్టించవద్దని నేతలను పోలీసులు కోరారు. 144 సెక్షన్ ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు చేయకూడదని నోటీసుల్లో పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోనూ వైఎస్సార్సీపి నేతలను గృహనిర్బంధంచేశారు. మాచర్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని గృహ >>2

## టిడిపి రెండు, మూడు జాబితాలు

2లో

రెండు కార్పొరేషన్లు, 32 మున్సిపాలిటీలకు అభ్యర్థుల ప్రకటన

బిసిలు, మహిళలకు అగ్రతాంబూలం... పట్టభద్రులకు పెద్దపీట

## విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధా

జనసేన తొలి జాబితా విడుదల 2లో

2 కార్పొరేషన్లు, 12 మున్సిపాలిటీలకు అభ్యర్థుల ప్రకటన



# గీత దాటొద్దు

- శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినచర్యలు
- నామినేషన్ కేంద్రాల వద్ద నిబంధనలు పాటించాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపైనా చర్యలు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

**అమరావతి, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు శాంతిభద్రతలపరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమి షనర్ అనిల్ చంద్ర >>2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, ఐజి రాజకుమారి, ఎన్నికల కార్యదర్శి డాక్టర్ ఎ.మల్లిఖార్జున

# కోల్‌కతాలో ఘోరం దుర్గామాత మండపం వద్ద తొక్కిసలాట

## 17 మంది మృతి, 40మందికి పైగా గాయాలు

### ఐదుగురి పరిస్థితి విషమం, ఘటనపై సిఎం సువేందు విచారం



తొక్కిసలాటలో గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**కోల్‌కతా,అక్టోబరు 17:** పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర కోల్‌కతాలో శనివారం ప్రముఖ దుర్గాపూజ మండపం వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 17 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో కనీసం 35 మందిని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చోర్ బాగన్ సార్వజనిన్ దుర్గాపూజ మండపం వద్ద ఈ ఘటన జరిగింది. వర్షం పడుతున్న సమయంలో మండపాన్ని సందర్శించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో, బయటకు వెళ్లే మార్గం వద్ద తొక్కిసలాట జరిగినట్లు కోల్‌కతా పోలీసులు వెల్లడించారు. శనివారం రాత్రి సుమారు 7.40 గంటల సమయంలో గిరీష్ పార్క్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదా పార్క్ (చోర్ బాగన్) పూజా మండపం నిష్క్రమణ ద్వారం వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులందరినీ రక్షించి ఎంసీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, వైద్య బృందాలతో కూడిన అంబులెన్సులను రంగంలోకి దించినట్లు తెలిపారు.

ముందస్తు జాగ్రత్తగా పూజా మండపాన్ని సందర్శకుల కోసం మూసివేశారు. ఘటనపై సమాచారం అందుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అగర్వాల్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. చోర్ బాగన్ పూజా మండపం వద్ద తొక్కిసలాట జరిగినట్లు తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి, విచారానికి గురయ్యాను. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం, మనోబలం కలగాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నానని ఆమె ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఘటనను ప్రత్యక్షంగా చూసిన ఓ వ్యక్తి మాట్లాడుతూ, తొక్కిసలాట సమయంలో పలువురు స్పృహ కోల్పోయారని తెలిపారు.

క్షతగాత్రుల్లో కొందరిని మోటార్‌సైకిళ్లపై ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ, మండపం ప్రవేశ ద్వారం చాలా ఇరుకుగా ఉంది. బయటకు వెళ్లే ద్వారం కూడా ఇరుకుగానే ఉంది. ఆ ప్రాంతంలో సరైన వెలుతురు కూడా లేదు. నా కుమార్తె, మనవరాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో మధ్యప్రదేశ్ సిఎం భేటీ

తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

కేంద్రం సహకారంతోనే ఎపి రాజధాని అమరావతి నిర్మాణం: సిఎం వెల్లడి

మోహన్‌యాదవ్‌ను సత్కరించిన బాబు

ఇంద్రకీలాద్రిలో కనకదుర్గమ్మ దర్శనం

విజయవాడ ఉత్సవ్‌కు హాజరు

డి.సిఎం పవన్‌తోనూ సమావేశం

త్వరలో మధ్యప్రదేశ్‌కు వస్తానని హామీ



శనివారంఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్‌కు బాబు ఆహ్వానం

**అమరావతి, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానిని అంతర్జాతీయ స్థాయిలో అబ్బురమన్పించే రీతిలో నిర్మిస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. మధ్య ప్రదేశ్ సిఎం మోహన్‌యాదవ్ శనివారం ఎపిలో పర్యటించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరాఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన, ముందుగా ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయానికివెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీఅయ్యారు. ఈ భేటీలో ఎపిలో పారిశ్రామీకరణ, విద్యాభివృద్ధికి తీసు >>2

18-10pg2exHMNWJQE.qxd:18-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1





శనివారం డి.సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన మధ్య ప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్

# మధ్యప్రదేశ్ సిఎం భేటీ

>> కుంటున్న కార్యాచరణను సిఎం మోహన్ యాదవ్‌కు వివరించారు. సిఐఐ సదస్సుకు నవంబరులో విశాఖ రావాలని చంద్రబాబు యాదవ్‌ను కోరారు. రాజధాని అమరావతిలో ట్విన్ టవర్లు, ఉద్యానీకరణ, వివిధ రంగాల్లో తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన రుణాలను అందించేందుకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎబిబి) ఆసక్తి చూపించాయని చంద్రబాబు మధ్యప్రదేశ్ సిఎంకు తెలిపారు. ఈ అభివృద్ధిలో భాగంగా, ఎడిబి అదనంగా రూ.15,000 కోట్ల రుణాన్ని మంజూరు చేయనుందన్నారు. ఇందులో ప్రపంచ బ్యాంకు, ఎడిబి చెరో రూ.7,500 కోట్లను సమకూర్చనున్నాయి. దీనికి సంబంధించిన ఆమోద ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. ఈ నిధులు 2031 సంవత్సరం వరకు దశలవారీగా విడుదల చేయనున్నాయి. ఈ ప్రాజెక్టులో మొదటి దశ 2029 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశామని ప్రపంచ బ్యాంకు, ఎడిబి, ఇతర ఆర్థిక సంస్థల నిధులతో చేపట్టే ప్రాజెక్టులను పర్యవేక్షించేందుకు, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ (పిఎంసి) సంస్థను నియమించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్‌డిఎ) టెండర్లను ఆహ్వానించిన విషయం వివరించారు. ప్రస్తుతం ఉన్న పిఎంసి సంస్థతో ఒప్పందం 2027 జనవరిలో ముగియనున్న నేపథ్యంలో, తదుపరి సంస్థను ఎంపిక చేసేందుకు సిఆర్‌డిఎ కొత్త టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తెలిపారు. సిఎం నివాసానికి వచ్చిన ఆయనకు మంత్రి నారా లోకేష్ స్వాగతంపలికారు.

**డి.సిఎం పవన్ కల్యాణ్‌తో మధ్యప్రదేశ్ సిఎం భేటీ**

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతోపాటు విజయవాడ ఉత్సవ్ 2.0లో పాల్గొనేందుకు విజయవాడకు వచ్చిన ఆయన శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్‌కు పవన్ కల్యాణ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్య అభివృద్ధి సంబంధితమైన పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా నాగార్జునసాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణ చర్యలను మరింత బలోపేతం చేసే అంశాన్ని పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. అలాగే, జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా నాగార్జునసాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో గౌర్ (అడవి దున్నలు) పునఃప్రవేశానికి సంబంధించిన ఒప్పందాన్ని త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

# టిడిపి రెండు, మూడు జాబితాలు

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల రెండో జాబితా విడుదలైంది. తొలిసారిగా జరుగుతున్న మచిలీపట్నం కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా ప్రకటించింది, ఆకివీడు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా నిలోఫర్ షేక్, బేతంచర్ల మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా లోకేశ్ గౌడ్, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా దొడ్ల విజయలక్ష్మి, చీరాల మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా యెర్రిచర్ల హానీ స్పందన, డోన్ మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా కొట్టా సుజాతమ్మ, గుత్తి మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా గోవిందరాజులు తమిళ్ సెల్వి, గుంతకల్లు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా యశోద, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా రొంగల అనుష, కదిరి మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా షేక్ సమీరా, కల్యాణదుర్గం మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా బుట్టా లక్ష్మి, కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా కన్నెకంటి అమూల్య, కొవ్వూరు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా జొన్నలగడ్డ రాధారాణి, నాయుడుపేట మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా షకీరా, నందిగామ మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా శాఖమూరి వంశీధర్, నందికొట్కూరు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా సబూ రున్నీసా, నర్సీపట్నం మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా చింతకాయల పద్మావతి, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా నంద్యాల రాఘవరెడ్డి, వెంకటగిరి మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా దొంతు శారద, ఉయ్యూరు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్, ఏలేశ్వరం మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా యార్లగడ్డ అక్షిత, ఎమ్మిగనూరు మున్సిపాలిటీ టిడిపి అభ్యర్థిగా మాచాని సునీతలను ప్రకటించారు. మిగిలిన మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల ఎంపికపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇంకా నలుగురు మేయర్ అభ్యర్థులను టిడిపి ప్రకటించాల్సి ఉంది. గుంటూరు, ఒంగోలు మేయర్ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. మచిలీపట్నం, మంగళగిరి అభ్యర్థులను టిడిపి ప్రకటించాలి. ఇంకా 49 మంది మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థులను టిడిపి ప్రకటించాల్సి ఉంది. అభ్యర్థుల ఎంపిక కోసం ఐవిఆర్ఎస్ ద్వారా టిడిపి సర్వేలు చేసింది. నామినేషన్లకు ఆదివారం చివరి రోజు కావడంతో అభ్యర్థుల ఎంపిక ఉదయానికల్లా కొలిక్కి వచ్చే అవకాశముంది. వార్డుల అభ్యర్థులపై జిల్లాల్లో కూటమి నేతల ఉమ్మడి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇప్పటికే పట్టణ ఎన్నికల బరిలో నిలవనున్న టిడిపి అభ్యర్థుల తొలి జాబితా ప్రకటన విడుదల చేసింది. ఏడు కార్పొరేషన్లు, 29 మున్సిపాలిటీలకు అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. బిసిలు, మహిళలు, యువతకు ప్రాధాన్యం ఇస్తూ అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. తొలి జాబితాలో 22 మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులకు అవకాశం కల్పించింది. టిడిపి ప్రకటించిన 36 మంది అభ్యర్థుల్లో 16 మంది బిసి అభ్యర్థులకు అవకాశం దక్కింది. 19 మంది మహిళలకు అవకాశమిచ్చింది. జనరల్ మహిళలకు రిజర్వు చేసిన స్థానాల్లోనూ బిసి మహిళలకు అవకాశం. 7 కార్పొరేషన్లలో నాలుగు మేయర్‌స్థానాల్లో బిసి అభ్యర్థులకు అవకాశం కల్పించింది. టిడిపి తొలి జాబితాలో ప్రకటించిన 36 మంది అభ్యర్థుల్లో 25 మంది పట్టభద్రులు ఉన్నారు. చిత్తూరు మేయర్ టిడిపి అభ్యర్థిగా కటారి హేమలత, కడప మేయర్ టిడిపి అభ్యర్థిగా నెల్లటూరి సువర్ణ, కర్నూలు మేయర్ టిడిపి అభ్యర్థిగా విజయ ప్రత్యూష, నెల్లూరు మేయర్ టిడిపిఅభ్యర్థిగా పి.రూప్‌కుమార్, తిరుపతి మేయర్ టిడిపి అభ్యర్థిగా మన్నెం శ్రీనివాసప్రసాద్, విశాఖమేయర్ టిడిపి అభ్యర్థిగా ముక్క శ్రావణి, విజయనగరం మేయర్ టిడిపి అభ్యర్థిగా అవనపుభార్గవి ఉన్నారు.

**మూడో జాబితా విడుదల**

టిడిపి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల మూడో జాబితా శనివారం రాత్రి విడుదలైంది. 12 మంది అభ్యర్థులతో టిడిపి మూడో జాబితా విడుదల చేసింది. గుంటూరు కార్పొరేషన్ టిడిపి అభ్యర్థిగా కోవెలమూడి లక్ష్మి అపర్ణ, ఒంగోలు కార్పొరేషన్ అభ్యర్థిగా నల్లమిల్లి శ్రీశిల్ప, చీమకుర్తి ఛైర్మన్ అభ్యర్థిగా సిద్ద సుధాకర్, కనిగిరి ఛైర్మన్ అభ్యర్థిగా అచ్చాల తిరుపతమ్మ, మండపేటఛైర్మన్ అభ్యర్థిగా వేగుళ్ల అజయ్, నూజివీడు ఛైర్మన్ అభ్యర్థిగా బర్రె ఇళయరాజా, పలమనేరు ఛైర్మన్ అభ్యర్థిగా సి.రాజ్యలక్ష్మి, పార్వతీపురం ఛైర్మన్ అభ్యర్థిగా బెలగాం కరుణ, పిడుగురాళ్ల ఛైర్మన్ అభ్యర్థిగా షేక్ బాబావలి, పుంగనూరు ఛైర్మన్ అభ్యర్థిగా నయిమా తాజ్, సత్తెనపల్లి ఛైర్మన్ అభ్యర్థిగా మారెళ్ల రామాంజనేయులు, వినుకొండ ఛైర్మన్ అభ్యర్థిగా చెరుకుంపాలెం షమీమ్ ఖాన్ పోటీ చేయనున్నారు.

# పిల్లల ప్రాథమిక హక్కు

>> బద్ధం అని పేర్కొంది. "బాలల లైంగిక దోపిడీ, దుర్వినియోగ సామగ్రి (సిఎస్ఇఎఎం) గురించి భారత అధికారులకు నివేదించడంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమవుతున్నా యని ఆరోపిస్తూ, బాలల హక్కుల స్వచ్ఛంద సంస్థ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్', మరో దరఖాస్తుదారు దాఖలు చేసిన దరఖాస్తులపై విచారణ జరుపుతూ, జస్టిస్‌లు జె.బి. పర్దివాలా, కె.వి.చంద్రన్ ఈ వ్యాఖ్యలుచేశారు. అదే సమయంలో ఆన్‌లైన్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మరింత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ అవసరమని పేర్కొంది. పిల్లల భద్రతను కాపాడుతూనే వారి హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి, ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికలకు న్యాయస్థానం సూచించింది.

పిల్లల భద్రత, వారి స్వేచ్ఛ పరస్పర విరుద్ధమైన అంశాలు కావని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పిల్లలకు ఇంటర్నెట్ ప్రాప్యతను పూర్తిగా నిరాకరించడం సమంజసం కాదని పేర్కొంది. భద్రత పేరుతో వారి ప్రాథమిక హక్కులను తొలగించకూడదని స్పష్టం చేసింది. వయసు ఆధారంగా కఠినమైన ఆంక్షలు విధిస్తే పిల్లలు నియంత్రణ లేని, మరింత ప్రమాదకరమైన వెబ్‌సైట్ల వైపు వెళ్లే అవకాశం ఉందని కోర్టు హెచ్చరించింది. ఆన్‌లైన్‌లో ఎవరైనా పిల్లలను ప్రలోభపెట్టినా, బెదిరించినా, ఆంక్షలను ఉల్లంఘించామని తల్లిదండ్రులు శిక్షిస్తారనే భయంతో వారు జరిగిన విషయాన్ని చెప్పకపోవచ్చని అభిప్రాయపడింది. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నప్పటికీ పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్ ఆన్‌లైన్‌లో కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. బాధితులను రక్షించడంలో నియంత్రణ సంస్థలు, సోషల్ మీడియా వేదికలు తగిన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తంచేసింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లలో రీడైరెక్ట్ లింకులు, వెబ్‌సైట్ల ద్వారా పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను చెల్లింపు ప్రమోషన్ల రూపంలో ప్రచారం చేస్తున్నారనే నివేదికలు కూడా ఈ విచారణకు కారణమయ్యాయి. ప్రస్తుతం ఇలాంటి కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థ ప్రధానంగా వ్యక్తిగత ఫిర్యాదులపైనే ఆధారపడుతోందని కోర్టుపేర్కొంది. ఒక ప్లాట్‌ఫామ్‌లో కంటెంట్‌ను గుర్తించి తొలగించినా.. అదే కంటెంట్ ఇతర వేదికల్లోనూ ఉందని ఆటోమేటిక్‌గా గుర్తించే వ్యవస్థ లేదని తెలిపింది. దీంతో కంటెంట్ తొలగింపులో జాప్యం జరిగి, అది మరింతగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వివరించింది. ఈ విషయంలో సమర్థమైన చర్యల కోసం అధికారులు, ప్లాట్‌ఫామ్‌లు మరింత కాలం తీసుకోవడాన్ని అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది.

పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను వేగంగా గుర్తించి తొలగించేందుకు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, ఇంటర్నెట్, సోషల్ మీడియా సంస్థలకు పలు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా కంటెంట్‌కు సంబంధించిన పెర్సెప్చువల్ హ్యాష్‌లు, వెబ్ చిరునామాలతో కూడిన జాతీయ డేటాబేస్‌ల ఏర్పాటుకు మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనివల్ల ఒకే కంటెంట్‌ను వివిధ ప్లాట్‌ఫామ్‌లలో గుర్తించడం, సమన్వయంతో తొలగించడం సులభమవుతుందని పేర్కొంది. పిల్లలకు ఆన్‌లైన్ ప్రమాదాలపై ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే వేధింపులు, బెదిరింపులను గుర్తించడం, అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేదా నమ్మకమైన పెద్దల సహాయం కోరడం వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని పేర్కొంది. పిల్లలపై ఆన్‌లైన్ లైంగిక దుర్వినియోగాన్ని అరికట్టడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు.. ఆ పేరుతో వారి రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించకూడదని పేర్కొంది. అభ్యంతరకర కంటెంట్ వేగంగా తొలగించడంతో పాటు, తప్పుగా కంటెంట్ తొలగించే చర్యలను నివారించే వ్యవస్థలుకూడా ఉండాలని సూచించింది. పిల్లలకు ఇంటర్నెట్‌ను పూర్తిగాదూరంచేయడం కాకుండా.. దాన్ని సురక్షితంగా వినియోగించేలా అవగాహన కల్పించడం, దుర్వినియోగాన్ని అరికట్టడం, వారి హక్కులను కాపాడటం ఈ ఆదేశాల ప్రధాన ఉద్దేశమని కోర్టు అభిప్రాయపడింది.

# పురపోరు.. రణరంగం

>> నిర్బంధం చేశారు. నోటీసులు జారీచేసినపోలీసులు నామినేషన్ల దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని నరసరావుపేటలో హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసులు ఇంత కట్టుదిట్టమైన చర్యలు చెపట్టినప్పటికి రెండవ రోజు శనివారం పలు నామినేషన్ల కేంద్రాల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగాయి,

**తాడిపత్రిలో భారీగా పోలీసుల మోహరింపు :** స్థానిక నామినేషన్ల దృష్ట్యా అనంతపురం జిల్లా తాడిపత్రిలో భారీగా పోలీసులను మోహరించారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం వద్ద బలగాలు తనిఖీలు చేస్తున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వజ్రవాహనం, బాష్పవాయువు గోళాలను పోలీసులు సిద్ధం చేశారు. తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలుకు టిడిపి, వైఎస్సార్సీపి అభ్యర్థులకు వేర్వేరుగా గదులు కేటాయించారు.

# రాజంపేటలో రణరంగం

## వైసిపి,టిడిపి పరస్పర రాళ్ల దాడులు

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఇంటిపై దాడి

### ఇరు వర్గాలకు గాయాలు

**రాజంపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో రాజంపేట రణరంగంగా మారింది. నామినేషన్ల సందర్భంగా చోటు చేసుకున్న పరిణామం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వైసిపి, టిడిపి వర్గాలు పరస్పరం రాళ్లదాడులు చేసుకున్నారు. ఇరు పార్టీలకు చెందిన వారు పెద్ద ఎత్తున నామినేషన్ల కేంద్రానికి సమీపంలో జనాలను మొహరించారు. ఈలలు, కేకలు అరుపులతో నామినేషన్ కార్యక్రమం జరుగుతున్న మున్సిపాలిటీ కార్యాలయం పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి. ఒకవైపు వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మరోవైపున టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజులు వర్గీయులతో మోహరించారు. నామినేషన్లను అడ్డుకుంటున్నారనే ఆగ్రహంతో వైసిపి వర్గాలు రాళ్ల దాడికిదిగాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఇంటిపై టిడిపి వర్గాలు దాడికి దిగాయి. ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేశారు. టిడిపి దాడికి నిరసనగా ఎమ్మెల్యే అమర్నారెడ్డి రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌కు ఫోన్లో జరిగిన విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి రెడ్డి మాట్లాడుతూ రాజంపేటలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడు లేదని, ఇలాంటి అరాచకాలు మంచిది కాదని, పోలీసుల వైఫల్యం జరిగిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి, వైసీపీవర్గీయులు పోలీసులను నిలదీశారు. ఇంటిపై దాడికి దిగుతుంటే ఏం చేస్తున్నారని వాగ్వివాదానికి దిగారు. మరోవైపు టిడిపి అసెంబ్లీ జగన్ మోహన్ రాజు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడ్డ టిడిపి నేత దేవేంద్రను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదట రాళ్ల దాడికి దిగింది వైసీపీ నేతలేనని, కవ్వింపు చర్యలకు పాల్పడింది వారే అన్నారు. పరస్పర దాడుల్లో వైసిపి, టిడిపి వర్గీయులకు పలువురికి గాయాలు అయ్యాయి. ఇద్దరు మాత్రమే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు.

# గీత దాటొద్దు

>> పునేతా తెలిపారు. స్థానిక రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన శనివారం మీడియా సమావేశంలో ఐజి రాజకుమారి, రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డాక్టర్ ఎ.మల్లిఖార్జునతో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు తలెత్తిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీలు), పోలీసు కమిషనర్లను తక్షణమే అప్రమత్తం చేసి పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద సిసిటివి కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, హైకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. నామినేషన్ల దాఖలు సమయంలో నిర్దేశించిన నిబంధనల ప్రకారం అభ్యర్థితో పాటు అనుమతించిన ముగ్గురు వ్యక్తులకు మాత్రమే ప్రవేశం కల్పించాలని స్పష్టం చేశారు. ఈ నిబంధన అమలులో ఎలాంటి ఉల్లంఘనలకు అవకాశం ఇవ్వకూడదని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో గానీ, శాంతిభద్రతల పరిరక్షణలో గానీ అధికారులు నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అనిల్ చంద్ర పునేతా హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించిన అధికారులపై నిబంధనల ప్రకారం సస్పెన్షన్ లేదా బదిలీవంటి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించేలా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు.

**ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట పోలీసు బందోబస్తు:**

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో ఐజిగా డిప్యూట్ కాబడిన బి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా క్రిటికల్, హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల పరిధిలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేందుకు అన్ని జిల్లాల ఎస్పీలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై పోలీసులు తక్షణమే స్పందించి పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు బి.రాజకుమారి తెలిపారు. ఏ చిన్న అవాంఛనీయ ఘటన జరిగినా వెంటనే స్పందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. సిసిటివి కెమెరాల ఏర్పాటు, వీడియో కవరేజ్‌తో పాటు తగిన పోలీసు బందోబస్తు కల్పించి, నామినేషన్ల దాఖలు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# స్ట్రైక్ రేటు 100% సాధించాలి

>> పెట్టుకుని వైసిపి చర్యలపై అప్రమత్తంగా ఉండాలని.. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని స్పష్టం చేసారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యత, సమన్వయమే కీలకమని సిఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన దిశగా సమష్టిగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యత, సమన్వయం కీలకమని చంద్రబాబు స్పష్టంచేశారు. టెలికాన్ఫరెన్స్‌లోపాల్గొన్న టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన నేత నాదెండ్ల మనోహర్, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌పాల్గొన్నారు. ఎన్నికల్లో మూడు పార్టీలనేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని స్పష్టం చేసారు.



శనివారం ఉండవల్లిలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ భేటీ

# పులివెందులలో నామినేషన్ల నిప్పు!

## టియర్ గ్యాస్.. గాల్లోకి కాల్పులు

## లాఠీచార్జితో చేసిన తగ్గని వైసీపీ సైన్యం

## పలువురు వైసీపీ నాయకులు, పోలీసులకు

## గాయాలు, ధ్వంసమైన వాహనాలు

**పులివెందుల, అక్టోబర్ 17:** పులివెందుల పురపాలక సంఘం నామినేషన్ల ప్రక్రియ రెండో రోజే తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలు రాళ్లదాడులకు దారితీయడంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంతోపాటు గాల్లోకి కాల్పులు జరిపారు. పోలీసుల అప్రమత్తత, ఉన్నతాధికారుల జోక్యంతో ఇరువర్గాలను వేర్వేరుగా నిలువరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలతోపాటు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం. ఘర్షణలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి.నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు ప్రశాంతంగా సాగగా, రెండోరోజు శనివారం మధ్యాహ్నం పరిస్థితులు ఒక్కసారిగామారిపోయాయి. టిడిపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు రావడంతో నామినేషన్ కేంద్రం పరిసరాల్లో రాజకీయ వేడి పెరిగింది. మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అభ్యర్థులతో కలిసి నామినేషన్ కేంద్రం వైపు కదిలారు. అప్పటికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ పూర్తికాకపోవ డంతో, వారు నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం మరుసటి రోజు ఉదయం అవకాశం కల్పిస్తామని పోలీసులు ఎంపీకి సూచించినట్లు తెలిసింది.అయితే, ముందుగా సమయం కేటాయించి నందున తాము కూడా నామినేషన్లు దాఖలు చేయాల్సిందేనని వైసీపీశ్రేణులు ముందుకుకదిలినట్లు సమాచారం. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని, పెద్ద సంఖ్యలో గుమిగూడేందుకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. ఈక్రమంలో ఇరువైపులా ఉద్రిక్తత పెరిగి, పోలీసులకు వైసీపీ శ్రేణులకు మధ్య తోపులాట చోటుచేసు కుంది. దీంతో నామినేషన్ కేంద్రం పరిసరాలు ఒక్కసారిగా ఉద్రిక్తతకు కేంద్రంగా మారాయి.

**రాళ్లదాడి.. లాఠీచార్జి.. టియర్ గ్యాస్ ప్రయోగం**

తోపులాట తీవ్రరూపం దాల్చడంతో పోలీసులపై రాళ్లు, గాజు సీసాలు విసిరినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తొలుత లాఠీచార్జి చేపట్టారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో టియర్ గ్యాస్ ప్రయోగించారు. పరిస్థితి మరింత తీవ్రం కావడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. సుమారు 20 రౌండ్ల వరకు కాల్పులు జరిపినట్లు, దాదాపు 30 టియర్ గ్యాస్ గుళికలను ఉపయోగించినట్లు సమాచారం. పులివెందుల డీఎస్పీ బి. మురళి నాయక్, పట్టణ సిఐ ఆర్.పురుషోత్తంరాజు సహా ఇతర పోలీసుఅధికారులు, సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో అధికారులతో పాటు కొందరు పోలీసులకు గాయాలైనట్లు తెలిసింది. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించారు.

**ఎదురుపడితే మరింత ఉద్రిక్తత.. వేర్వేరుగా నిలువరింపు**

వైసీపీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారన్న సమాచారంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సైతం రాళ్లు, కర్రలతో సిద్ధమైనట్లు సమాచారం. ఇరువర్గాలు నేరుగా ఎదురుపడితే ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇరువర్గాలను సుమారు 200 మీటర్ల దూరంలోనే నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. ఒకవైపు పరిస్థితిని అదుపులోకి తీసుకువస్తూనే, మరోవైపు ఇరుపార్టీల కార్యకర్తలు పరస్పరం ఎదురుపడ కుండా పోలీసులు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ఈ చర్యలతో ఘర్షణ మరింత విస్తరించకుండా అడ్డుకోగలిగారు.

**పలువురికి గాయాలు.. ధ్వంసమైన వాహనాలు**

పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం నేపథ్యంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ హాఫీజ్ చేతికి గాయాలైనట్లు సమాచారం. మరికొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు గాయపడటంతో వారిని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిసింది. ఘర్షణలో వైసీపీకి చెందిన పలు వాహనాలు దెబ్బతినగా, తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నాయకుడి వాహనం కూడా ధ్వంసమైనట్లు సమాచారం. ఈ ఘటనతో పట్టణంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది.

**బెటాలియన్ బలగాలతో చేరుకున్న జిల్లా ఎస్పీ**

ఘటన తీవ్రతను తెలుసుకున్న జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేక బెటాలియన్ బలగాలతో నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో పోలీసుల వైపు కూడా రాళ్లు విసిరినట్లు సమాచారం. దీంతో భద్రతా సిబ్బంది మరోసారి లాఠీ చార్జి చేపట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఉన్నతాధికారులు స్వయంగా రంగం లోకి దిగడంతో అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.అనంతరం ఎస్పీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో మాట్లాడి అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించినట్లు తెలిసింది.దీంతో ఎంపీ తన అనుచరులతో వెనుదిరి గారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సూచించడంతో వారూ వెనుదిరిగారు.

## విజయవాడ మేయర్ అభ్యర్థిగా

# వంగవీటి రాధా

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా మాజీ ఎంఎల్ఎ వంగవీటి రాధాకృష్ణ(రాధా)ను జనసేన పార్టీ ప్రకటించింది.రాధా ఇటీవలే తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి జనసేనలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో చేరారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ తొలి జాబితాను విడుదల చేసింది. మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల తొలి జాబితాను వెల్లడించింది. విజయవాడ మేయర్ జనసేన అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ. ఏలూరు మేయర్ జనసేన అభ్యర్థిగా రెడ్డి అప్పలనాయుడు, అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా నల్లాశ్రీధర్, చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్య ర్థిగా తోట రాజేశ్వరి, గొల్లప్రోలు మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా కదారి తమ్మయ్యనాయుడు, నరసాపురం మున్సిపల్ ఛైర్మన్ జనసేనఅభ్యర్థిగా కొత్తపల్లి శైలజ, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా కల్లం జ్యోతి, పెడన మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా మట్టా శివపావని, పిఠాపురం మున్సిపల్ ఛైర్మన్ జనసేనఅభ్యర్థిగా బీరా విజయ్ శేఖర్, పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా డి.ఏలుమలై, సాలూరు మున్సిపల్ ఛైర్మన్ జనసేన అభ్యర్థిగా గొర్లెవిజయకుమారి, సామర్లకోట మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పిట్టా జానకి రామారావు, తెనాలి మున్సిపల్ ఛైర్మన్ అభ్య ర్థిగా టి.వెంకటరమణారావు, తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పి.మాధవిని ప్రకటించింది.

## వారం - వర్జ్యం

**18-10-2026, ఆదివారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**ఆశ్వీయుజ మాసం, దక్షిణాయణం,**
**శరదృతువు, శుక్లపక్షం, చిత్త కార్తె,**
తి.సప్తమి ఉ.8.28
న.పూర్వాషాఢ మ.12.47
వ.రా.9.43-రా.11.31
దు.సా.4.06-సా.4.53
శుభ ఉ.7.00-ఉ.8.00
రా.సా.4.30-సా.6.00

## వార్తాఫలం

**మేషం :** వ్యూహరచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకుంటారు.

**వృషభం :** విదేశీ ప్రయాణాలు పాస్పోర్ట్ వీసా మొదలైన విషయ వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం :** పారిశ్రామిక వేత్తలకు నేడు అనుకూలం. కుటుంబంలోని వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధను కనబరచ వలసి ఉంటుంది.

**కర్కాటకం :** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేట్ ఉద్యోగస్తులకు నేడు అనుకూలంగా ఉంటుంది.

**సింహం :** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. భాషాపరమైనటువంటి ఇబ్బందులు ఏర్పడతాయి.

**కన్య :** బాధ్యతలు మరింతగా పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయగలుగుతారు.

**తుల :** మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కొనుగోలులలో మెలకువలు పాటించండి. దైవ దర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు :** దూరప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. కొత్త పరిచయాలు, స్నేహాలు వృద్ధి చెందుతాయి.

**మకరం :** చిన్నపాటి ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ పనులు సజావుగానే సాగుతాయి. దురభ్యాసాలకు దూరంగా ఉండండి.

**కుంభం :** స్పర్ధలను రూపుమాపుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం :** నూతన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-10Pg3exHMNWJQEGT.qxd:18-10Pg3exHMNWJQEGT.qxd 1/1/02 5:49 AM Page 1



## 'గజవాహనంపై గజరాజరక్షకుడు'

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజులకు విజయభిహా ్నంగా గజాలపై యుద్ధాలకు వెళతారు... అంతటి శక్తివంతమైన గజాన్ని వాహనంగా చేసుకుని గజేంద్రమోక్షకుడు తిరుమల వేంకటేశ్వరుడు ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో శనివారం రాత్రి గజవాహనంపై గజరాజరక్షకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని గజవాహనంపై అధిరోహింప జేశారు. కర్పూరహారతులిచ్చి రాత్రి వాహనం ఆలయ మాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. గజవాహనంగా అనాదినుంచి ప్రసిద్ధమే. పూర్వం యుద్ధాలలో రథగజాశ్వాలను వాహనాలుగా ఉపయోగించేవారు. రాజుల పట్టాబిషేకసమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.



## రేపు ఆన్‌లైన్‌లో 2027 జనవరి నెల దర్శన టిక్కెట్లు విడుదల

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** 2027జనవరి నెలకు సంబంధించి దర్శన కోటా టిక్కెట్లు 19వతేదీ సోమవారం టిటిడి విడుదల చేస్తోంది. స్వామి ఆర్జితసేవ దర్శనాలకు సంబంధించి మూడునెలల ముందు విడుదల చేసే ఆన్‌లైన్ సేవా టిక్కెట్లను ఈనెల 19వ తేదీ టిటిడి అధికారులు అందుబాటులో ఉంచనున్నారు. శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ)కు సంబంధించిన కోటాను ఈనెల 19న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. ఇక కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అంగ ప్రదక్షి ణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను (ఎస్ఇడి)24న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇక తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు టిటిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## తిరువూరు కూటమిలో చిచ్చు

**● జనసేన అభ్యర్థికి పోటీగా టిడిపి అభ్యర్థిని ప్రకటించిన ఎమ్మెల్యే కొలికపూడి**

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పురపాలక ఎన్నికల వేళ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో అధికార ఎన్డీయే కూటమిలో రాజకీయ ఉద్రిక్తత రాజుకుంది. తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడాన్ని స్థానిక టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అధిష్ఠానం నిర్ణయాన్ని ధిక్కరించి, ఆయన తిరుగుబాటు జెండా ఎగరేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం టిడిపి, జనసేన, బిజెపిల మధ్య సీట్ల సర్దుబాటు జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం, తిరువూరు మున్సిపల్ ఛైర్మన్ పదవిని జనసేనకు కేటాయించారు. దీంతో జనసేన పార్టీ తమ అభ్యర్థిగా మాధవి పేరును ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయాన్ని ఎమ్మెల్యే శ్రీనివాసరావు వ్యతిరేకించారు. టిడిపి తరఫున నాగలక్ష్మి శ్రావణిని ఛైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దింపుతున్నామంటూ ఆయన తన మద్దతు ప్రకటించారు. రేపు శ్రావణి నామినేషన్ దాఖలు చేస్తారని ఎమ్మెల్యే కొలికిపూడి సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ అనూహ్య పరిణామంతో తిరువూరులోని మిత్రపక్షాల మధ్య తీవ్ర గందరగోళం, అసంతృప్తి నెలకొంది. పొత్తు ధర్మానికి విరుద్ధంగా సొంత పార్టీ ఎమ్మెల్యేనే రెబల్ అభ్యర్థిని నిలబెట్టడం కూటమిలో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల గడువు సమీపిస్తుండటంతో ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందోనని సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు భారీగా నామినేషన్లు

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా నగర, పురపాలక, నగరపంచాయతీ ఎన్నికల్లో శనివారం రెండో రోజు నామినేషన్ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. ఇంకా ఒక్కరోజే ఉండటంతో అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థిగా టిడిపి తరఫున ఎనుముల పుష్ప నామినేషన్ సమర్పించారు. బాపట్ల జిల్లా చీరాల పురపాలక సంఘానికి వార్డు సభ్యుల అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. అయితే ఛైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ రాకపోవడం విశేషం. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు అనేకమంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. స్పీకర్ అయన్నపాత్రుడు సతీమణి పద్మావతి ఛైర్‌పర్సన్ పదవికి ఇప్పటికే నామినేషన్ వేయగా వైఎస్సార్సీపి నుంచి చింతకాయల సన్యాసిపాత్రుడు సతీమణి మున్సిపల్ మాజీ ఛైర్మన్ అనిత నామినేషన్ దాఖలుకు సిద్ధమవుతున్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. మొత్తం 84 నామినేషన్లు దాఖలయ్యాయి. కూటమి ఛైర్మన్ అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జున్‌తో పాటు పలువురు వార్డు సభ్యులుగా నామపత్రాలు దాఖలు చేశారు. కనిగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున కేంద్రమాజీ మంత్రి పులివెంకటరెడ్డి మనుమరాలు శాంతిరెడ్డి నామపత్రం దాఖలు చేశారు. అద్దంకి పురపాలక సంఘం ఛైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఛైర్మన్ అభ్యర్థిగా కూటమి తరఫున కాకాని అశోక్, వైఎస్సార్సీపి అభ్యర్థిగా ఉడత్తు సురేశ్‌తో పాటు మరో ముగ్గురు నామినేషన్లు సమర్పించారు. అదేవిధంగా 32 వార్డులకు మొత్తం 37 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్సార్సీపి తరఫున 25, తెలుగుదేశం తరఫున 10, జనసేన తరఫున 2 నామినేషన్లు ఖలైనట్లు సమాచారం. మదనపల్లె మున్సిపాలిటీలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఇవాళ మొత్తం 90 మంది అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. పుంగనూరు, రాయచోటి పురపాలక సంఘాల్లో జరిగిన ఘటనలను తీవ్రంగా పరిగణించిన పోలీసులు నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఛైర్మన్ అభ్యర్థిగా కూటమి తరఫున గుండ్లపల్లె శ్రీరామ్, వైఎస్సార్సీపి అభ్యర్థిగా చినబాబు నామినేషన్ వేశారు. పుంగనూరులో రెండో రోజు 59 నామినేషన్లు దాఖలయ్యాయి. టిడిపి 44, బిజెపి 3, జనసేన 8, స్వతంత్ర అభ్యర్థులుగా నలుగురు నామపత్రాలు దాఖలు చేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి 42 మంది వార్డు కౌన్సిలర్లుగా, ఛైర్మన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున కొడిగంటి శివన్న రఘు నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో మున్సిపల్ వార్డులు, ఛైర్మన్ నామినేషన్ దాఖలు రెండో రోజు జోరుగా సాగింది. తెలుగుదేశం తరఫున మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా పురిడి మంజునాథ్, పలు వార్డులకు టిడిపి, జనసేన, బిజెపి, వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ తరఫున సానబోయిన సునీలదేవి నామినేషన్ వేశారు. విజయనగరం మేయర్ పదవికి జనసేన రెబల్ అభ్యర్థి గురాన రాధిక నామినేషన్ వేశారు. కూటమి పార్టీల పొత్తులో భాగంగా విజయనగరం మేయర్ టిడిపికి కేటాయించారు. ఈ నేపథ్యంలో రాధిక నామినేషన్ రాజకీయంగా చర్చనీయాంశమైంది. విశాఖ జివిఎంసి సౌత్ జోనల్ కార్యాలయంలో 36 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం ఇప్పటి వరకు నామినేషన్లు పరిశీలిస్తూ రెండు రోజుల మీద సుమారు 1360 వరకు ఆయా పదవులకు నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం. ఇక ఈ నెల 18న నామినేషన్లు దాఖలు తుదిగడువు.

## బిజెపి, జనసేనకు అంత సీన్ లేదు

**● టిడిపి వాళ్లనే పోటికి ఎంపిక చేద్దాం**

**● రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్**



**రాజాం (విజయనగరం జిల్లా), అక్టోబరు 17 ప్రభాతవార్త:** రాజాం మున్సిపాలిటీలో కొన్ని అడ్డంకుల వల్ల 21యేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో మున్సిపాలిటీ అధికారుల చేతుల్లో ఉండేది. ప్రస్తుత తరుణంలో అడ్డంకులు తొలగి మున్సిపల్ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పట్టణ వాసులు ఎంతో ఆనందపడ్డారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని బిసి మహిళకు కేటాయించడంతో రాజకీయ నాయకులు బలాబలాలను తేల్చుకునే సమయం వచ్చింది. రెండు రోజుల క్రితం కూటమి పార్టీల మధ్య సీట్ల కేటాయింపులో రాజాం మున్సిపాలిటీకి జనసేన పార్టీకి ఖరారయ్యింది. దీంతో జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమములో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ బిజెపి, జనసేన పార్టీలపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. బిజెపి, జన సేన పార్టీలను ఉద్దేశించి కొండ్రు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ పార్టీలకు ఎక్కడ ఏ విధంగా కూడా ఉనికి లేదని తేల్చి చెప్పారు. అలాగే ఆ పార్టీలకు ఎన్నికల్లో గెలిచే అంత సీను లేదని అందుకనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని బరిలోకి దింపుతామని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో, ఒక్కసారిగా కూటమి నాయకుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. బిజెపి జాతీయ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత, ప్రధానమంత్రి మోడీ, అలాగే జన సేన పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీలో పార్టీ అధినేతలను చిన్నచూపు చూసి మాట్లాడడం సరికాదని బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కొండ్రు తీరుపై మండి పడుతున్నారు.

## చంద్రబాబు దర్శకత్వంలోనే అక్రమ కేసులు



**బోయకొండ(చౌడేపల్లి), అక్టోబరు 17 ప్రభాతవార్త:** పుంగనూరులో జరిగిన దాడుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల దర్శకత్వంలోనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే వారు, పార్టీకోసం కష్టపడే వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నారు. అసలు గొడవలకు రానివారిపై కేసులు పెట్టడం అనాగరికమన్నారు. నామినేషన్ల విషయంలో తప్పు జరగలేదనీ, అలా అయితే నామినేషన్లు ఎందుకు వేయలేదన్నారు. ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై దౌర్జన్యం చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటివి జరిగాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై అక్రమంగా కేసులు నమోదు చేశారనీ, ఇదంతా దుర్మార్గపు చర్యగా రామచంద్రారెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర పోలీసులు ఆలోచన చేయాల్సి వుందన్నారు. దాడులకు పాల్పడ్డ టిడిపి శ్రేణులను విడచిపెట్టి సంబంధం లేని వైకాపా నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయించడం హేయమైన చర్యన్నారు.

## ఎపిని బీహార్‌గా మార్చేస్తున్నారు: షర్మిల

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి, వైసిపిలు ఎన్నికల ప్రయోజనం కోసం రాష్ట్రాన్ని దక్షిణాది బీహార్‌గా మారుస్తున్నారని ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్‌'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు. రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. "కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసిపి హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టిడిపి హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద గూండాలు స్వైరవిహారం చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని షర్మిల నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టిడిపి సాగిస్తున్న ఈ దౌర్జన్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలకు, రక్తపాతానికి తావులేదని, అభివృద్ధి కోసం పోటీ పడాలి కానీ భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆమె పలు డిమాండ్లు చేశారు. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నామినేషన్ వేసేలా చూడాలని, బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు.

## తిరుపతిలో మళ్లీ ఉద్రిక్తతలు

**● నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు**

**● వైసిపి నేత భూమనపై పోలీసు కేసు**

**తిరుపతి, అక్టోబరు 17 ప్రభాతవార్త బృందం:** తిరుపతి నగరపాలకసంస్థకు మేయర్ అభ్యర్థి ఎన్నికల్లో నామినేషన్లు సమర్పించే సందర్భంలోనే గొడవలు జరుగుతున్నాయి. పూర్తిస్థాయిలో ఎన్నికలకు సిద్ధంకాక ముందే నామినేషన్లు దాఖలు చేసే విషయంలోనే అటు టిడిపి ఇటు వైసిపి నేతల మధ్య వివాదం. అడ్డుకోవడాలు చోటుచేసుకుంటున్నాయి. రెండవరోజు శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తిరుపతిలోని నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం వద్ద, బైరాగిపట్టెడ, ఎంఆర్‌పల్లి ప్రాంతాల్లో ఇరు పార్టీలు ముందస్తుగానే పథకంప్రకారం దాడులుకు సిద్ధమవడం, అడ్డుకోవడాలు, నామినేషన్ పత్రాలు చించేయడం వంటి ఘటనలకు పాల్పడుతున్నారు. ఇదే నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం తిరుపతి వైసిపి మేయర్ అభ్యర్థి వాసుయాదవ్ తిరుపతి వైఎస్సార్‌సిపి మేయర్ అభ్యర్థి నామినేషన్ పత్రాలను టిడిపి శ్రేణులు చించేశారు. పోలీసుల సమక్షంలోనే ఘటన జరిగింది. వైఎస్సార్‌సిపి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ తరఫున ప్రతిపాదించే నేతగా తిరుపతి ఎంపి గురుమూర్తి వచ్చారు. నామినేషన్ కేంద్రానికి రాగానే ఎంపిని పోలీసులు అడ్డుకున్నారు. తాను ప్రపోజర్‌గా నామినేషన్ వేయడానికి వచ్చానని గురుమూర్తి తెలిపారు. పత్రాలు చూపించాలంటూ పోలీసులు అడిగారు. ఎంపి టిడిపి వర్గీయులు లాక్కుని చించివేశారు. ఈ ఘటనపై పోలీసులు ప్రేక్షకులుగా మారారని విమర్శలు వినిపించాయి. కళ్ళముందే నామినేషన్ పత్రాలను చించివేస్తున్నా, దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు గుప్పించారు. ఆదివారం ఆఖరు రోజు కూడా నామినేషన్లు పడకుండా అడ్డుకునేందుకు భారీ కుట్రలకు తెరతీశారని, అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికలను ఏకగ్రీవం చేసుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని వైసిపి ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం వర్గం ఆరోపించింది. ఇదిలా ఉండగా తిరుపతిలో సాయంత్రం జనసేన నేత బండి లక్ష్మీ ్మపతి రాయల్ పై స్విమ్స్ ఆస్పత్రి వద్ద వైసిపి నేతలు దాడిచేశారని గుప్పుమంది. దీంతో లక్ష్మీ ్మపతి రాయల్ కళ్లు తిరిగి కిందపడిపోవడంతో ఆసుపత్రికి తరలించారు. తిరుపతిలో ఇరుపార్టీల నేతల పరస్పరం వివాదాలతో హైటెన్షన్ నెలకొంది.

**భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్‌పై ఎఫ్ఐఆర్:** తిరుపతిలో జరిగే స్థానిక ఎన్నికల్లో భూమన కుటుంబం దౌర్జన్యాలకు పాల్పడుతోందని, టిడిపి నేతలు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సెక్షన్ 132, 221, 223, 183(5), రెడ్ విత్ సెక్షన్ 190 ఆఫ్ బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. వైసిపి నేతలు కూడా టిడిపి అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు.

## బీహార్ సంస్కృతికి తెర లేపింది వైసిపి నేతలే : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**రాయచోటి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** "మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్రమంతా ఒక విధంగా నడుచుకుంటూ ఉంటే అన్నమయ్య జిల్లాలో మాత్రం శ్రీకాంత్ రెడ్డి, పెద్దిరెడ్డి కుటుంబం పుణ్యమా అని ప్రతిరోజు ఏదో ఒక విధ్వంసకర చర్యలతో కొనసాగుతోంది. పోటీకి అభ్యర్థులు దొరకపోవడం, మరోపక్క ఓటమి భయంతో వారు నీచ సంస్కృతికి ఒడిగట్టుతున్నారన్నారు. వెపన్‌లతో బీహార్ బౌన్సర్లు మాదిరగా రాయచోటిలో బెదిరించడం చూస్తుంటే రాష్ట్రమంతా భయానక పరిస్థితులు సృష్టిస్తున్నట్లు ఉంది. గత వైసిపి ప్రభుత్వంలో బెదిరింపులకు పాల్పడి ఎన్నికలు జరుపుకున్నట్లే ప్రస్తుతం కూడా జరుపుకోవాలని చూస్తున్నారు. మా ప్రభుత్వంలో అలాంటి వాటికి చోటు లేదు, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు సహకరించడమే లక్ష ్యం అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం రాయచోటి టిడిపి కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం వైసిపి హయాంలో ఎన్నికలకు వెళ్ళిన విధంగా ఇప్పుడు కూడా రఫా రఫా అని వెళ్ళాలని పుంగనూరు, రాయచోటిలో వైసిపి నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. శాంతి యుతంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు బీహార్ సంస్కృతికి తెరలేపారని మంత్రి విమర్శించారు. ఈ ప్రాంతంలో ఎలాంటి ఫ్యాక్షన్ లేదు. శుక్రవారం పుంగనూరులో జరిగిన దాడుల్లో పట్టుబడ్డ బీహార్ బౌన్సర్లు, శనివారం రాయచోటిలో పట్టుబడ్డ బీహార్ బౌన్సర్లు ఒకే ముఠా అంటే అర్థం చేసుకోవాలన్నారు. ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా బౌన్సర్లు వారి ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు. ఎవరి కోసం వారిని దించారు, ఎక్కడ వారిని ఉంచారు, ఎందుకోసం వారిని వాడుకుంటున్నారు, అసలు ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని సూటిగా అడుగుతున్నామన్నారు. రాయచోటిలో పట్టుబడ్డ బిహార్ బౌన్సర్ల ముఠాలో శ్రీకాంత్ రెడ్డి వైసిపి చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిన జిన్నా షరీఫ్‌కు చెందిన వ్యక్తి కూడా ఉండడం పట్ల వాళ్ళు ఎలాంటి విధ్వంసాలకు పాల్పడుతున్నారో తెలిసిందన్నారు. పోలీసుల విచారణలో అన్నీ వెలుగులోకి వస్తాయన్నారు. వైసిపి ఎన్ని ఎత్తుగడలు వేసినా, ఎన్ని విధ్వంసకర చర్యలు చేపట్టినా శాంతియుతంగానే ఎన్నికలకు కూటమి పార్టీలు సహకరిస్తాయని మంత్రి తెలియజేశారు.

## యువ ఐపిఎస్‌లు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి

**అంతర్గత భద్రత, డ్రగ్స్, సైబర్ నేరాలు, విదేశీయుల అక్రమ వలసలపై కఠినంగా ఉండాలి**

**ఐపిఎస్‌ల దీక్షాంత్ పెరేడ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్**



శనివారం సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో 78వ బ్యాచ్ ఐపిఎస్ ప్రొబేషనరీ అధికారుల దీక్షాంత్ పెరేడ్‌లో ఐపిఎస్ అధికారులకు ట్రోఫీలను అందజేస్తున్న కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** యువ ఐపిఎస్‌లు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని, అంతర్గత భద్రత, డ్రగ్స్, సైబర్ నేరాలు, విదేశీయుల అక్రమ వలసలపై కఠినంగా వుండాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ అన్నారు. ఈ విషయంలో నిరంతరం అప్రమ త్తంగా వుండాలని యువ ఐపిఎస్‌లను ఆయన కోరారు. నగర శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అ కాడమిలో శనివారం జరిగిన 78వ బ్యాచ్ ఐపిఎస్ ప్రొబేషనరీ అధికారుల దీక్షాంత్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, ఉగ్రవాదులు, తీవ్రవాదుల పీచమణచడంలో పోలీసుల పాత్ర ఎనలేనిదని, సాంకేతిక నేరాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థ మరింతగా మెరుగు పడాలని, ఈ విషయంలో ఎఐ టెక్నాలజిని వాడాలని ఆయన తెలిపారు. గత కొన్ని దశాబ్దాలుగా దేశం ఎదుర్కొంటున్న అంతర్గత భద్రతలో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన తెలిపారు. స్వదేశీ ఉగ్రవాదం తగ్గినప్పటికీ పూర్తిగా అంతరించి పోలేదని, ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఇందుకు ఉదాహరణగా ఆయన తెలిపారు. యువ ఐపిఎస్‌లు రాబోయే రోజుల్లో ఐదు ప్రధాన సవాళ్లను ఎదుర్కోవాలని ఆయన అన్నారు. ఈ సవాళ్లు సైబర్ క్రైం, డ్రగ్స్ కట్టడి, ఉగ్రవాదం, విదేశీయుల అక్రమ వలపలు, డార్క్ నెట్ ద్వారా సుపారి హత్యలు, విదేశాలకు అక్రమంగా డబ్బుల తరలింపు సమస్యగా మారనున్నాయని ఆయన అన్నారు. వీటి నివారణలో టెక్నాలజిని మరింత వాడుకోవాలని, నేరగాళ్ల పీచమణిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎఐని మరింతగా వాడాలని ఆయన కోరారు. పరేడ్ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సందేశాలను ట్రైనీ ఐపిఎస్‌లకు వినిపించారు. 151 మంది అధికారులు పాల్గొన్న ఈ దీక్షాంత్ పరేడ్‌లో 16 మంది విదేశీ అధికారులున్నారు. వీరిలో 17 మంది మహిళలు ఉన్నారు. అనంతరం శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిని మరికొందరు ఐపిఎస్ అధికారులకు ట్రోఫీలను అందజేశారు.

## ఓడిపోతామనే భయంతోనే దాడులు

**నామినేషన్ల ప్రక్రియలో ప్రభుత్వ పెద్దలు అరాచకాలకు పాల్పడుతున్నారు: వైఎస్సార్‌సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల**



**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో కూటమి ప్రభుత్వ పెద్దలు అరాచకాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అరాచకాలపై తాడేపల్లి వైఎస్సార్‌సిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో సజ్జల మాట్లాడుతూ రాష్ట్రంలో స్వేచ్ఛగా నామినేషన్లు వేసే వాతావరణం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని చోట్ల టిడిపి గూండాలు బరితెగిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే అసలు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు కాల్పులు జరిపారని విమర్శించారు. పోలీసులే దాడులు చేస్తున్నారని, దీనికి ఎన్నికలు ఎందుకుని ప్రశ్నించారు. నామినేషన్ల ప్రక్రియలో అరాచకాలకు పాల్పడుతున్నారని, అన్ని చోట్ల టిడిపి గూండాలు బరి తెగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల అధికారులు నామినేషన్ల పత్రాలు తీసుకోవడం లేదని, పుంగనూరు, రాయచోటి, పులివెందులలో అరాచకాలకు పాల్పడ్డారని, ఈ తరహా పరిస్థితులు చూస్తుంటే స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా జరిగే పరిస్థితి లేదన్నారు. తమను నైతికంగా ఎదుర్కోలేక చంద్రబాబు ఈ దాడులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. "టిడిపికి ఎన్నికలంటే భయం. ఎపిలో భయానక పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడింది. టిడిపి దాడులకు భయపడే ప్రసక్తే లేదు. ఎన్నికల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది. ముందస్తు కుట్రతోనే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. 15 లక్షల మృతుల ఓట్లు సహా మొత్తం 44 లక్షల అనుమానాస్పద ఓట్లు ఉన్నా హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సిపిపై దాడులు చేసి, తిరిగి మా నాయకులపైనే తప్పుడు కేసులు పెడుతున్నారు. తానే ఆటగాడు.. తానే రిఫరీ.. తానే విజేత అని ప్రకటించుకోవడం ఎన్నికలు కాదు. ప్రతిపక్షం లేకుండా గెలిచామని చెప్పుకోవడం చంద్రబాబుకు ఆత్మసంతృప్తి తప్ప ప్రజాతీర్పు కాదు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో పోలీసు వ్యవస్థను చంద్రబాబు పూర్తిగా భ్రష్టుపట్టించారు. డిఐజి, ఎస్పీ స్థాయి అధికారులు కూడా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరం. నామినేషన్లకే ఇంత హింస సృష్టిస్తే.. రేపు పోలింగ్‌లో ఓటర్లకు రక్షణ ఏది?, రేపటి నామినేషన్లలో ప్రతి అభ్యర్థి స్వేచ్ఛగా పత్రాలు సమర్పించేలా ప్రభుత్వం, ఎన్నికల సంఘం బాధ్యత తీసుకోవాలి. అభ్యర్థులందరూ నిర్భయంగా నామినేషన్లు వేయవచ్చని డిజిపి బహిరంగ ప్రకటన చేయాలి. ఎన్నికల అక్రమాలపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం.. ప్రజల ముందుకు ఆధారాలు తీసుకెళ్తాం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులు, నాయకులందరినీ గుర్తుంచుకుంటాం. దాడులు, బెదిరింపులు, తప్పుడు కేసులతో వైయస్సార్‌సిపిని భయపెట్టలేరు. వైఎస్ జగన్ నాయకత్వంలో ఎలాంటి ఆటుపోట్లనైనా ఎదుర్కొనే సత్తా వైఎస్సార్‌సిపికి ఉంది. మాకు ప్రజలే రక్షణ.. ప్రజల తీర్పుపైనే మాకు నమ్మకం. చంద్రబాబు ఎన్ని అడ్డదారులు తొక్కినా ప్రజల తీర్పును అడ్డుకోలేరు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతార్లు అని హెచ్చరించారు.

## టిడిపి, వైసిపిల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం - మాజీ ఎంపి విజయసాయిరెడ్డి

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపిల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం (సివిల్ వార్) నడుస్తోందని, రెండు కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. గత రెండు రోజులుగా పుంగనూరు, రాయచోటి, తాడిపత్రి, ఆళ్లగడ్డ వంటి పట్టణాల్లో జరుగుతున్న హింసాత్మక ఘటనలను విజయసాయిరెడ్డి తన పోస్టులో ప్రస్తావించారు. "రెడ్ బుక్ వర్సెస్ రప్ప రప్ప రాజకీయం నడుస్తోంది. చంద్రబాబు, జగన్ కుటుంబాల మధ్య, ఆ రెండు కుల, మైనారిటీ కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఓ సివిల్ వార్ నడుస్తోంద్ని అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. కర్రలు, కత్తులు, గూండాలు, బౌన్సర్లు, నామినేషన్ల చించివేయడం, జీపులతో ఢీకొట్టడం, నెత్తురోడేలా దాడులు చేసుకోవడం వంటి దృశ్యాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర పరువును తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అరాచకం కొనసాగితే, 2029 నాటి సాధారణ ఎన్నికల్లో ఈ పార్టీలు నేరుగా బందిపోట్లకు, హత్యలు, మానభంగాలు, దొంగతనాల చరిత్ర ఉన్నవారికే టికెట్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ఒక మూడో ప్రత్యామ్నాయంతో సరికొత్త రాజకీయానికి యువత (జెన్‌జీ) నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## విజయవాడ మేయర్‌గా పోటీ చేస్తా.. మద్దతు ఇవ్వండి

**● షర్మిలకు ఎబి వెంకటేశ్వరరావు లేఖ**



**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రాజకీయాల్లో మాజీ ఐపిఎస్ ఎబి వెంకటేశ్వరరావు దూమారం లేపారు. తనకు మేయర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలకి వెంకటేశ్వరరావు లేఖ రాసారు. విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా పోటి చేస్తున్న తనకు కాంగ్రెస్ నుంచి మద్దతు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్
ప్రకటన నం.: R / 14 / 2026 తేది సెప్టెంబర్ 14, 2026
ఇన్‌స్టిట్యూట్, క్రింద పేర్కొన్న ఉద్యోగానికి, భారత జాతీయుల నుండి **ఆన్‌లైన్ దరఖాస్తులు** ఆహ్వానిస్తోంది.
(i) ప్రొఫెషనల్ ట్రైనీ (సెంట్రల్ లైబ్రరీ) - 08 ఉద్యోగాలు
విద్యార్హతలు, వయస్సు మరియు అప్‌డేట్స్ సంబంధిత వివరాల కొరకు http://www.iitkgp.ac.in/non-teaching-positions పై వీక్షించండి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31.10.2026
CBC 21255/11/0013/2627 రిజిస్ట్రార్

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానికసంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజే రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నామినేషన్ల స్వీకరణ మొదలు కాగా, పలుప్రాంతాల్లో టిడిపి, వైఎస్సార్‌సిపి వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలు, హింసాత్మక ఘటనలు తీవ్రకలకలం రేపాయి. నామినేషన్ల దాఖలుకు తక్కువ గడువుండటంతోఅభ్యర్థులు, కార్యకర్తలు భారీగా తరలిరావడం, ఈక్రమంలో ఇరువర్గాల మధ్య పరస్పర ఆరోపణలు, తోపులాటలు జరగడంతో ఉద్రిక్తతలకు దారితీసింది. చిత్తూరు జిల్లా పుంగనూరులో నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తపరిస్థితులకు కేంద్రబిందువుగా మారింది. ఈఘర్షణల్లో ఇరువర్గాలు రాళ్లురువ్వుకున్నాయి. ఘర్షణ హింసాత్మకంగా మారడంతో అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి, గుంపును చెదరగొట్టడానికి పోలీసులురంగంలోకి దిగి గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. అన్నమయ్య జిల్లా రాయచోటిలోనివైఎస్సార్‌సీపీ కార్యాలయం వెలుపల నిలిపి ఉంచిన కార్లపై దుండగులు దాడిచేసి ఏకంగా నాలుగు కార్లకు నిప్పు పెట్టారు. తిరుపతిలోనూ నామినేషన్ల సందర్భంగా కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్ సీపీ కార్యకర్తల మధ్య మాటలయుద్ధం, వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. అనంతపురంజిల్లా గుత్తిలో వైసీపీ నాయకునిపై దాడులు జరిగాయి. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో వైసిపి వర్గీయులు కౌన్సిలర్స్‌స్థానాలకు నామినేషన్లు వేయకుండా టిడిపి, బిజెపి వర్గీయులు అడ్డుకున్నారు. తాడిపత్రిలో నామినేషన్లు వేయకుండా టిడిపి వర్గీని బెదిరించారనే కారణంతో వైసీపీ మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై పోలీసులకు జెసి వర్గీయులు ఫిర్యాదుచేశారు. ఈ గొడవల నేపథ్యంలో శాంతిభద్రతలపై పోలీసుల నిఘాపెంచాలి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తొలిరోజే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం రాబోయే రోజుల్లో ఎన్నికల సవాల్‌ను తేటతెల్లం చేస్తోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎలాంటిఅవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.!

# కూటమి ఐక్యతకు, వైసిపి బలానికి పరీక్ష!

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో గ్రామాలు, పట్టణాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికలను ఎదుర్కొనే దిశగాఉండగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంత బలంతో పోటీకి సన్నద్ధమవుతోంది. మరోవైపు సీపీఐ, సీపీఎం తమ స్వతంత్ర రాజకీయ ఉనికిని నిలుపుకొంటూనే ప్రజాసమస్యలపై ఇతర పార్టీలతో కలిసి పని చేసే అవకాశాలు చర్చకు వస్తున్నాయి. ముఖ్యంగా కరువు అంశంపై సీపీఐ నాయకులు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలవడం కొత్త రాజకీయ ఊహాగానాలకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగ మేఘాల మీద నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధమైన సమయంలో మొదటి రోజే నామినేషన్ల ఘట్టంలో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు, హింసాత్మక సంఘటనలు నెలకొనడం ఆందోళన కలిగించే అంశం. ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించకపోతే ఉద్రిక్త పరిస్థితులు చేయి దాటే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబరు 28న పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్ జరగనుంది. ఇందులో 13 కార్పొరేషన్లు, 77మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు కలిపి మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలున్నాయి. అక్టోబరు 30న ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. నవంబరు 3న జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు 5న ఓట్ల లెక్కింపు జరగనున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు నవంబరు 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో మూడు దశల్లో నిర్వహించనున్నారు. ఆయా దశల్లో పోలింగ్ జరిగిన రోజే ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అన్ని ప్రధాన పార్టీలకూ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రభుత్వ పనితీరుపై స్థానికస్థాయిలో ప్రజల స్పందనను తెలుసుకునేందుకు అధికార కూటమికి ఇవి ఒక అవకాశం. గత అసెంబ్లీ ఎన్నికల తరువాత తన సంస్థాగత బలం

**రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి**

ఎంతవరకు నిలిచిందో అంచనా వేసుకునేందుకు వైసీపీకి కీలక పరీక్ష. వామపక్షాలకు ప్రజాఉద్యమాలను స్థానిక ప్రజాప్రాతినిధ్యంగా మార్చుకునే అవకాశం. అయితే ఫలితాలను రాష్ట్ర వ్యాప్త రాజకీయ తీర్పుగా విశ్లేషించే ముందు స్థానిక అభ్యర్థులు, సమస్యలు, సామాజిక సమీకరణాల ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అధికార కూటమి ముందున్నప్రధాన



సవాలు సీట్ల పంపకం. రాష్ట్రస్థాయిలో మూడు పార్టీల మధ్య అవగాహన ఉన్నప్పటికీ, ప్రతి వార్డు, డివిజన్, మండలంలో ఆశావహులను సమన్వయం చేయడం అంత సులభం కాదు. ఒకే స్థానంపై రెండు పార్టీల నాయకులు పట్టుబట్టినప్పుడు ఎవరు వెనక్కి తగ్గాలి, ఎవరికి అవకాశం ఇవ్వాలన్నది కీలకమవుతుంది. మొదటి విడతలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అధికార కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో మేయర్ పదవులలో టిడిపికి 11, జనసేనకు 7, బిజెపికి రెండు స్థానాలు కేటాయించారు. మున్సిపల్ నగర పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 123 స్థానాలకు గాను తెలుగుదేశం 78, జనసేన 21, బిజెపి ఏడు స్థానాల్లో పోటీ చేసేందుకు సీట్ల సర్దుబాటు జరిగింది. ఇదే సమయంలో వైసీపీ కూడా తనదైన శైలిలో ముందుకెళ్తోంది. అభ్యర్థుల ఎంపికలో అసంతృప్తి పెరిగితే స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగే ప్రమాదం ఉంటుంది. అందువల్ల కూటమి విజయావకాశాలను పార్టీల ఉమ్మడిబలంతోపాటు స్థానిక సమన్వయం కూడా నిర్ణయించనుంది. టీడీపీకి ఉన్న విస్తృతమైన స్థానిక యంత్రాంగం, జనసేనకు కొన్ని ప్రాంతాల్లో ఉన్న కార్యకర్తల బలం, బీజేపీకి ఉన్న సంస్థాగత వనరులు ఎంతవరకు కలిసిపని చేస్తాయన్నది చూడాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమిపాలన సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా చర్చించుకోవాలి. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిస్తే వైసిపి పొత్తులు లేకుండా ఎన్నికల బరిలోనిలిచాయి. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో కూటమి పార్టీ పాలన కొనసాగిస్తోంది. వైసీపీకి ఈ ఎన్నికలు కార్యకర్తల్లో చైతన్యం పెంచుకోవడానికి, స్థానిక నాయకత్వాన్ని పునర్వ్యవస్థీకరించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. పార్టీకి ఓటు వేసే ప్రజలను పోలింగ్ కేంద్రాలకు తీసుకురాగల అభ్యర్థులను ఎంపిక చేయడం ప్రధాన అవసరం. ప్రజలకు అందుబాటులో ఉండటం, స్థానికసమస్యలపై పనిచేయడం, వ్యక్తిగత విశ్వసనీయత వంటి అంశాలు అభ్యర్థుల ఎంపికలో కీలకం కానున్నాయి. గత పదవులు లేదా పార్టీ గుర్తింపుతోనే విజయం సాధించవచ్చన్న అంచనా స్థానిక ఎన్నికల్లో ఎప్పుడూ ఫలించదు. కరవు పరిస్థితులపై సీపీఐ ప్రతినిధులు జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ఈ నేపథ్యంలో ప్రాధాన్యం పొందింది. రైతుల సమస్యలు, కరవు నివారణ చర్యలపై ఉమ్మడిచర్చలకు ఈ సమావేశం వేదికైంది. ప్రజాసమస్యలపై కలిసి పనిచేసే అవకాశం ఈ పరిణామంతో చర్చకు వచ్చింది. కరవు అంశం గ్రామీణ ఎన్నికల్లో చర్చనీయాంశంగా మారేఅవకాశం ఉంది. సాగునీటి లభ్యత, ఎండిపోతున్న పంటలు, వ్యవసాయ పెట్టుబడులు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి వంటి సమస్యలు గ్రామీణ కుటుంబాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను అధికార కూటమి ప్రజల్లోకి తీసు కెళ్లవచ్చు. అందులో లోపాలున్నాయని భావించే ప్రతిపక్షాలు మరింత సాయం కోరవచ్చు. వామపక్షాలకు ఈ విషయంలో తమస్వతంత్ర గుర్తింపును కాపాడుకోవడం ముఖ్యం. ప్రజా ఉద్యమాల్లో నిర్మించుకున్న సంబంధాలను ఓట్లుగా మార్చుకోవడం మాత్రం అభ్యర్థి బలం, స్థానిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. పట్టణ ఎన్నికల్లో తాగునీరు, పారిశుద్ధం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, చెత్త సేకరణ ప్రధాన అంశాలుగా నిలవవచ్చు. ఆస్తిపన్ను, ఖాళీస్థలాలపన్ను, స్థానిక సేవల ఛార్జీలపై ప్రజల అభిప్రాయాలు అభ్యర్థులకు ఎదురవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత భిన్నంగా ఉంటుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీగుర్తులపై జరగకపోయినా ప్రధాన పార్టీల మద్దతు ఉన్న అభ్యర్థుల మధ్య పోటీ రాజకీయ ప్రాధాన్యం పొందుతుంది. గ్రామంలో అభ్యర్థి అందుబాటు, కుటుంబ సంబంధాలు, గతంలో చేసిన పనులు, స్థానిక వర్గాల మధ్య అవగాహన ప్రభావం చూపుతాయి. ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తుతో పాటు మండలస్థాయి నాయకత్వం, ప్రచార నిర్వహణ, కార్యకర్తల సమీకరణ కూడా ముఖ్యమవుతాయి. అభ్యర్థుల ఎంపికలో మహిళలు, యువత, వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించే తీరు పార్టీలపై ప్రజాభి ప్రాయాన్ని ప్రభావితం చేయవచ్చు. రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థిని నిలబెట్టడంతోపాటు ఎన్నికైన ప్రతినిధి స్వతంత్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం అవసరం. రాబోయే రోజుల్లో నామినేషన్లు, ఉపసంహారణలు, అధికారిక అభ్యర్థుల ప్రకటనలతో అసలు పోటీ స్వరూపం స్పష్టమవుతుంది. కూటమి ఎక్కడ ఉమ్మడి అభ్యర్థిని నిలబెడుతుంది, వైసీపీ ఎక్కడ బలమైన పోటీ ఇస్తుంది, వామపక్షాలు ఎక్కడ స్వతంత్రంగా ప్రభావం చూపుతాయన్నది అప్పుడే తేలుతుంది. అక్కడక్కడా స్థానిక అవగాహనలు ఏర్పడినా వాటిని రాష్ట్ర వ్యాప్త పొత్తుగా విస్తరించి చెప్పలేం. ప్రజా సమస్యలపై సహకారం ఎన్నికల సర్దుబాటుగా మారుతుందా అన్నది సంబంధిత పార్టీల నిర్ణయాలపై ఆధారపడిఉంటుంది. మొత్తంగా ఏపీ స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి సమన్వయానికి, వైసీపీ సంస్థాగత బలానికి, వామపక్షాల స్థానిక ప్రభావానికి పరీక్షగా నిలవనున్నాయి. కరువుపై సీపీఐ–జగన్ సమావేశం రాజకీయ చర్చలకు కారణమైనప్పటికీ, ఎన్నికల పొత్తుపై స్పష్టత ఇంకా అవసరమే. ●

# అటా.. ఇటా?

**ఎ.వి.వి ప్రసాద్**

తమిళనాడు

రాక్సీలో నార్మాషేరర్, బ్రాడ్వేలో కాంచనమాల.. ఎటకేగుటొ సమస్య అయిందొక విద్యార్థికి అంటూ 'సంధ్యా సమస్యలు' అనే కవితలో కొన్ని దశాబ్దాలక్రితం మహాకవి శ్రీశ్రీ రాశారు. అప్పటి మద్రాసులో ఆ సినిమా థియేటర్లలో దేనికి వెళ్లాలనే విద్యార్థి సాయంత్రం సమస్యను అలా అందంగా చెప్పారు. ఇప్పుడు చెన్నైలో సిఎం విజయ్ కూడా అదే డోలాయమానంలో ఉన్నట్లుగా కనిపిస్తున్నారు. ఆయన ఆలోచన కాంగ్రెస్ 'చేయి' పట్టుకొని నడవాలా! లేక బిజెపి భుజం ఎక్కాలా? అన్నదే. గత వారం ఆయన నడక తీరును గమనిస్తే ఎటువంటి భవిష్యత్ వ్యూహంతో ఉన్నారో అర్థమవుతుంది. నాలుగు రోజుల వ్యవధిలో ముగ్గురు కీలక వ్యక్తులతో విజయ్ భేటీ అయ్యారు. తొలుత కాంగ్రెస్ అగ్ర నేతగా రాహుల్ గాంధీ స్వయంగా చెన్నై వచ్చి విజయ్ నివాసానికి వెళ్లి, సుదీర్ఘంగా చర్చించారు. సిఎం హోదాలో విజయ్ ఇచ్చిన ఆతిథ్యం స్వీకరించి తానువచ్చిన 'అసలు విషయం' చెప్పారు. 'మీ వెంటే ఉంటా' నంటూ విజయ్ హామీ ఇచ్చారు. అది జరిగి 24గంటలు గడవక ముందే ప్రధాని మోడీ స్వయంగా చెన్నై వచ్చి విజయ్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ మెట్రోలో కూడా ప్రయాణించారు. సిఎంహోదాలో ప్రధానికి ఎన్ని గౌరవ మర్యాదలు చేయాలో అన్నీచేశారు విజయ్. ఇద్దరూ 'ఏకాంతం'గా కూడా కొద్దిసేపు చర్చించుకొన్నారు. ఇది ప్రధానికి షెడ్యూల్డ్ ప్రోగ్రాం. రాహుల్ వచ్చారని ప్రధాని రాలేదు. ప్రధాని రాబోతున్నారనే ఒకరోజు ముందుగా రాహుల్ వచ్చి ఉండవచ్చు. ఇది జరిగిన మూడు రోజులకే గత బుధవారం విజయ్ విజయవాడ వెళ్లి సిఎం చంద్రబాబును కలుసుకొన్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కనకదుర్గమ్మ దర్శనానికి విజయ్ వచ్చారనీ, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారనీ బయటకు చెబుతున్నా అసలు కారణాలు వేరే ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఈ మూడు భేటీల తర్వాత విజయ్ 'అటా.. ఇటా' అనేసందేహం అందుకే అందరిలో కలుగుతోంది. రాష్ట్రంలో విజయ్ టివికె కూటమి లో కాంగ్రెస్ ఉంది. తనకున్న ఐదు సీట్ల బలంతో ప్రభుత్వానికి మద్దతు ఇస్తోంది. స్టాలిన్ నాయకత్వంలోని డిఎంకె కూటమి నుంచి బయటకు వచ్చి విజయ్ పార్టీకూటమిలో చేరిన తర్వాత కాంగ్రెస్ పరిస్థితి కొంత మెరుగు పడిందనే చెప్పాలి. ఈ మధ్య విజయ్ అభిమానులు ఆయనను భవిష్యత్ ప్రధానిగా ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శనలు చేస్తున్నా కాంగ్రెస్ నేతలు చూసీచూడనట్లు వెళ్తున్నారు కానీ అభ్యంతరం చెప్పడం లేదు. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండింటినీ టివికె గెలుచు కోవడంతో ఆపార్టీమరింత బలపడిందనే విషయం స్పష్టమవుతుంది. అయినా పూర్తి మెజారిటీకి టివికె ఇంకా దూరంగానే ఉంది. అందువల్ల కాంగ్రెస్ మద్దతు టివికెకు అవసరమే. కానీ కేంద్రంనుంచి నిధులు దండిగా వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు జరగాలంటే మోడీ సాయం మరింత తప్పనిసరి. అందుకే 'అటా.. ఇటా' అనే డోలాయమానం. విజయ్ విషయంలో రాహుల్, మోడీకి ఎవరివ్యూహాలు వారికి ఉన్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌నే ముందుకు తెస్తారనడంలో సందేహం లేదు. కానీ విజయ్‌ని జాతీయస్థాయికి తీసుకు వెళ్లాలని టివికె నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ అంశంపై ముందు ముందు రెండు పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. గతవారం విజయ్ మోడీ సభలో కూడా టివికె కార్యకర్తలు 'ప్రధానివిజయ్' అనే ప్లకార్డులు ప్రదర్శించారంటే దానిని చిన్న విషయంగా కొట్టివేయలేం. తన పార్టీ స్వతంత్రతను కాపాడుకొంటూనే జాతీయ స్థాయికి ఎదగాలన్నది విజయ్ అభిమతం కూడా కావొచ్చు. సిఐసి జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము ఢిల్లీలో జరుపుతున్న ఆందోళనల్లో పాల్గొనాల్సిందిగా విజయ్‌ని కోరినట్లు రాహుల్ చెబుతున్నారు. అందుకు విజయ్ ఒప్పుకొన్నట్లు కూడాప్రచారమైంది. మర్నాడు మోడీవచ్చి మాట్లాడి వెళ్లిన తర్వాత విజయవాడలో చంద్రబాబుతో విజయ్ జరిపిన చర్చల్లో కొత్త సమీకరణాలకు మార్గం ఏర్పడినట్లుగా చెబుతున్నారు. ఇక్కడ ఒక విషయం స్పష్టంగా గమనించాలి. రాహుల్, మోడీతో జరిపిన సమావేశాల కంటే చంద్రబాబుతో జరిపిన చర్చల్లో విజయ్ ఎక్కువ హుషారుగా కనిపించారు. ప్రధాని మోడీతో కలిసి మెట్రోలో ప్రయాణించినప్పటికంటే విజయవాడ ఉత్సవ్ వేదిక మీద చంద్రబాబుతో కలిసి ఎక్కువ ఉత్సాహంతో కనిపించారు. ఈ తేడాను జాగ్రత్తగా గమనిస్తే విజయ్ భవిష్యత్ వ్యూహాన్ని తేలికగానే అంచనా వేయవచ్చు. రాహుల్ వచ్చి అడిగి వెళ్లిన తర్వాతకూడా ఢిల్లీ ఆందోళనల్లో టివికెమంత్రులు గాని, ముఖ్యనేతలు గాని ఎవరూ పాల్గొనలేదు. గత గురువారం ఇండియా కూటమి నేతలుతమ జాతీయ ఆందోళనల్లో భాగంగా చెన్నైలో భారీ నిరసనలు చేపట్టినప్పుడు కూడా రాజ్ మోహన్ అనే మంత్రి మినహా ఇంకెవరూ పాల్గొనలేదు. అలాగే ఢిల్లీలో కాంగ్రెస్ జరిపిన ఛలో రాష్ట్రపతి భవన్ ఆందోళనలో కూడా టివికె నుంచి ఎవరూ పాల్గొనలేదు. దీనిని బట్టి చూస్తే, రాష్ట్రంలో ఏ పార్టీల మద్దతు తీసుకొన్నా టివికె జాతీయ విధానం మాత్రం భిన్నంగా ఉంటుందనే విషయం అర్థమవుతుంది. తమిళనాడు అభివృద్ధికి విజయ్‌తో కలిసి పని చేస్తామని ప్రధాని బహిరంగంగానే అనడం కూడా గమనించవలసి ఉంది. మరో రెండు మెట్రోప్రాజెక్టులు, సమగ్ర శిక్షా అభియాన్ నిధులు విడుదల చేయాల్సిందిగా విజయ్ కోరడం, ప్రధాని వెంటనే సమ్మతిని తెలపడం తేలిగ్గా చూడవలసిన విషయాలు కావు. భవిష్యత్ సమీకరణాలకు వాటిని సంకేతాలుగా చెప్పవచ్చు. ఇప్పటికిప్పుడు టివికె ఎలాంటి ప్రకటనలు చేయకపోయినా, విజయ్ మాత్రం అటా.. ఇటా అనే ఆలోచనలో ఉన్నట్లుగానే కనిపిస్తుంది. ఎటో.. త్వరలోనే తెలియవచ్చు. ●



సిఎం విజయ్

# వేర్పాటు వాదానికి బీజం..

**గన్ని మోహన్**

కెనడా

కెనడాలో చమురు నిల్వలు అధికంగా ఉన్న అల్బెర్టా ప్రావిన్స్‌లో వేర్పాటువాదానికి బీజం పడింది. కెనడా నుంచి విడిపోవాలనే అంశంపై భవిష్యత్తులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు అవసరమైన చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించాలా వద్దా అనే విషయంపై ఈనెల 19న కీలక ఓటింగ్ జరగనుంది. కెనడాలోనే ప్రావిన్స్‌లోనే కొనసాగాలా, లేక వేర్పాటుపై భవిష్యత్తులో నిర్ణయాత్మక ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలా అన్నదానిపై ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించనున్నారు. అల్బెర్టా, కెనడా కేంద్ర ప్రభుత్వాల మధ్య ఇంధన విధానాలు, ప్రావిన్సుకు స్వయంప్రతిపత్తి, ఆర్థిక ప్రయోజనాల పంపిణీ వంటి అంశాలపై కొంత కాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. కానీ అల్బెర్టా ప్రజల్లో అధిక శాతం మంది కెనడాలోనే కొనసాగాలని కోరుకుంటున్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీ అల్బెర్టా ప్రజలకు ఐక్యత సందేశాన్ని ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాపై వాణిజ్య ఒత్తిడి పెంచుతూ, ఆ దేశాన్ని అమెరికాలో 51వ రాష్ట్రంగా మార్చాలంటూ పలుమార్లు వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో ఈ ఓటింగ్ జరుగుతోంది. కాల్గరీ సభలోమాట్లాడిన ప్రధాని కార్నీ ఈప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన ఓటింగ్ దురదృష్టకరమని, ఓ పక్క అమెరికా కెనడాను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తోందని, దీనివల్ల గతంలో వెనిజులా తరహాలోనే ఈప్రాంతం మొత్తం తన అధీనంలోకి తీసుకుని అల్బెర్టాను బానిస ప్రాంతంగా మార్చేస్తుందనేది గుర్తుంచుకోవాలని చెపుతూ వస్తున్నారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా రావాలని గతంలోనే హుకుం జారీ చేసిన ట్రంప్‌నకు కార్ని గట్టి సమాధానమే చెప్పారు. ఇప్పుడు ఆల్బెర్టాను వేదిక చేసుకుని కెనడాలో విభజన రాజకీయాలు పెచ్చుమీరాయని, తెరవెనుక అగ్రరాజ్యం కుట్రలేనంటూ కార్నీ ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నప్పటికీ గల్ఫ్ తరహాలో అపారమైన సహజవనరులున్న ఈ ప్రాంతంలో తమకు తగిన వాటా నిధులు కేటాయింపులేదన్న అసంతృప్తి ప్రజల్లో పేరుకుని ఉంది. ఐరోపా నుంచి బ్రిటన్ వేరుపడిన చందంగానే ఇప్పుడు ఆల్బెర్టా కెనడా నుంచి విడివడి స్వతంత్రప్రాదేశిక ప్రాంతంగా కొనసాగాలన్నది ప్రస్తుత నినాదం. అయితే ఈ నినాదం వెనుక అమెరికా పనిచేస్తోందన్నది సమైక్యవాదుల వాదన. కెనడా పశ్చిమ ప్రాంతాల్లోని కొన్ని ప్రావిన్స్ ప్రజల్లో కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాలను పట్టించుకోవడం లేదనే భావన చాలాకాలంగా ఉంది. దీనినే సాధారణంగా వెస్ట్రన్ ఏలియనేషన్‌గా పేర్కొంటారు. ఈ భావన అల్బెర్టాలో వేర్పాటు ఉద్యమానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా నిలిచింది. కెనడాలో నిరూపితమైన చమురు నిల్వల్లో ఎక్కువ భాగం అల్బెర్టాలోనే ఉన్నాయి. ఆ ప్రావిన్స్ ఆర్థిక వ్యవస్థ చమురు, సహజవాయువు వంటి సహజ వనరులపై అధికంగా ఆధారపడింది. అల్బెర్టా నుంచి కేంద్ర ప్రభుత్వానికి వెళ్లే ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ, తిరిగి ప్రావిన్సుకు తగిన మేలు జరగడం లేదని వారి ఆక్రోశం. ప్రావిన్స్ అంతర్గత వ్యవహారాల్లో ఒట్టావా ప్రభుత్వం అధికంగా జోక్యం చేసుకుంటోందని విమర్శిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఆల్బెర్టా స్వాతంత్ర్యానికి మద్దతుగా నిర్వహించిన పిటిషన్లకు 3 లక్షలకు పైగా సంతకాలు లభించాయి. వేర్పాటు వల్ల ప్రభావితమయ్యే భూములకు సంబంధించిన ఆదివాసీ ఫస్ట్ నేషన్స్‌తో సంప్రదింపులు జరపలేదన్న కారణంతో పౌరుల ఆధ్వర్యంలో ప్రతిపాదించిన ప్రజాభిప్రాయ సేకరణను అల్బెర్టా కోర్టు అడ్డుకుంది. ఈతీర్పుపై ప్రావిన్స్ ముఖ్యమంత్రి డానియెల్ స్మిత్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అల్బెర్టా కెనడాలోనే కొనసాగాలని కోరుకునే ఫరెవర్ కెనడియన్ ప్రచారానికి అత్యధిక మద్దతు లభించింది. ఈ ప్రచారానికి 4 లక్షలకు పైగా సంతకాలు వచ్చినట్లు వినికిడి. వలసలపై మరింత నియంత్రణ, శాశ్వత నివాస హోదాలేని వారికి కొన్ని ప్రజాసేవలపై పరిమితులు, ప్రావిన్స్ ఎన్నికల్లో పౌరసత్వ రుజువుతప్పనిసరి చేయడం, ప్రావిన్స్ న్యాయమూర్తులు, సెనేటర్ల ఎంపిక విధానాల్లో మార్పులు వంటి ప్రతిపాదనలు వీటిలో ఉన్నాయి. స్వయంగా వేర్పాటుకు మద్దతు ఇవ్వని ముఖ్యమంత్రి డానియెల్‌స్మిత్ మాత్రం ఈ ఓటింగుకు అనుకూలంగా ఉన్నారు. ఒట్టావాపై అల్బెర్టా ప్రజలకు అసంతృప్తి ఉండటం సహజమేనని, కానీ కెనడాలోనే కొనసాగుతూ మరింత స్వయంప్రతిపత్తిని సాధించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. తమప్రావిన్స్ వ్యతిరేకించిన తొమ్మిది చట్టాల్లో ఏడింటిపైకేంద్ర ప్రభుత్వం మార్పులు చేసిందని, ప్రతిపాదిత పైపులైన్ విషయంలోనూ సహకారం పెరిగిందన్నారు. ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు పియర్ పోయిలీవ్రే కూడా అల్బెర్టా ప్రజలు కెనడాలోనే కొనసాగాలని కోరారు. వేర్పాటువాద నాయకులు ఈ హామీలపై పూర్తిస్థాయి విశ్వాసం వ్యక్తం చేయడం లేదు. లెట్ అల్బెర్టా డిసైడ్ అనే వేర్పాటు అనుకూలసంస్థ సహఅధ్యక్షురాలు టాన్యా క్లెమెన్స్, కేంద్ర ప్రభుత్వ హామీలను కేవలం మాటలుగానే పేర్కొన్నారు. అల్బెర్టా ప్రజల్లో అధిక శాతం మంది కెనడాలోనే కొనసాగాలని కోరుకుంటున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల ప్రారంభంలో ప్రచురితమైన లెజర్ సర్వే ప్రకారం, 70 శాతం మంది అల్బెర్టాను ప్రస్తుత ప్రావిన్స్‌గానే కొనసాగించాలని కోరుకున్నారు. 20 శాతానికి కొద్దిగా ఎక్కువ మంది మాత్రమే రిఫరెండమ్‌కు మద్దతు తెలిపారు. సుమారు 7 శాతంమంది తమ అభిప్రాయాన్నివెల్లడించలేదు. సెప్టెంబరులో జానెట్ బ్రౌన్ ఒపీనియన్ రీసెర్చ్ సంస్థ సీబీసీ కోసం నిర్వహించిన సర్వేలో 72 శాతం మంది కెనడాలోనే కొనసాగాలని, 23 శాతం మంది వేర్పాటు దిశగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. కెనడాలోనే కొనసాగాలని ప్రజలు ఓటు వేస్తే వేర్పాటువాదాన్ని ఆదిలోనే కార్నీ తుంచేసినవారవుతారు. ●



మార్క్ కార్నీ

# ఇంధన సంక్షోభానికి ముగింపు లేదా?



**సుంకవల్లి సత్తిరాజు**

ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని అభివృద్ధికి దూరం చేస్తున్నది. యుద్ధాలు మారణ హోమాన్ని సృష్టించడమే కాకుండా, సరఫరా గొలుసులను విచ్ఛిన్నం చేసి, ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య వ్యవహారాలను స్తంభింప చేస్తున్నాయి. ఇంధనావసరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇంధన కొరతతో నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటుతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతున్నది. పెరిగిన టెక్నాలజీ కూడా జనం జేబులకు చిల్లుపెడుతున్నది. హార్ముజ్ జలసంధిని ఇరాన్, అమెరికా దేశాలు వివాదాస్పదం చేసి, వాణిజ్య నౌకల రాకపోకలను నిర్బంధించాయి. హార్ముజ్‌లోని సీమైన్స్‌ను ఢీకొని ఓడలు ధ్వంసమైపోతున్నాయి. రష్యావద్ద చమురు కొనుగోలు చేయవద్దని భారత్‌పై ఆంక్షలు విధించిన అమెరికా మాత్రం అదే రష్యా నుండి డీజిల్ కొనుగోలు చేయడానికి వీలుగా ఇంధన కాల్పుల విరమణ అంటూ కొత్తరాగాన్ని అందుకుంది. హౌతీల దాడుల వలన 'బాబ్ ఎల్ మండేబ్' కూడా దిగ్బంధనానికి గురైనది. ఇలాంటి అస్తవ్యస్థపరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఆర్థికంగా అతలాకుతలమైపోతున్నాయి. ప్రజాభీష్టానికి విరుద్ధంగా సాగుతున్న యుద్ధాలతో, ఉన్మాదంతో చమురు దిగుమతులపై ఆధారపడుతున్న భారత్ వంటి పలు దేశాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. యుద్ధాలను నివారించడంలో ఐక్యరాజ్య సమితి వైఫల్యం చెందింది. ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను జటిలం చేయకుండా పరిష్కార మార్గాలవైపు అన్వేషించడమే నిజమైన విజ్ఞత. మనిషి జీవించడానికి కూడు గూడు గుడ్డ చాలా అవసరం. పూర్వకాలంలో మానవ జీవన విధానం సౌకర్యవంతంగా ఉండేదికాదు. విజ్ఞానశాస్త్ర ఫలితాలు మానవ జీవితాన్ని అత్యంత సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం జరిగింది. పాతకాలం పోయింది. ఆధునిక యుగం అవతరించింది. శాస్త్ర సాంకేతిక ప్రగతి వలన అనేక నూతన ఆవిష్కరణలు అందుబాటులోకి వచ్చాయి. జనాభాపెరిగింది. దీంతో వనరుల లభ్యత తరిగింది. మానవ జీవితంలో 'ఇంధనం' విశేషమైన స్థానం కలిగి ఉంది. ఇంధనాల్లోఅనేక రకాలున్నాయి. వంట చేయడానికి, వాహనాలు నడవడానికి, విద్యుదుత్పత్తికి, ఇతర అనేక అవసరాలకు వివిధ రకాలైన ఇంధనాలు ఉపయోగపడుతున్నాయి. మనం ప్రస్తుతం వినియోగిస్తున్న ఇంధనాల వలన కాలుష్య కారకాలు పెరిగిపోతున్నాయి. వాతావరణ సమతుల్యత దెబ్బతింటున్నది. ఎన్నో ఇంధన వనరులు తరిగిపోతున్నాయి. ఇలాంటి సంక్షోభాన్ని అధిగమించి భవిష్యత్‌తరాలను కాలుష్యంలేని, పునురుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్ళించాలి. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో పయనించాలన్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా, మనకు ఆయా దేశాల్లో పారిశ్రామిక, సాంకేతిక, రవాణా, వ్యవసాయ, సేవా రంగాలలో విప్లవాత్మక మార్పులు రావాలి. ఈరోజుల్లో ప్రతీ రంగం ఒకదానితో మరొకటి ముడిపడి ఉంది. ప్రతీ రంగాన్ని ముందుకు నడిపించడానికి ఉపయోగపడేది 'ఇంధనం'. పెరుగుతున్న ప్రపంచ జనాభాకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. రవాణా రంగం పలు మార్పులు సంతరించుకుంది. ప్రజలకు చేరువయింది. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, లారీలు, బస్సులు, రైల్వేలు, వైమానిక, నావికా రంగం ఇలా ఒకటేమిటి సర్వ వ్యవస్థలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇంధనం మీదనే ఆధారపడి ఉన్నాయి. ఇంధన వనరులు లేకపోతే ప్రపంచం ఏమైపోతుందో ఊహాకందని విషయం. అయితే క్రమేపీ మనం వాడుతున్న ఇంధన వనరులు తరిగిపోవడమే కాకుండా పలురకాల పర్యావరణ సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల వలన కలుషిత ఉద్గారాలవల్ల గాలి కాలుష్యం, జలకాలుష్యం పెరిగి అనేక రోగాలు చుట్టుముడుతున్నాయి. భూతాపం విపరీతంగా పెరిగిపోయింది. ప్రపంచమంతా 'గ్లోబల్ వార్మింగ్' పై గగ్గోలు పెడుతున్నది. చెట్లను



నరికి, వాటిని కూడా ఇంధనంగా వాడడం వలన గాలిలో అవాంఛనీయ వాయువులు పెరిగిపోయాయి. మనం పీల్చే గాలి స్వచ్ఛతను కోల్పోయింది. ప్రాణాధార ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోయింది. జలకాలుష్యంవలన తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించడానికి తాగునీటిని శుద్ధిచేసే యంత్రాలొచ్చాయి. మన అవసరాలను ఆధారం చేసుకుని, త్రాగునీరు కొంతమందికి ప్రధాన ఆదాయ వనరుగా వ్యాపారాత్మకమైన అంగడి సరుకుగా మారిపోయింది. ఇక మున్ముందు నీటివలే గాలి కూడా పెద్ద వ్యాపారంగా మారుతుందనడంలో సందేహం లేదు. సమీప భవిష్యత్లో నీటిశుద్ధి యంత్రాల వలే గాలిశుద్ధి ప్లాంట్లు కూడా ఆవిర్భవించక తప్పదు. భవిష్యత్తులో ఎదురయ్యే ఇంధన వనరుల సమస్యను అధిగమించడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకం తప్పనిసరి. నార్వే లాంటి దేశాలు ఇప్పటికే పునరుత్పాదక వినియోగ ఇంధనాల (రెన్యూవబుల్ ఎనర్జీ)ను ఉపయోగించి విద్యుదుత్పత్తిని చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఆస్ట్రేలియా లాంటిదేశాలు విద్యుత్‌తో నడిచే వాహనాలను పూర్తిగా వినియోగంలోకి తెచ్చి, శిలాజ ఇంధనాలైన పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా నడిచే వాహనాలను అరికట్టి, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ లాంటి ఉద్గారాల విడుదలకు కొంతవరకు అడ్డుకట్ట వేయడం జరిగింది. సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగంలో దూకుడుమీదున్న అమెరికా కూడా బయో ఇంధనాల వాడకం పై దృష్టి పెట్టడం ముదావహం. భూతాపంఅనేది మిథ్యగా భావించిన అమెరికా కూడా వాస్తవ పరిస్థితులను గమనించాలి. శిలాజ ఇంధనాలు కూడా ప్రకృతి సిద్ధంగా ఏర్పడినవే. ఇవి ఏర్పడడానికి లక్షలాది సంవత్సరాలు పట్టింది. ఇవి తరిగిపోవడానికి ఎంతో సమయం అవసరం లేదు. బొగ్గు, పెట్రోలియం లాంటిశిలాజ ఇంధనాలపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న ప్రపంచం ఈ రకమైన ఇంధన వనరులు పరిసమాప్తమైన తర్వాత కుప్పకూలి పోక తప్పదు. ప్రపంచం దారుణమైన అస్తవ్యస్థ పరిస్థితులను ఎదుర్కోక తప్పదు. అందుకే అన్నిదేశాలు మొద్దునిద్ర వీడుతున్నాయి. రాబోవు విపత్కర పరిణామాలపై దృష్టి పెడుతున్నాయి. అయితే ఈ కృషి సరిపోదు. ఒక్కసారి వినియోగానికే తప్ప, పునరుత్పత్తికి, పునర్వినియోగానికి పనికిరాని సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగాన్ని తగ్గించి, సౌర శక్తి, పవన శక్తి, తరంగ శక్తి వంటి కాలుష్య రహితమైన సాంప్రదాయేతర పునురుత్పాదక ఇంధనాలపై దృష్టి సారించాలి. బయో ఇంధనాల వాడకం వలన కూడా చాలావరకు హానికారక ఉద్గారాల శాతాన్ని తగ్గించవచ్చు. చైనా, ఆస్ట్రేలియా, ఇండియా వంటి దేశాల్లో బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. ఖతార్, ఇరాన్, అమెరికా, రష్యా దేశాల్లో సహజ వాయునిక్షేపాలు అధికం. గల్ఫ్‌దేశాలు యుద్ధాలవలన సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. గల్ఫ్ దేశాలు ఆర్థికంగా ముందంజలోఉండడానికి ప్రధానమైన కారణం అక్కడఇబ్బడిముబ్బడిగా ఉన్న చమురు నిక్షేపాలే కారణం. అయితే భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాలను ఊహించి, తరిగిపోయే ఇంధన వనరులను త్యజించి కాలుష్యరహితమైన ఇంధన వనరులపై దృష్టి సారించాలి. భారతదేశంలో అపారమైన బొగ్గు నిక్షేపాలు, చమురు నిక్షేపాలున్నాయి. అయితే వీటిని వెలికితీసి, ఉత్పత్తి చేయడం తలకుమించిన భారం, వ్యయంతో కూడుకున్న వ్యవహారం. జార్ఖండ్ ఒరిస్సా, బెంగాల్, తెలంగాణా వంటి రాష్ట్రాలలో బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉండగా, గుజరాత్, అస్సాం, త్రిపుర వంటి రాష్ట్రాలలో సహజ వాయునిక్షేపాలు అపారంగా ఉన్నాయి. అయినప్పటికీ మన దేశం సౌరశక్తి, వాయుశక్తి ఆధారిత విద్యుత్‌పై దృష్టి కేంద్రీకరించడం శుభపరిణామం. సాంప్రదాయ ఇంధన వనరులకు స్వస్తి చెప్పి, సాంప్రదాయేతర ఇంధనవనరులపై దృష్టి సారించాలి. అన్నింటికంటే సౌరశక్తిని విద్యుత్‌గామార్చడం శ్రేయస్కరం. ఇది కాలుష్యరహితం, పర్యావరణ సంరక్షణకు ఉత్తమమైన ఇంధన వనరు 'సౌరశక్తి'. ఎల్‌నినో ప్రభావం వలన తెలుగు రాష్ట్రాల్లో జలవిద్యుత్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడిన దృష్ట్యా సౌరశక్తిపై మరింత దృష్టి సారించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బొగ్గుపై ఆధారపడడం తగ్గించాలి. పవన శక్తినికూడా వినియోగంలోకి తీసుకురావాలి. ప్రస్తుతం ఇంధన రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు స్వస్తిచెప్పాలి. కాలుష్య రహిత ఇంధనాల వినియోగం పెంచాలి. పెట్రోల్, డీజిల్ ఇంధనాల వినియోగాన్ని నియంత్రించాలి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని అధికంచేయాలి. ●

# విమాన ఛార్జీల నియంత్రణకు చర్యలు

## 2 వారాల్లో నిబంధనలు నోటిఫై చేస్తామని సుప్రీంకు కేంద్రం వెల్లడి




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశంలో విమాన టికెట్ల ధరల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. పండుగలు, సెలవులు, రద్దీ సమయాల్లో విమాన ఛార్జీలు భారీగా పెరగకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ నేపథ్యంలో కొత్త నిబంధనల రూపకల్పన పూర్తయిందని కేంద్రం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. భారతీయ వాయుయాన్ అధినియమ్ 2024 చట్టం కింద రూపొందించిన నిబంధనలకు పరిపాలనాపరమైన ఆమోదం లభించిందని, రాబోయే రెండు వారాల్లో వాటిని అధికారికంగా నోటిఫై చేసే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిణామం అమల్లోకి వస్తే విమాన ప్రయాణికులపై పెరుగుతున్న ఛార్జీల భారాన్ని నియంత్రించే దిశగా మార్గం సుగమమవుతుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఆర్. మహదేవన్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ముందు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపించారు. కొత్త చట్టానికి సంబంధించిన నిబంధనలను ఇప్పటికే ఖరారు చేశామని, వాటికి పరిపాలనాపరమైన అనుమతులు కూడా లభించాయని వివరించారు. మరో రెండు వారాల్లో నిబంధనలను నోటిఫై చేసే అవకాశం ఉందని కోర్టుకు తెలిపారు. దీంతో నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఆ నిబంధనల ప్రతిని తమ ముందు సమర్పించాలని ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. విమాన టికెట్ల ధరలు తరచూ భారీగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా పండుగలు, సెలవుల సమయంలో ప్రయాణికులు అధిక మొత్తాలు చెల్లించాల్సి వస్తోందని చాలా కాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విమానయాన రంగంలో పారదర్శకతను పెంచి, ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు సమర్థమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త ఎస్. లక్ష్మీనారాయణన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో ప్రైవేట్ విమానయాన సంస్థలు టికెట్ ధరలు, ఇతర అనుబంధ ఛార్జీలను ఇష్టానుసారంగా పెంచకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. విమాన ప్రయాణికులకు న్యాయం జరిగేలా స్వతంత్ర నియంత్రణ వ్యవస్థ ఉండాల్సిన అవసరాన్ని కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. విమానయాన రంగంలో ప్రైవేట్ సంస్థల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో టికెట్ ధరల నిర్ణయంలో పారదర్శకత, ప్రయాణికుల హక్కుల పరిరక్షణపై చర్చ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. విమాన సంస్థలు డిమాండ్‌ను బట్టి ధరలను మార్చే విధానం ప్రయాణికులకు కొన్నిసార్లు భారంగా మారుతోంది. ముఖ్యంగా అత్యవసర ప్రయాణాలు చేయాల్సినవారు, ముందుగా టికెట్లు బుక్ చేసుకోలేని వారు అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేలా నిబంధనలు రూపొందించాలని పిటిషనర్ కోరారు.

అయితే, విమానయాన రంగానికి సంబంధించిన కొత్త చట్టం అమల్లోకి రావడం, టికెట్ ధరలపై ప్రత్యక్ష నియంత్రణ విధించడం రెండూ ఒకటే కావు. కొత్త నిబంధనల్లో ధరల నియంత్రణకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలు ఉంటాయన్నది వాటిని అధికారికంగా నోటిఫై చేసిన తర్వాతే స్పష్టమవుతుంది. ప్రయాణికులకు ఊరట కలిగించే చర్యలు తీసుకుంటారా ధరల పెరుగుదలపై పర్యవేక్షణ ఎలా ఉంటుంది విమాన సంస్థల ఛార్జీల విధానంలో పారదర్శకతను పెంచేందుకు ఎలాంటి ప్రమాణాలు రూపొందిస్తారు అనే అంశాలపై ఇప్పుడు ఆసక్తినెలకొంది. గతంలో జరిగిన విచారణల్లో పండుగలు, సెలవు రోజుల్లో విమాన టికెట్ల ధరలు ఒక్కసారిగా పెరగడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణ సమయాల్లో అందుబాటులో ఉండే టికెట్లు రద్దీ రోజుల్లో చాలా ఖరీదుగా మారడం వల్ల సామాన్య ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ అంశంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో కొత్తచట్టం కింద నిబంధనలను త్వరగా రూపొందిస్తామని కేంద్రం కోర్టుకు హామీఇచ్చింది.

తాజాగా వాటికి పరిపాలనాపరమైన ఆమోదం లభించిందని వెల్లడించడం ఈ ప్రక్రియలో కీలక పరిణామంగా మారింది.



## నితీష్ కోసం తొమ్మిది హత్యలు చేయించా.. జెడియు ఎమ్మెల్యే అనంత్‌కుమార్ సింగ్

**పాట్నా, అక్టోబరు 17:** బీహార్‌లో అధికార కూటమికి చెందిన జేడీయూ ఎమ్మెల్యే అనంత్ కుమార్ సింగ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం నితీశ్ కుమార్ రాజకీయంగా నిలదొక్కుకునేందుకు తొమ్మిది మంది హత్యలకు సూత్రధారిగా వ్యవహరించినట్లు తెలిపారు. దీనిపై విమర్శలు రావడంతో ఆయన మాటమార్చారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆ నిందను మోపారు. ఈనెల 23న జరుగనున్న శాసన మండలి ఎన్నికలలో తన రాజకీయ ప్రత్యర్థి నీరజ్ కుమార్‌ను బరిలోకి దింపడంపై జేడీయూ ఎమ్మెల్యే అనంత్ కుమార్ సింగ్ ఆ పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ప్రత్యర్థిపై విరుచుకుపడుతూ కీలక ఆరోపణలు చేశారు. నాకు, నితీశ్ కుమార్‌కు చాలా కాలంగా పరిచయం ఉంది. ఆయనకు సహాయం చేయడానికి, నేను తొమ్మిది మందిని హత్య చేయించా. ఆయన రాజకీయంగా నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో నేను అండగా నిలిచానని అన్నారు. ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) దీనిపై స్పందించింది. అనంత్ సింగ్ చేసిన ఈవ్యాఖ్యలు రాజకీయ నేరాలను ఆయన అంగీకరించినట్లుగా ఉన్నాయని ఆరో పించింది. మోతిహారి, ముజఫర్‌పూర్, వైశాలి లేదా మోకామా ప్రాంతాలకు చెందిన నేరస్తుల ముఠాలతో చేతులుకలపడం ద్వారానే నితీశ్ కుమార్ ఎదిగారని ఆర్జేడీనేత శక్తి సింగ్ యాదవ్ విమర్శించారు. మరోవైపు విమర్శల నేపథ్యంలో అనంత్ సింగ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు.

# పిరికివాళ్లు, సున్నితమనస్కులకు న్యాయవిద్య పనికిరాదు!

## నేషనల్ స్కూల్ ఆఫ్ లా స్నాతకోత్సవంలో చీఫ్ జస్టిస్ సూర్యకాంత్



**బెంగళూరు, అక్టోబరు 17:** న్యాయవిద్య గ్రాడ్యుయేట్లపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని, సమాజంలో అన్యాయాలను ఎదిరించి ఆకాడిపోలుగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. న్యాయవాదం అనేది పిరికివాళ్లకు, సున్నిత, బలహీన మనస్సు ఉన్న వారికి ఏమాత్రం కూడా తగినది కాదని సీజేఐ సూర్యకాంత్ తేల్చి చెప్పారు. సమాజంలో నిరుపేదలు, బాధితులకు సమన్యాయం అందించడానికి ఈ తరహా మనస్తత్వం సరిపోదని వివరించారు. సమాజంలో ధర్మాన్ని, న్యాయాన్ని రక్షించే క్రమంలో అనేక సవాళ్లకు ధీటుగా, ధైర్యంగా నిలబడాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ వృత్తిలో రాణించాలంటే భయం లేని మనస్తత్వం, ఎంతో గుండె నిబ్బరాన్ని కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ఎవరికీ వినిపించని అణగారిన వర్గాల స్వరాలను వినే వినమ్రతను అలవర్చుకోవాలని అన్నారు. మేధోపరమైన స్వతంత్రత, నైతిక బాధ్యత అత్యంత అవసరమని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. వృత్తిపరమైన సంక్లిష్టతలను ఎదుర్కోనడానికి మేధోపరమైన సమర్థతతో పాటు ఉన్నత ఆలోచనలు, దానికి తగ్గ నైతిక బాధ్యత కూడా అవసరమని, అప్పుడే సమన్యాయం అందించగలుగుతామని, ప్రాథమిక న్యాయ సూత్రాలను అనుసరించగలుగుతామని సీజేఐ వ్యాఖ్యానించారు. బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీజేఐ ప్రసంగించారు. వారికి దిశా నిర్దేశం చేశారు. న్యాయవాద వృత్తిలో ఎదురయ్యే సవాళ్ల గురించి వివరించారు. తాత్కాలిక ప్రయోజనాల కోసమో, త్వరగా విజయాలను సాధించాలనే తపనతోనో వృత్తిపరమైన విలువలతో ఎప్పుడూ రాజీపడకూడదని యువ లాయర్లను హెచ్చరించారు. చట్టం అనేది ఒకేచోట, ఒక కాలాని పరిమితం అయ్యే వ్యవస్థ కాదని, దానిని ఆచరించే న్యాయవాదులు, న్యాయమూర్తుల ఆలోచనలు, చర్యల ద్వారా నిరంతరం పరిణామం చెందుతుంటుందని వివరించారు.

అనంతరం డీకే శివకుమార్ మాట్లాడారు. నేషనల్ లా స్కూల్ అభివృద్ధి, దాని ప్రతిష్టను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. విశ్వవిద్యాలయ విస్తరణ, భవిష్యత్ అవసరాల కోసం 10 ఎకరాలు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. న్యాయ శాఖకు సంబంధించిన నూతన భవన నిర్మాణ ప్రతిపాదనపై త్వరలోనే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రముఖ సినీ సంగీత దర్శకుడు దేవా కన్నుమూత



**చెన్నై, అక్టోబరు 17:** సినీపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. తమిళనాడుకు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు దేవా (75) కన్నుమూశారు. గుండెపోటుతో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం 8.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో తమిళ ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది. దేవా మృతికి సినీ సెలబ్రిటీలు, ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు. 1950 నవంబర్ 20న దేవనేసన్ చొక్కలింగంగా దేవా జన్మించారు. జెబీ కృష్ణ శిక్షణలో శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. ఆయన విలక్షణమైన స్వరాలు, జానపద ఆధారిత స్వరకల్పనలు, ప్రధాన చిత్రాలలో గాన సంగీతానికి ప్రాచుర్యం కల్పించడంలో విశేష కృషి చేశారు. 1986లో వచ్చిన మాట్టుకర మన్నారు సినిమాతోనే పరిశ్రమలో అరంగేట్రం చేశారు. ఆ తర్వాత పలు భాషల్లో సినిమాలకు సంగీతం అందించారు. తమిళ ఇండస్ట్రీలో గానా జానర్ పితామహుడిగా దేవా గుర్తింపు పొందారు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ సినిమాలకు దేవా పనిచేశారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో సుమారు 400 సినిమాలకు దేవా సంగీతం అందించారు. తమిళంతోపాటు తెలుగులోనూ దేవ సంగీంతం అందించారు. శ్రీమాన్ బ్రహ్మచారి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. ఆయన సంగీతం అందించిన తెలుగు తొలి సినిమా ఇదే. ఆ తర్వాత చిరంజీవి హీరోగా తెరకెక్కిన మాస్టర్, పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన తొలిప్రేమకు కూడా సంగీతం అందించారు. ఈ సినిమాలతోపాటు ఆటోడ్రైవర్, బాగున్నారా, నాగ తదితర సినిమాలకు దేవ పనిచేశారు. ఇక రజనీకాంత్ నటించిన బ్లాక్‌బస్టర్ బాషా, అన్నామలై, అరుణాచలం వంటి ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు దేవా సంగీతం అందించారు. ఆయన కొడుకు శ్రీకాంత్ దేవా కూడా మ్యూజిక్ డైరెక్టర్‌గానే ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. అలాగే తమిళ నటుడు జై, దేవా మేనల్లుడే. దేవా మృతి పట్ల ప్రముఖ నటి ఖుష్బు సుందర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ వార్త తెలియగానే నేను ఎంతో బాధపడ్డాను. నిజంగా ఇది నేను నమ్మలేకపోతున్నామని అన్నారు. తమిళనాడు మాజీ సీఎం ఎంకె స్టాలిన్, ప్రస్తుత సీఎం విజయ్ ఇతర రాజకీయ పార్టీల నాయకులు దేవా నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయం వద్ద ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న ఐటి ఉద్యోగి

**గురుగ్రామ్, అక్టోబరు 17:** హరియాణాలోని గుర్గావ్‌లో ఒక ఐటీ ఉద్యోగి భార్యను హత్య చేశాడు. అనంతరం తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన గత బుధవారం జరగగా, ఆలస్యంగా వెలుగుచూసింది. ఇద్దరి మృతదేహాలువారి అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో లభించాయి. కేరళకు చెందిన మొహమ్మద్ అస్లాం, ఫర్హానా దంపతులు ఐటీలో ఉద్యోగం చేస్తున్నారు. గతంలో బెంగళూరులో ఉద్యోగం చేసిన వీరు మూడునెలల క్రితమే గుర్గావ్ వచ్చారు. అక్కడి ఎం3ఎం మెరినా రెసిడెన్షియల్ సొసైటీలోని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. గత బుధవారం భార్య ఫర్హానా బర్త్ డే కూడా. అదేరోజు అస్లాం తన కంపెనీకి మేం ఈ ప్రపంచాన్ని వదిలివెళ్లిపోతున్నామని మెయిల్ చేశాడు. మెయిల్ గురించి తెలిసిన వారి సహోద్యోగులు వారు అద్దెకు ఉంటున్న అపార్ట్‌మెంట్ ఓనర్‌కు సమాచారం అందించగా లోపలికి వెళ్లి చూడగా భార్యాభర్తల మృతదేహాలు లభించాయి. దీంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు.

# మహారాష్ట్ర రైతుల కోసం ఐఎఎస్,ఐపిఎస్‌లు ఒకరోజు వేతనం విరాళం






**ముంబయి, అక్టోబరు 17:** మహారాష్ట్రలో పలు ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత, వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో కరువు బాధిత రైతులను ఆదుకునేందుకు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ముందుకొచ్చారు. 2026 అక్టోబర్ నెలలో తమ ఒక రోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించాలని నిర్ణయించారు. కరువు కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు అండగా నిలవడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. మహారాష్ట్రలోని 305 తాలూకాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా రాష్ట్ర సహాయ, పునరావాస శాఖ ఈనెల 14న అధికారికంగా ప్రకటించింది. వర్షాభావ పరిస్థితులు తీవ్రం కావడంతో రైతులు, వ్యవసాయ కూలీలపై ఆర్థిక భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పలు ఉపశమన చర్యలను ప్రకటించింది. భూమిశిస్తు మినహాయింపు, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, వ్యవసాయ రుణాల వసూళ్ల నిలిపివేత, వ్యవసాయ పంపుసెట్ల విద్యుత్ బిల్లులపై రాయితీలు, కరువు ప్రభావిత ప్రాంతాల విద్యార్థులకు పరీక్ష ఫీజుల మినహాయింపు వంటి చర్యలు ఇందులో ఉన్నాయి. మరోవైపు, రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. కరువు బాధిత రైతులకు సహాయం అందించేందుకు మహారాష్ట్రలో పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ అక్టోబర్ నెలలో ఒక రోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక లేఖ సమర్పించింది. వేతన విరాళాలను సేకరించి సహాయ నిధిలో జమ చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వానికి తెలియజేసింది. కరువు సహాయ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధుల నుంచి కూడా మద్దతు లభిస్తోంది. చిప్లున్-సంగమేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే శేఖర్ నికమ్ తన ఒక నెల ప్రాథమిక వేతనాన్ని కరువు సహాయ కార్యక్రమాలకు విరాళంగా అందించారు. ఈ మేరకు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్‌కు చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పలు పరిపాలనా, ఆర్థిక రాయితీలు ప్రకటించినప్పటికీ, కరువు బాధిత కుటుంబాలకు నేరుగా నగదు సాయం అందించాలని ఎమ్మెల్యే రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న నష్టాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ ఆర్థిక సహాయం అందించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కరువు బాధిత రైతులకు హెక్టారుకు రూ.50,000 చొప్పున ప్రత్యక్ష ఆర్థిక సాయం అందించాలని, కరువు కారణంగా ఉపాధి, ఆదాయం కోల్పోయిన వ్యవసాయ కూలీలకు రూ.25,000 ఆర్థిక సాయం ఇవ్వాలని, రుణాల పునర్వ్యవస్థీకరణ, భూమిశిస్తు మినహాయింపుల వంటి రాయితీలతో పాటు నేరుగా నగదు సాయం అందిస్తే బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం లభిస్తుందని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్‌కు దూరం..సిజెపితో తృతీయ కూటమి

## వ్యూహం మారుస్తున్న డిఎంకె స్టాలిన్

**చెన్నై, అక్టోబరు 17:** డీఎంకే, కాంగ్రెస్ మధ్య దూరంమరింత పెరుగుతోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన ఈ రెండు పార్టీలు, టీవీకే గెలిచిన తర్వాత డీఎంకేను కాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయ్ పక్షాన చేరారు. ఈ పరిణామాన్ని కాంగ్రెస్ వెన్నుపోటుగా డీఎంకే వర్ణిస్తోంది. ఇదిలా ఉంటే, ఇప్పుడు ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా రాజకీయ నిరసనలు చేస్తున్న కాంగ్రెస్‌కు డీఎంకే దూరం పాటిస్తూనే సర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీకి మద్దతు తెలుపుతోంది. చెన్నైలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశంలో ఎస్ఐఆర్ వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలపాలని, సీజేపీకి మద్దతు ఇవ్వాలని పార్టీ అధినేత ఎంకే స్టాలిన్ తన ఎంపీలకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో తమకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్‌కు దూరంగా ఉండాలని డీఎంకే శ్రేణులకు స్టాలిన్ స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా సీజేపీకి మద్దతుగా ఎక్స్ వేదికగా స్టాలిన్ పలు పోస్టులు పెడుతున్నారు. సీజేపీ అధినేత అభిజిత్ దీప్కే, కో కన్వీనర్లు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ నిర్బంధాలపై ఆయన స్పందించారు. ఇదిలాఉంటే, తమిళనాడులో గెలిచిన విజయ్ టీవీకే, ఓడిపోయిన డీఎంకే రెండుకూడాఎన్నికల సంఘం నిర్వహించిన ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తుండటం గమనార్హం.

# రష్యా ముడిచమురు దిగుమతులపై ఆంక్షలు ఎత్తివేత

**వాషింగ్టన్, అక్టోబరు 17:** రష్యా, ఇరాన్‌లపై ఇటీవల విధించిన ఆంక్షలు, సుంకాల్లో కొన్నింటిని సడలిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసారు. సెప్టెంబర్‌లో చట్టంగా మారిన లిండ్సే ఓ. గ్రాహం రష్యాఇరాన్ ఆంక్షల చట్టం 2026లోని సెక్షన్ 115 ద్వారా సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగిస్తూ అమెరికా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కొన్ని ఆంక్షలను నిలిపివేస్తున్నట్లు కాంగ్రెస్‌కు పంపిన నివేదికలో ట్రంప్ వెల్లడించారు. రష్యా నుండి భారీగా ముడిచమురు దిగుమతి చేసుకుంటున్న భారతదేశం, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు ప్రతిపాదించిన ప్రతీకార దిగుమతి సుంకాల భయాలను ఈ నిర్ణయం తాత్కాలికంగా తొలగించింది. న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియోతో ఈ ఆంక్షల చట్టంవల్ల ఎదురయ్యే సవాళ్లను లేవనెత్తారు. అమెరికాలో నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల నేపథ్యంలో అక్కడి పౌరులపై పెరిగిన డీజిల్, ఇంధన ధరల భారాన్ని తగ్గించడానికే ట్రంప్ ఈనిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. డీజిల్ ధరలు పెరిగితే రవాణా, వ్యవసాయ రంగాలుదెబ్బతిని సరఫరా వ్యవస్థలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని భావించిన ట్రంప్ ప్రభుత్వం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం కింద రష్యా తక్షణమే 3,00,000టన్నుల డీజిల్‌ను అమెరికాకు సరఫరాచేయడానికిఅంగీకరించింది. నవంబర్ నాటికి మరో ఐదు లక్షల టన్నులు, ఆ తర్వాత దశల వారీగా కోటి టన్నుల వరకు డీజిల్ అమెరికాకు సరఫరా కానుంది.



## సమస్య పరిష్కరించుకుంటే మేమే ధర్నాచేస్తాం

### రహదారి భద్రతపై సుప్రీం బెంచ్ సీరియస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ రాజధానిలోని ఢిల్లీ హైకోర్టు సమీపంలో రహదారి భద్రత సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధికారులు తగిన చర్యలు చేపట్టకపోతే హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద తామే స్వయంగా కూర్చొని ధర్నా చేస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఢిల్లీ హైకోర్టు సమీపంలోని మధుర రోడ్డు కూడలి వద్ద రహదారి భద్రత, సరైన ట్రాఫిక్ నిర్వహణ లేకపోవడం, పాదచారుల భద్రతా పరమైన సమస్యలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది. ఒక కమిటీ ఈ సమస్యను పరిశీలిస్తున్నదని, ఉన్నతాధికారులతో తాను చర్చించానని కేంద్ర ప్రభుత్వం తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. ఉన్నత స్థాయి కమిటీ అవసరమేమిటని కోర్టు ప్రశ్నించింది. సమస్యను ఖచ్చితంగా గుర్తించి, పరిష్కారాన్ని కనుగొనేందుకు అమికస్ క్యూరీని భాగస్వామిగా చేయాలని సూచించింది. అధికారులు కమిటీ చర్చలకే పరిమితం కాకుండా, తదుపరి విచారణకు ముందే అవసరమైన క్షేత్రస్థాయి పనులను పూర్తి చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు గడువులోగా పనులు పూర్తి కాకపోతే పరిష్కారాన్ని అమలు చేయడంలో విఫలమైతే, ఎఎస్‌జీతో పాటు ప్రధాన కార్యదర్శి కూడా కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. నవంబర్ 25లోపు తగిన చర్యలు చేపట్టకపోతే, తామే స్వయంగా హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేస్తామని తెలిపింది. ఒకవేళ మీరు ఈ పని పూర్తి చేయకపోతే, మేమిద్దరం ఢిల్లీ హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద కూర్చుంటాం. పని పూర్తయ్యే వరకు అక్కడి నుంచి మేం కదలబోము, ఇంటికి కూడా వెళ్లము. ఇది ఖాయం. మిమ్మల్ని కూడా ఇంటికి వెళ్లనివ్వం అని ధర్మాసనం సరదాగా వ్యాఖ్యానించింది. ఢిల్లీలో ప్రస్తుతం వివిధ అంశాలపై అనేక నిరసనలు జరుగుతున్న తరుణంలో, సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్య ప్రాధాన్యత సంతరించుకున్నది.

## సిజెపి చీఫ్ దీప్కేకు షరతులతోకూడిన బెయిల్

### నేహాబోరాను తెల్లవారుజామున విడుదల చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ఆయనను విడుదల చేయాలని శనివారం కోర్టు ఆదేశించింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోనని బాండ్‌పై సంతకాలు చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో శుక్రవారం సీజేపీ తిరంగా మార్చ్‌కు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ సెంట్రల్ పార్క్‌లోని నిరసనకారులు చేరుకోవాలని అభిజిత్ దీప్కే కోరారు. ఈ మార్చ్ నిర్వహించడానికి ముందే ఆయనను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆ తర్వాత అరెస్ట్ చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్లు 126, 170 కింద శాంతిభద్రతలకు భంగం కేసులో ఢిల్లీ పోలీసులు దీప్కేను అరెస్టు చేసిన తర్వాత, అతడిని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు శనివారం హాజరుపరిచారు. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో, కస్టడీ నుంచి విడుదలయ్యారు. ఇదిలా ఉంటే, శుక్రవారం నిరసనలకు ప్రయత్నించిన వామపక్ష విద్యార్థి సంఘం నేత నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ పోలీస్ చట్టంలోని సెక్షన్ 65 కింద నిర్బంధానికి సంబంధించిన లాంఛనాలను పూర్తి చేసిన తర్వాత, బోరాను శనివారం తెల్లవారుజామున విడుదల చేశారు.

## లోయలో పడిన బస్సు: 8 మంది మృతి, 17 మందికి గాయాలు



**కోటా, రాజస్థాన్, అక్టోబరు 17:** ప్రయాణికులతో వెళ్తున్న ఒక బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలో పడటంతో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. మరో 17మందికి గాయాలయ్యాయి. రాజస్థాన్‌లోని కోటా సమీపంలో శని వారం తెల్లవారుజామున ఢిల్లీముంబయి ఎక్స్‌ప్రెస్‌పై పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన సమాచారం ప్రకారం ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 27 మంది ప్రయాణిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి రాజస్థాన్‌లోని ఖాటూ శ్యామ్ ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## పాకిస్థాన్‌లో భూకంపం: రిక్టర్‌స్కేలుపై 5.8గా నమోదు



**క్వెట్టా, అక్టోబరు 17:** పాకిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత 5.8గా నమోదైంది. భూకంప కేంద్రం పాకిస్థాన్‌లోనే ఏర్పడింది. భూకంప తీవ్రత భారతదేశంలోని కొన్ని ప్రాంతాలపై కూడా ప్రభావం చూపించింది. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగలేదు. శనివారం తెల్లవారుజామున హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత 4.1గా నమోదైంది. రాష్ట్ర రాజధానికి సుమారు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంపూర్ ప్రాంతంలో ఈ ప్రకంపనలు నమోదయ్యాయి. జాతీయ భూకంప శాస్త్రకేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సీస్మా లజీ) ప్రకారం ఉదయం 4:36గంటల ప్రాం తంలో కొన్ని సెకన్లపాటు ఈ ప్రకంపనలు సంభవించాయి. భూకంప కేంద్రం భూమికి 10 కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. కొండ ప్రాంత రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో తరచుగా సంభవిస్తున్న భూకంపాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# సంక్షిప్త వార్తలు

## ఐదు రోజులకే ప్రెస్ సెక్రటరీపై వేటు వేసిన ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన ఐదురోజులకే కెటి జకారియాను ఆ పదవి నుంచి తొలగించారు. ఆమె పనితీరుపై విమర్శలు రావడం, విద్యార్హతలపై ప్రశ్నలు తలెత్తడం ఈ పరిణా మానికి కారణంగా తెలుస్తోంది, కెటి జకారియా ఈ నెల 12న శ్వేతసౌధ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆమరుసటి రోజే ఆమె తొలిసారి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఆ సమావేశం 15 నిమిషాల్లోపే ముగిసింది. కేవలం ముగ్గురు విలేకరులు అడిగిన ప్రశ్నలకే ఆమె బదులిచ్చారు.

## 20మంది కానిస్టేబుళ్లను కిడ్నాప్ చేసిన సాయుధులు



**ఇస్లామాబాద్, అక్టోబరు 17:** శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు తమ ఇళ్లకు వెళ్తుండగా సినీ ఫక్కీ లో సాయుధులు అడ్డుకుని వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటన పాకిస్థాన్‌లోని క్వెట్టా-కరాచీ హైవే పై చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం కలత్ పోలీస్ శిక్షణా కేంద్రంలో శిక్షణను పూర్తిచేసుకుని విధుల్లో చేరడానికి ముందు 20మంది కానిస్టేబుళ్లు తమ ఇళ్లకు బయల్దేరారు. శనివారం క్వెట్టా-కరాచీ హైవేపై ఒక ప్యాసింజర్ వ్యాన్ వెళ్తుండగా మోటార్‌సైకిళ్లపై వచ్చిన కొందరు సాయుధులు వాహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం వాహనంతోపాటు అందులోని 20 మంది కానిస్టేబుళ్లను కూడా అదుపులోకి తీసుకొని, గుర్తుతెలియని ప్రదేశానికి తీసుకెళ్లారు. వ్యాన్ డ్రైవర్, మరో ముగ్గురు ప్రయాణికులను మాత్రం వారు విడిచిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను మాస్తుంగ్ పోలీసులు ధ్రువీకరించారు.




## సౌదీకి ఎయిరిండియా సర్వీసులు రద్దు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారుల ఘర్షణ నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జెడ్డా, రియాద్, దమ్మామ్ నగరాలకు ఈనెల24 వరకు అన్ని విమాన సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దుచేస్తున్నట్లు ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రకటించాయి. విమానాల రద్దు నేపథ్యంలో ప్రయాణికులకు టికెట్ తేదీ మార్చుకోవడం లేదా పూర్తి రీఫండ్ పొందేఅవకాశాన్ని కల్పించాయి. ఈనెల 15 లేదా అంతకన్నా ముందు కన్ఫర్మ్ అయిన బుకింగ్‌లు చేసుకుని 9 ,24 మధ్య ప్రయాణించాల్సిన ప్రయాణికులకు ప్రత్యేక వెసులుబాటు కల్పించారు.

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్, అక్టోబరు 17:** జమ్మూ కాశ్మీర్ నుంచి ఇండియాలోకి అక్రమంగా చొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు కాల్చి చంపాయి. ఈ ఘటను శుక్రవారం అర్థరాత్రి తర్వాత, జమ్మూ కాశ్మీర్ కుప్వారా జిల్లాలో జరిగింది. భారత్‌పాక్ సరిహద్దు అయిన లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌వోసీ) వద్ద, కెరాన్ సెక్టార్‌లోని, జగ్‌మండ్ ఏరియాలో శనివారం వేకువఝామున ముగ్గురు, నలుగురు వ్యక్తులు రహస్యంగా ఇండియావైపు రావడాన్ని భారత భద్రతా దళాలు గుర్తించి కాల్పులు జరిపాయి. ఈ ప్రాంతం మొత్తం కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు ఆర్మీ తెలిపింది. తీవ్రవాదులు అక్రమ చొరబాటుకు ప్రయత్నించారని, ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మరణించారని ఆర్మీ అధికారులు వెల్లడించారు.

## ఫుడ్‌పాయిజన్‌తో ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి



**నోయిడా, అక్టోబరు 17:** గ్రేటర్ నోయిడాలో తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. ఓ కుటుంబానికి చెందిన అయిదుగురు మృతిచెందారు. ఆ మృతుల్లో ముగ్గురు పిల్లలు ఉన్నారు. రబుపురా ఏరి యాలో అనుమానాస్పద రీతిలో ఈ ఘటన జరిగింది. బహుశా ఫుడ్ పాయిజనింగ్ వల్ల మరణిం చినట్లు ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఫోరెన్సిక్ బృందం అక్కడకు వచ్చి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధితులను మహేశ్, భార్య లలిత, కుమారులు లడ్డూ, శాక్‌సత్, కుమార్తె మిస్తిగా తేల్చారు. గత రాత్రి ఆ ఫ్యామిలీ నూడుల్స్ తిన్నట్లు బాధితుల్లో ఒకరి తల్లి చెప్పారు.

18-10Pg6exHMNWJQE.qxd:18-10Pg6exHMNWJQE.qxd 1/1/02 5:56 AM Page 1



# లారీ-ఆటో ఢీ: ఆటోడ్రైవర్ మృతి

**కోవూరు (నెల్లూరు), అక్టోబరు 17 ప్రభాతవార్త:** కోవూరులోనే జాతీయ రహదారి ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద శనివారం ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో ఆటోడ్రైవర్ వెంకటసుబ్బయ్య తీవ్రగాయాలపాలై అక్కడక్కడ మృతి చెందాడు. హైదరాబాదు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీని నెల్లూరు నుంచి రాజుపాలెం వైపు వెళ్తున్న ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోను నడుపుతున్న వెంకటసుబ్బయ్య తీవ్ర గాయాల పాలై అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడు కోవూరులోని పెళ్ళాకూరు కాలనీ వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు సంఘటనా



స్థలానికి కోవూరు పోలీసులు చేరుకుని మృద్దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పల్లెపాడులో యువకుడి అనుమానాస్పద మృతి

**ఇందుకూరుపేట (నెల్లూరు), అక్టోబరు 17 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పల్లెపాడు గ్రామంలో నివాసం ఉంటున్న పాకం మహేష్ (25) మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పాకం మల్లికార్జున్ కుమారుడైన మహేష్‌ను కొట్టడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ నవీన్ కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ విచారణ చేపట్టినట్లు సమాచారం. యువకుడి



మృతికి గల కారణాలు ఏమిటి ఈ ఘటన ఎలా జరిగింది అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## విజయవాడలో ప్రకాశం బ్యారేజీకి సమీపంలో

# కృష్ణానదిపై రెండు వంతెనలు

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:.** కృష్ణా నదిపై రెండు వంతెనలతో సహా, మొత్తం 141 ప్రాజెక్టులను చేపట్టేందుకు సిఆర్‌డిఎ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటి అంచనా వ్యయం రూ.1,00,912 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటికే రూ.52,362 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, మిగిలిన ప్రాజెక్టులను దశలవారీగా చేపడతామని సిఆర్‌డిఎ పేర్కొంది. ప్రధాన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ భవనాలు కాకుండా, ఇతర ప్రాజెక్టులను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి), హైబ్రిడ్ యాన్యుటీ, డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (డిబిఎఫ్ఒటి) వంటి నమూనాల ద్వారా అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులలో అమరావతి, ఇబ్రహీంపట్నం మధ్య కృష్ణా నదిపై నిర్మించనున్న ఒక ప్రతిష్టాత్మక వంతెన, అలాగే



ప్రకాశం బ్యారేజీకి దిగువన నిర్మించనున్న ఒక ప్రత్యేక వంతెన ఉన్నాయి. సుమారు రూ.2,436 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసిన ఈ ప్రతిష్టాత్మక వంతెనకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) ఇప్పటికే పూర్తయింది. ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతిలో అమలు చేస్తారు. ఇందులో ప్రభుత్వం 40శాతం నిధులను వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌గా అందిస్తుంది. ప్రకాశం బ్యారేజీకి దిగువన నిర్మించనున్న ఈ ప్రత్యేక వంతెనను రూ.650 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు.

# విజయవాడలో ఘనంగా జాతీయ సరస్ మేళా

- దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1,500 మంది మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం..
- 600 స్టాళ్లు, 50 లైవ్ ఫుడ్ స్టాళ్ల ఏర్పాటు..
- ప్రతిరోజూ 40 వేల నుంచి 50 వేల మందికి పైగా సందర్శకుల రాక..
- ఇప్పటివరకు దాదాపు రూ. 2 కోట్లకు పైగా సేల్స్

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్ (సెర్ప్) సహకారంతో, భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా ప్రజలను విశేషంగా ఆకట్టుకుం టోందని ఎన్ఐఆర్‌డి అడిషనల్ డైరెక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు.స్థానిక పున్నమి ఘాట్ లోని సరస్ ఎగ్జిబిషన్ ప్రాంగణం లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఎన్ఐఆర్‌డి అడిషనల్ డైరెక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా స్వయం సహా యక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయి మార్కెటింగ్ వేదిక కల్పించడంతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశం అన్నారు.జాతీయ సరస్ మేళాలో చేనేత, హస్తకళలు, సహజ ఆహార ఉత్పత్తుల విభాగాల్లో సుమారు 600 స్టాళ్లను ఏర్పాటు చేశారన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వంటకాలను సందర్శకులకు అందించేందుకు 50 లైవ్ ఫుడ్ స్టాళ్లతో ప్రత్యేక ఫుడ్ కోర్టును అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. సుమారు 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 1,500 మంది స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు.మేళా ప్రాంగణంలో సందర్శకులు, కళాకారుల సౌకర్యార్థం వివిధ ప్రత్యేక పవిలియన్లను ఏర్పాటు చేశారన్నారు. గేట్ నంబర్ 2 వద్ద ఉన్న వెల్‌కమ్ పెవిలియన్‌లో హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్, లాస్ట్ అండ్ ఫౌండ్ కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారన్నారు.ప్రభుత్వంలోని వివిధ శాఖలు అమలు చేస్తున్న పథకాలను ప్రదర్శించడంతో పాటు, వాటిపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించేందుకు



కన్వర్జెన్స్ పవిలియన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ వేదిక ద్వారా ప్రభుత్వ పథకాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై సమాచారం అందిస్తున్నారన్నారు.

**మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్ నైపుణ్యాలపై శిక్షణ..** స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను నాణ్యమైన బ్రాండ్లుగా అభివృద్ధి చేసుకొని జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేలా ప్రోత్సహించేందుకు మీట్ అండ్ గ్రీట్ పవిలియన్‌లో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ఐఆర్‌డిపిఆర్ నిపుణులు, జాతీయ స్థాయి నిపుణుల సహకారంతో ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఈ శిక్షణలో బ్రాం డింగ్, ప్యాకేజింగ్, ఎగుమతి మార్కెటింగ్, వాల్యూ చైన్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల విజయగాథలు, వ్యాపార నైపుణ్యాలు, ఉత్పత్తుల ప్రత్యేకతలను ప్రజలకు పరిచయం చేసేందుకు లఖ్‌పతి దీదీ పవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. అలాగే మహిళలు తమ ఉత్పత్తులను స్వయంగా ఎలా తయారు చేస్తున్నారో ప్రత్యక్షంగా చూపించే డెమో పవిలియన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు

**జాతీయ సారస్ మేళాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

తొలి జాతీయ స్థాయి సారస్ మేళాలో తెలంగాణకు చెందిన 75 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మహిళల సమక్షంలో సంప్రదాయ బతుకమ్మ పాటలు, సంబరాలతో తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారు. ఈ వేడుకలు మహిళల ఐక్యతకు, సాంస్కృతిక సమైక్యతకు, 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయి.

# ఎక్సైజ్ శాఖలో శిక్షణ పూర్తి చేసుకున్న 147 మంది అధికారులు

- 146 మంది ఎస్ఐల్లో 41 మంది మహిళలు

**అమరావతి,అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్సైజ్ శాఖలో నూతనంగా నియమితులైన అధికారులు నిజాయతీ, క్రమశిక్షణతో విధులు నిర్వ హించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచే యాలని రెవెన్యూ (ఎక్సైజ్), గనులు, భూగర్భశాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా పిలుపునిచ్చారు. నిషేధ, ఎక్సైజ్ చట్టాలను సమర్థ వంతంగా అమలు చేస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై



నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని సూ చించారు.పోలీస్ అకాడమీలో ఆరు నెలల పా టు ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారుల పా సింగ్ అవుట్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిది :గా హాజరయ్యారు, ఈ సం దర్భంగా మీనా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యో గులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో జవా బుదారీతనం, వృత్తి నైపుణ్యాన్ని పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామ కూరి శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో ప్రమాణ స్వీకారం చేయిం చారు. శాఖ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ చట్టాలను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మా ట్లాడుతూ, ఎక్సైజ్ చట్టాల ఉల్లంఘనలను అరికట్టేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయంతో పని చేస్తూ, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని అన్నారు. మొత్తం 147 మంది నూతన అధికారులు ఆరు నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. వీరిలో 146 మంది నేరుగా నియమితులైన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కాగా, ఒకరు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏపీఈఎస్). 146 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లలో 41 మంది మహిళలు, 105 మంది పురుషులు ఉన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి శిక్షణకు హాజరు కానున్నారు. ఈ శిక్షణ ద్వారా విధుల నిర్వహణలో ప్రత్యక్ష అనుభవం సంపాదించి, ఎక్సైజ్ చట్టాల అమలును మరింత పటిష్టం చేసేందుకు సిద్ధం కానున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుప్పంలో 20న మహాలక్ష్మి దీపపూజ

**కుప్పం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**కుప్పం పట్టణం లోని చెరువు కట్ట సమీపంలో ఈనెల 20వతేది తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఎస్వీబిసి అధ్వర్యంలో శ్రీ మహ లక్ష్మి దీపపూజ కార్యక్రమంను అత్యం తవైభవంగా నిర్వహించనున్నట్లు టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ పేర్కొన్నారు. శనివారం సాయం త్రం కుప్పంలో ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. 20న సాయంత్రం 4గంటలకు మ హాలక్ష్మి అమ్మవారికి లక్ష దీపాలతో పూజ నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్ర మంలో సుమారు పదినుంచి వన్నెండువేల మం ది మహిళలు హాజరయ్యేఅవకాశం ఉందన్నారు.



మహిళలు తమ ఇళ్ల నుంచి దీపస్థ ంభం తీసు కురావాల్సి ఉంటుందన్నారు. 24 రకాల సామ గ్రితో పూజాకిట్లను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, వారి కుటుంబాలు బాగుండాలని త ద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఆశయంతో రాష్ట్రం పాడిపంటలతో కళకళలాడాలని, ప్రతి రై తు ఇంటసిరుల పంటలు పండాలని ఈ కార్య క్రమం చేపడుతున్నట్లు తెలిపారు. దీపపూజకు సంబంధించి ఏర్పాట్లు చకచకా పూర్తవుతున్నాయన్నారు. ఇదివరకు మహాలక్ష్మి దీపపూజ కార్యక్రమం తిరుపతి నగరంలోని శ్రీం ామచంద్ర పుష్కరిణి, చం ద్రగిరి, పలమనేరులో నిర్వహించామన్నారు. నెల్లూరులో 12వేలమంది మహిళలతో కార్యక్రమం చేపట్టామన్నారు. సమా వేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతా రాం, కుప్పం ఎఎస్పీ బి.హేమంత్, కడ ఎపిడి శ్రీనివాసులురాజు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 'భక్తునిపై భగవంతుడు విహారం'

### హనుమంతునిపై కోదండరాముడు

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** తన ప్రియభక్తుడైన హనుమంతునిపై భగవంతుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడు కోదండరాముడి అలంకారంలో భక్తులను బ్రోచాడు. హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతిస్థానం అద్వితీయం. చతురే ్వద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా లంకాభీకరుడుగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు ధనుస్సు, బాణం ధరించిన కోదండ రాముడిని మోపున ధరించి ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. రాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందం కలిగించింది. హనుమంతుడు చిరంజీవి. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతి ప్రసాదిస్తున్నాడు. బుద్ధి, బలము, యశస్సు, ధైర్యము, నిర్భయత్వం,



ఆరోగ్యం, అజాఢ్యం, వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు శనివారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనే యుడిపై వేంకటాద్రిరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవా లలో ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుంచి మలయప్పస్వా మిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివా రిని హనుమంత వాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనముందు భక్తులు ఆదపమొక్కులవాడా.. గోవిందగోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొం దారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవి చంద్ర, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు నరేష్ కుమార్, శాంతా రామ్, రంగశ్రీ, జానకీ దేవి, సదాశివమ్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న కళాబృందాల నృత్యప్రదర్శనలు

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి హనుమంత వాహనసేవలో అత్యుత్తమ ప్రదర్శనలిచ్చిన నాలుగు కళాబృందాలను టిటిడి ఇఒ బముద్దాడ రవిచంద్ర సన్మానించారు. కర్నాటకకు చెందిన బృందం తారికెరెకు చెందిన దీప్తి హత్వార్ ఆధ్వర్యంలోని డిఎస్‌పి కళాబృందం 28 మంది కళాకారులతో ప్రదర్శించిన 'రామభక్త హనుమంత్ష విశేషంగా ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన హరిప్రసాద్ ఆధ్వర్యంలోని ఎస్‌విఎంసిడి కళాబృందం 21 మంది కళాకారులతో ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకులను అలరించింది. సిక్కిం గ్యాంగ్‌టక్‌కు చెందిన మరుణి నృత్యం జోయ్‌దేవ్ దేకా ఆధ్వర్యంలోని ఎఎన్‌పి కళాబృందం 15 మంది కళాకారులతో ప్రదర్శించిన సంప్రదాయ మరుణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ చింతూరు గ్రామానికి చెందిన టి. ఏడుకొండలు ఆధ్వర్యంలోని హెచ్‌డిపిపి కళాబృందం 20 మంది కళాకారులతో ప్రదర్శించిన కొమ్ముకోయ జానపద కళారూపం భక్తులను ఆకట్టుకుంది.

# పుష్పకవిమానంలో కలియుగదేవుడు

- ఉభయదేవేరులతో తిరుమలేశుడు అభయం



**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీనివాసుడికి పూలంటే మహాప్రీతి. అందుకే ప్రతి గురువారం స్వామివారికి పూలంగిసేవ వైభవంగా నిర్వహిస్తారు. దేవదేవుడు తిరుమల శ్రీవారికి జరుగుతున్న నవరాత్రి బ్ర హ్మోత్సవాల్లో శనివారం సాయంత్రం పుష్ప ప్రియుడు శ్రీవేంకటేశ్వరుడు ఉభయదేవేరుల తో కలిసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమ లగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమ యంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరాదు. శనివారం సాయంత్రం మల యప్ప స్వామి ఉభయ దేవేరులతో కలిసి సు వాసనలు వెదజల్లే పుష్పపల్లకిని వాహ నం గా చేసుకుని భక్తులను ముగ్ధమనోహ రుల్ని చేశాడు. వాహనమండపం నుండి సా యంత్రం 4గంటలకు బయలుదేరిన పుష్ప పల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు ఇచ్చిన ఎహకారంతో తమిళనాడు చెన్నై, బెం గళూరు ప్రాంతాల నుండి వచ్చిన పలురకాల సువాసనల పుష్పాలతో పుష్పపల్లకిని అందం గా త యారుచేశారు. ఈ వాహనసేవలో పెద్ద జి య్యంగారు, చిన్నజియ్యంగారు, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సిహె చ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, తిరు ప తి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివి ఎస్ఒ కెవి మురళీకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ దేవి అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండ ుగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వ యంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని మహాలక్ష్మీ దేవిఅలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొంసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. శనివారం ఉదయం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి.కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలు మూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెల



గించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబందించి ఆలయాధికారులు సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు.ఆలయంలోనే కాకుండా అనుంబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు. ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు. ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. కాగా దక్షిణ కాళిమాత ఆలయం,పానగల్‌లోని పొన్నాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాలకు విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయం అమ్మవారి విగ్రహాలకు మహాలక్ష్మీఅలంకారం నిర్వహించారు.

# 14 రాష్ట్రాలు 25 కళాబృందాలు



**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం హనుమంత వాహనసేవలో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో భక్తులను అలరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, అసోం, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, కేరళ, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన 25 కళాబృందాల్లోని 516 మంది కళాకారులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలు, గాన, వాద్య ప్రదర్శనలు మాడ వీధుల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను నింపాయి. కళాకారుల ప్రదర్శనలను భక్తులు ఆసక్తిగా తిలకించారు. భారతీయ సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, భక్తిభావాన్ని పెంపొందించేలా టిటిడి నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి.



# టిటిడి ప్రాణదాన ట్రస్ట్‌కు 10 లక్షలు విరాళం

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. తాజాగా తిరుపతి తిరుచానూరుకు చెందిన శ్రీరామనేని పూజిత వేం ృకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. తిరుమలలో టిటిడి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బిఆర్‌నాయుడుకు విరాళం డిడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పనబాక లక్షి ్మ, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు చక్కటి ఏర్పాట్లు

- టిటిడి సిఇ మనోహారం

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమలలో 20 శాతం అదనంగా ఏర్పాట్లు చేసినట్లు సిఇ మనోహారం తెలిపారు. తిరుమలలో మీడియా సెంటర్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాటు చేశామని తెలిపారు. మాడ వీధుల్లో రంగవల్లులను అత్యంత సుందరంగా పెయిటింగ్ వేయడం జరిగిందన్నారు. శ్రీవారి పుష్కరిణిలో నూతనంగా ఎస్ఎస్ రెయిలింగ్ చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అదనంగా 120 మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. నందకం విశ్రాంతి భవనం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ తగ్గిందని తెలియజేశారు. తిరుపతిలో వివిధ ప్రాం తాల్లో ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయడంతో భక్తులు సౌకర్యవంతంగా పార్కింగ్ చేసి బస్సుల్లో తిరుమలకు రావడంతో తిరుమలలో ట్రాఫిక్ సమస్య తగ్గిందని చెప్పారు. ఎలక్ట్రికల్ ఎస్ఇ వేంకటేశ్వర్లు మా ట్లాడుతూ తిరుమలలో విద్యుత్ అలంకరణలను అత్యం త శోభాయమానంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. తిరుమల, తిరుపతిలో వాహన సేవలను భక్తులు ప్రత్యక్షంగా వీక్షి ంచేలా ఎల్ఇడిస్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఇ వేణుగోపాల్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా ఎప్పటికప్పుడు అన్ని ఇంజినీరింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. తిరుమలలో పార్కింగ్ స్థలాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని చెప్పారు.

# సమష్టి కృషితో గరుడసేవ విజయవంతం

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి జరిగిన గరుడసేవ భారీ వర్షంలోనూ సమష్టి కృషితో విజయవంతమైందని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. రాత్రి 12గంటలకు గరుడసేవ అనంతరం అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడారు. భారీ వర్షం కురుస్తున్నా భక్తులు అచంచలమైన భక్తిశ్రద్ధలతో స్వామివారి గరుడసేవను వీక్షి ంచేందుకు వేచి ఉన్నారని, వారికి సంపూర్ణ దర్శనం కల్పించామని ఇఒ తెలిపారు. వర్షంలోనూ భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, బాదం పా లు, సుండలు, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు అందించినట్లు చెప్పారు. భక్తుల సేవే భగవంతుని సేవ" అనే స్ఫూర్తితో సేవలు అందించిన టిటిడి పాలక ుమండలి, మరింత బాధ్యతగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బం ది, విజిలెన్స్, జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, శ్రీవారి సేవకులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యుత్ అలంకరణల ఏర్పాట్లపై ఎలక్ట్రికల్ శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు డాక్టర్ ఎ. శరత్, ప్రభల గోపీనాథ్, సివిఎస్ఒ కేవీ మురళీకృష్ణ, తిరుపతి యజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు
# తప్పనిసరిగా పాటించాలి

**ఆర్ఓలు, ఏఆర్ఓల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**




**శ్రీకాకుళం అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఎంపీటీసీ, జడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు) ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారి, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆర్ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, 24 గంటల పరిధిలో మరియు 48 గంటల పరిధిలో చేయవలసిన పనులపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అడిగిన వెంటనే సమాధానం చెప్పగలిగేలా నిష్ణాతో పని చేయాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్, ఓట్ల లెక్కింపు తదితర అంశాల్లో ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి దశలో నిర్ణీత గడువులను ఖచ్చితంగా పాటిస్తూ, అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. నామినేషన్ టైమింగ్ ఉదయం 10:30 నిమిషాలు నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఖచ్చితంగా పాటించాలని ముందు వెనుక జరగరాదని తెలిపారు. మెటీరియల్ సేకరణ, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఒకే దగ్గర ఉండేటట్లు చూడాలన్నారు. స్ట్రాంగ్ రూం వద్ద భద్రత వైఫల్యం లేకుండా చూడాలని, ప్రతీ చర్య నిబంధనలు ప్రకారం జరగాలన్నారు. నామినేషన్ అభ్యర్థులకు ఉపయోగపడేలా నమూనా ఫాం అందుబాటులో ఉంచాలని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. డిక్లరేషన్, స్క్రూటీ, విత్ డ్రాల్, సింబల్ ప్రింటింగ్, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, తదితర అంశాల్లో దృష్టి సారించి ఫారం 7 ఫైనల్ సబ్మిషన్ అయిన తరువాత వెంటనే ప్రింటింగ్‌కు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ లకు లైటింగ్ సదుపాయాలు ఉండేలా చూడాలని, పోలింగ్ స్టేషన్ వద్ద, కౌంటింగ్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తదుపరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మాట్లాడుతూ నామినేషన్ సందర్భంలో సీరియల్ నెంబర్, సమయం, అభ్యర్థి సంతకం, పరిశీలించాలని అభ్యర్థి ఎన్ని సెట్లు నామినేషన్ వేసిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, మాట్లాడుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల విధులు వారు అనుసరించవలసిన నియమాలు గురించి సవివరంగా వివరించారు. అక్షరమాలను ఉపయోగించి బ్యాలెట్ నమూనాను తయారు చేయాలని సూచించారు.

# దుర్గమ్మకి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టువస్త్రాలు

**శ్రీ మహాలక్ష్మి దేవిగా కనకదుర్గమ్మ అభయప్రదానం**



**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కనకదుర్గమ్మవారికి శనివారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి పట్టువస్త్రాలను అందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలు జాస్తి సాంబశివరావు, నన్నపనేని సదాశివరావు, సూపరిమెంట్ సూర్యనారాయణ టిటిడి సిబ్బంది సారెను అమ్మవారికి సమర్పించిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీస్సులు అందజేశారు. దుర్గమ్మవారి ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను వారికి అందజేశారు.

**శ్రీమహాలక్ష్మీ దేవీగా దుర్గమ్మవారు:** సకల సంపదలతో పాటు అష్టసిద్దులు, ఆధ్యాత్మిక జ్ఞానసంపదలనొసగే శ్రీమహాలక్ష్మిదేవిగా బెజవాడ కనకదుర్గమ్మవారు శనివారం భక్తులను అనుగ్రహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఏడో రోజైన శనివారం అష్టైశ్వర్య ప్రదాయిని మహాలక్ష్మి దేవిని ఐశ్వర్యం, ధాన్యసంపద, సౌభాగ్యం, శుభఫలితాలు అనుగ్రహించమంటూ భక్తులు వేడుకున్నారు. శనివారం సాయంత్రం 7గంటల వరకు 92,631మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

**దుర్గమ్మ వారికి శ్రీకనకమహాలక్ష్మి దేవి సారె**
దసరా ఉత్సవాల్లో శనివారం విశాఖపట్నం శ్రీ కనకమహాలక్ష్మిదేవి ఆలయం నుండి బెజవాడ దుర్గమ్మవారికి సారెను కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కందుల నాగరాజు ఈఓ కె శోభారాణి, పాలకమండలి సభ్యులు సమర్పించారు. వారికి మంగళవాయిద్యాలు, వేదమంత్రపఠనాలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను దేవస్థాన అధికారులు అందజేశారు.

**దుర్గమ్మ వారికి పెనుగంచిప్రోలు నుండి సారె:** బెజవాడ దుర్గమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాల్లో శనివారం పెనుగంచిప్రోలు దేవస్థానం ఆలయ అధికారులు పాలకమండలి సారెను సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు పెనుగంచిప్రోలు దేవస్థానం అధికారులకు పాలకమండలి సభ్యులకు స్వాగతం పలికారు. అమ్మ వారికి సారె సమర్పించిన అనంతరం వేద పండితులు పెనుగంచిప్రోలు దేవస్థానం అధికారులకు పాలకమండలి వారికి వేద ఆశీస్సులు, శ్రీఅమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు.

**క్యూలైన్లో భక్తులకు పాలు పంపిణీ:**
దసరా ఉత్సవాలలో క్యూ లైన్ లో వచ్చే భక్తులకు పాలు పంపిణీ చేస్తున్నారు. క్యూ లైన్ లో వచ్చే భక్తులందరికీ హెల్పింగ్ హాండ్స్ ద్వారా అమ్మవారి దేవస్థానం ప్రత్యేకంగా పాలు పంపిణీ చేసే చర్యలు చేపట్టింది.

**ఇంద్రకీలాద్రిపై భవానీల రాకతో పెరిగిన రద్దీ:** దుర్గమ్మవారి దర్శనానికి భవానీ మాల ధారులు రావడం ప్రారంభమవ్వడంతో రద్దీ పెరిగింది. శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులతోపాటు భవానీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం వివిధ శాఖల సేవలను సమన్వయం చేసుకుంటూ భక్తులకు విశేషసేవలందించారు.

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో పరిఢవిల్లిన సాంస్కృతిక శోభ :** దుర్గమ్మవారిని దర్శించుకోడానికి వచ్చిన భక్తులకు శనివారం కళావేదిక పై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంగీత , నృత్య కళాకారులు తమ ప్రదర్శనలతో, ఆధ్యాత్మిక శోభతో భక్తులను ఆకట్టుకునేలా చేశారు. అనేక రూపాలంకారాలతో జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్న తరుణంలో, కళాకారుల గానాలు, నృత్యాలు, భజన కీర్తనలు భక్తులను భక్తిభావంతో పరవశింప జేశారు. తిరుపతికి చెందిన భరత నాట్య కళాకారిణి హరిప్రియ నృత్యాభినయం భక్తులను, ప్రేక్షకులను, విశేషంగా ఆకర్షించింది. ఉమా మహేశ్వరి", శైలసుతే శివసహితే", పరిపాహి శ్రీ చాముండేశ్వరి దేవి" వంటి భక్తిరస ప్రధానమైన కీర్తనలకు భావ యుక్తమైన అభినయాన్ని జోడించి, భరత నాట్యం లోని నృత్య, అభినయ విశిష్టతలను కుమారి హరిప్రియ చక్కగా ఆవిష్కరించారు. కళాకారులను ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలతో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందించి సత్కరించారు.

**నగరోత్సవంలో భక్తులకు ఆదిదంపతుల అనుగ్రహం :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సప్తమ ఘట్టానికి చేరుకున్న వేళ, ఇంద్రకీలాద్రి పురవీధులు సాక్షాత్తు కైలాసవైకుంఠాలను తలపించాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శనివారం సాయంత్రం నిర్వహించిన ఆదిదంపతుల నగర రథయాత్ర అశేష భక్తజన హర్షాతిరేకాల మధ్య కన్నులపండువగా సాగింది. ఒకవైపు కొండపై అమ్మవారు సర్వ సంపదల నిలయమైన శ్రీ మహాలక్ష్మి దేవిగా సర్వాభరణ భూషితురాలై దర్శనమిస్తుండగా, సూర్యాస్తమయ ప్రదోషవేళ కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి వారి సన్నిధిలో అర్చకులు ఉత్సవ విగ్రహాలకు పూర్ణాహుతి తరహా వైభవంతో విశేష నివేదనలు, పంచహారతులు సమర్పించారు. మహిళల కోలాట బృందాల అడుగుల సవ్వడి రథం ముంగిట ప్రత్యేక శోభను సంతరించుకుంది. వేద పండితులు స్వస్తివాచకాలు పలుకగా, అర్చక బృందం విశేష చతుర్వేద హారతులు సమర్పించారు.

**- దుర్గమ్మవారి సేవలో విఐపిలు:**
దుర్గమ్మవారిని శనివారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎడవల్లి లక్ష్మణరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, సినీ ప్రముఖులు అల్లరి నరేష్, సుబ్బరాజు, రష్మిక మండన్న, విజయ్‌దేవరకొండ దర్శించుకున్నారు.

# తిరుపతిలో దసరా బొమ్మల కొలువు



**తిరుపతి, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో పరిపాటిగా ఓ కుటుంబం దసరా బొమ్మలకొలువు నిర్వహిస్తుంది. నగరంలోని బండ్ల వీదిలో తిప్పారెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన దసరా బొమ్మల కొలువు అబిమానులను, నగరవాసులను ఆకట్టుకుంది. మునస్వామి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధనలక్షి మ్మ, విశ్రాంత ఎఇఇ కోమలమ్మ, శిరీష, సుశీల మ్మ, తదితరులు గత 60 సంవత్సరాలుగా భాగవతంలోని ఘట్టాలు తెలియపరుస్తూ బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నారు. దసరా సంబరాలలో ముఖ్యంగా ఏర్పాటు చేసే బొమ్మల కొలువు ఒక సమాచార దృశ్య వేదిక. ఇది గతంలో నాటికలు, సినిమాలకు పూర్వం ఇదే ప్రముఖ పాత్ర పోషించింది. రకరకాల అంశం లపై వివిధ బొమ్మలతో రూపక ఘట్టంలను చూపించే ఆలోచింప జేసే ప్రక్రియే బొమ్మలకొలువు. నిర్వాహకులను రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు వాసుదేవ రెడ్డి, నటరాజిరెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, అభినందించారు.

# 20న మహోన్నత ఘట్టం 'చక్రస్నాన మహోత్సవం'



**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** సప్తగిరుల్లో వెలసిన శ్రీనివాసుడికి జరుగుతున్న తొమ్మిదిరోజుల నవరాత్రి బ్రహ్మోత్సవాల వైభవం మంగళవారం ఉదయంతో ముగింపునకు చేరుకోనుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా రేపు రాత్రి అశ్వవాహనం కాగా, చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం శాస్త్రోక్తంగా జరుగుతుంది. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని వున్న పుష్కరిణిలో జరుగుతుంది. మంగళవారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో ఆచరింపబడే అవభృథస్నానమే చక్రస్నానమహోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు మలయప్ప స్వామికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్ర సుగంధ ద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. చక్రస్నాన సమయంలో భకులు, అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం చేస్తారు. భక్తులు రోజంతా పవిత్ర పుణ్య స్నానం ఆచరించేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేపట్టారు.

# కన్నబిడ్డను హతమార్చిన తల్లి

**గుంటూరు ఈస్ట్‌క్రైమ్,అక్టోబర్17,ప్రభాతవార్త, :** సభ్య సమాజం తలదాచుకునే విధంగా పైశాచికత్వంతో మానవత్వం మర్చిపోయి కన్న కూతురిని హతమార్చింది ఓ కసాయి తల్లి. ఈ ఘటన ఆరెండల్ పేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శారదా కాలనికి చెందిన బచ్చు సాయి, నాగలక్షి మ్మ ఇరువురు దంపతులు. వీరికి రెండున్నర సంవత్సరాల పాప ఇషిక ఉంది. సాయి బట్టలు దుకాణం లో పని చేస్తుంటాడు. సాయి మరొక యువతి తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం లో తరచు భార్యాభర్తలు గొడవలు పడుతూ ఉండేవారు. తదుపరి నాగలక్షి మ్మ కూడా మరో యువకుడు సుభాష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. సుభాష్, నాగలక్షి మ్మలకు పసిపాప ఇషిక అడ్డుగా ఉందని భావించారు. నాగలక్షి మ్మ కన్నకుతురు ఇషిక ను రోజు నోటితో కొరుకుతూ చిత్రహింసలు పెట్టేది. తర్వాత చేతులతో కొడుతూ, కాళ్లతో తంతు ఉండేది. శనివారం రోజున ఇషిక చెవుల పై బలంగా కొట్టింది. ఇషిక అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇషిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఆరెండల్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని నాగలక్షి మ్మని, సుభాష్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఇషిక మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

# గుత్తిలో పోలీసుల నియంతృత్వ పోకడలు

**● జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకే తమ విధులు అంటున్న పోలీసులు ● ఎన్నికల అధికారి ఒప్పుకుంటే మీడియాకు అనుమతిస్తాం అంటున్న జిల్లా ఎస్‌పి**

**గుత్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నడూ లేని రీతిన పోలీసులు నియంతృత్వంతో వ్యవహరిస్తున్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద మీడియాను అడ్డుకుంటున్నారు. అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించేందుకై విలేకరులు వెళ్ళగా బారికేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మీడియాను నామినేషన్ల కేంద్రం నుండి 100 మీటర్ల లోపు అనుమతించే ప్రసక్తి లేదని విధి నిర్వహణలో ఉన్న సిఐ మహానంది, స్థానిక అర్బన్ సిఐ ధరణికిషోర్ స్పష్టం చేశారు. అయితే జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డు పొందిన జర్నలిస్టులు, సహాయ ఎన్నికల అధికారిగా స్థానిక మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన గుర్తింపు కార్డులు ఉన్నప్పటికీ, తమకు ఎందుకు అనుమతి లేదంటూ పోలీసులతో వాగ్వివాదంకు దిగారు. అయితే ఎటువంటి పరిస్థితుల్లోనూ మీడియాను అనుమతించే ప్రసక్తి లేదని అధికారులు స్పష్టం చేశారు. నామినేషన్ల కేంద్రంలో ఏమి జరుగుతుంది. అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతుంది అన్న విషయంపై మీడియాకు స్పష్టత రాకుండా అధికారులు వ్యవహరిస్తున్నట్లు మీడియా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని జిల్లా ఎస్‌పి జగదీష్ దృష్టికి తీసుకువెళ్లగా నామినేషన్ కేంద్రంలో వీడియో గ్రాఫర్‌ను ఏర్పాటు చేశామని, సంబంధిత అధికారుల ద్వారా వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎన్నికల అధికారి సమ్మతిస్తే, గుర్తింపు కార్డు పొందిన విలేకరులు నామినేషన్ కేంద్రంలోకి వెళ్ళవచ్చునని ఎస్‌పి వివరించారు. సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ సురేంద్రను అనుమతి కోరగా ఆయన నిరాకరించారు. దీంతో మీడియా ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. తమకు ఎన్నికల పర్యవేక్షణ నిమిత్తం గుర్తింపు కార్డులు మున్సిపల్ అధికారులు ఎందుకు పంపిణీ చేశారు అని ప్రశ్నిస్తున్నారు. ఎన్నడు లేని విధంగా మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం మీడియా పట్ల నియంతృత్వ ధోరణితో, ఆంక్షలు విధించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గుర్తింపు కార్డులు ఉన్న విలేకరులకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణలో భాగస్వాములయ్యేందుకు అనుమతించాలని మీడియా ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతా చర్యలు

**● సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ● ఎన్నికల ఫిర్యాదుల కోసం ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్‌లుసమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ● జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 14న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లు, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు, ముందస్తు నివారణ చర్యలు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా పోలీసు సిబ్బందితో పాటు అదనపు బలగాలను కూడా వినియోగిస్తూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు**

1. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో 17 లొకేషన్లలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 4 హైపర్ సెన్సిటివ్, 6 సెన్సిటివ్ ప్రాంతాలుగా గుర్తించినట్లు ఎస్పీ గారు తెలిపారు. అలాగే పలాస మున్సిపాలిటీ పరిధిలో 28 లొకేషన్లలో 67 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 5 హైపర్ సెన్సిటివ్, 6 సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.
2. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 542 సెగ్మెంట్స్‌లో, 1214 పోలింగ్ లొకేషన్లలో 2004 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో 153 హైపర్ సెన్సిటివ్, 218 సెన్సిటివ్ ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది.
3. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 910 గ్రామ పంచాయతిలలో 8630 వార్డ్ లలో 1214 పోలింగ్ లొకేషన్‌లలో 8766 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 141 హైపర్ సెన్సిటివ్, 236 సెన్సిటివ్ ప్రాంతాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాల మోహరింపు, నిరంతర నిఘా, ముందస్తు భద్రతా చర్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**సమస్యాత్మక వ్యక్తులపై నిఘా - ముందస్తు చర్యలు :** ఎన్నికల సమయంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో ఉన్న 2299 చెడు నడకగల వ్యక్తులపై హిస్టరీ షీట్లు ఉన్నాయని, వీటిలో 756 రౌడీ షీట్లు ఉన్న వ్యక్తులపై నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే / గొడవలు పెట్టేవారు / శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 2,253 వ్యక్తలపై బైండోవర్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల జరుగుతున్న సందర్భంగా పీఐటీ, ఎన్‌డీపీఎస్ చట్టం క్రింద ఇప్పటికే 15 మందిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల జరుగుతున్న సందర్భంగా 763 వ్యక్తులపై పెండింగ్ లో ఉన్న ఎన్‌బిడబ్ల్యులను అమలు చేయడమైనదని తెలిపారు. ఎన్నికల జరుగుతున్న సందర్భంగా జిల్లాలో ఉన్న 206 గన్ లైసెన్స్ క్రింద ఉన్న 211 గన్స్ లలో బ్యాంక్లు మరియు ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్ (సంస్థ) తప్ప ఇతర గన్స్ అన్నిటినీ డిపోజిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణా, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతం :**
ఇప్పటివరకు నామినేషన్ల ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు పోలీసు యంత్రాంగానికి సహకరించాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని ఎస్పీ తెలిపారు.

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు :** ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు వార్తలు, సమాచారాన్ని ప్రచారం చేసే ముందు వాటి వాస్తవాలను నిర్ధారించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. నిర్ధారణ కాని సమాచారాన్ని, అసత్య వార్తలను ప్రచారం చేస్తూ ప్రజల్లో అనవసర భయాందోళనలు లేదా ఉద్రిక్తతలు సృష్టించవద్దని కోరారు.

**ఎన్నికల ఫిర్యాదుల కోసం ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్‌లు :** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు చేపట్టేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమాచారాన్ని కింది నంబర్లకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్: 6309990933 జిల్లా పోలీసు ఎన్నికల సెల్: 6309990923, శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయం: 6309990804 కాశీబుగ్గ డీఎస్పీ కార్యాలయం: 6309990805 టెక్కలి డీఎస్పీ కార్యాలయం: 6309990811 శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్‌డివిజన్లలోని డీఎస్పీ కార్యాలయాల్లోనూ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## తుదిశ్వాస విడిచిన మాజీ ఎంపి బుచ్చిబాబు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,అక్టోబరు 17, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ ఏ జేవిబీ మహేశ్వర రావు (అయితాబత్తుల బుచ్చిబాబు) (75) శనివారం తుది శ్వాస విడిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగాను ఒకసారి ఎంపీగాను పనిచేసి తెలుగుదేశం పార్టీలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకి అత్యంత ప్రీతిపాత్రుడుగా విశ్వాసనీయుడిగా మెలాగారు. భార్య, ఇరువురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. తాను ఎదిగిన తెలుగుదేశం పార్టీని బుచ్చి బాబు ఎంతో గొప్పగా ప్రేమించే వారు. 1983, 96లో అల్లవరం ఎంఎల్‌ఏగాను, 1994లో అమలాపురం ఎంపీగా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయన 1984 నుంచి 1989 వంకు అమలాపురం ఎంపీగా సేవలందించారు. అమలాపురం నియోజకవర్గం గోపవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీ అయితాబత్తుల జోగేశ్వర వెంకట బుచ్చి మహేశ్వరరావు (ఏ.జె.వి.బి. మహేశ్వరరావు)కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో కన్ను మూశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, స్థానికులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి స్వగ్రామ మైన గోపవరానికి తీసుకువస్తున్నారు. బుచ్చి మహేశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో ప్రజాప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై ఐదు నగరాల్లో ఇడి దాడులు

**● పెద్ద సంఖ్యలో మ్యూల్ ఖాతాల జప్తు ● ఎడ్సమ్ ఫిన్‌టెక్ ఎండి రాంయూ రాంధాని అరెస్టు**

**హైదరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** దేశంలో ఆన్‌లైన్ గేమింగ్‌ను నిర్వహిస్తున్న పలు సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు హైదరాబాద్ సహా ఐదు నగరాలలో వరుసగా దాడులు నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుంచి మొదలైన దాడులు శనివారం వరకు కొనసాగాయి. హైదరాబాద్, ముంబాయి, పూణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుబాయ్ కేంద్రంగా ఆన్‌లైన్ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు ఇడి అధికారులు గుర్తించారు. దీంతో పాటు ఇక్కడ కొల్లగొట్టిన డబ్బులను షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా విదేశాలకు తరలిస్తున్నట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా నగదు తరలింపుకువ వాడిన మ్యూల్ ఖాతాలను పెద్ద సంఖ్యలో జప్తు చేశారు. ఈ సందర్భంగా కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు శనివారం నాడు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద, ఈ కేసుతో సంబంధం వున్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు ఈడీ పేర్కొంది. ఆల్ ప్యానెల్ ఎక్స్ంజి ఎంజిఎం91 అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్ ఫాం ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని ఆనక బిచాణా ఎత్తేసినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో భాగంగా పూణె, ముంబాయి, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన ఈడీ అధికారులు, ఎడ్సమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూరా ధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పూణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు ఈడీ విచారణలో తేలింది. రాంధాని సంస్థ ఐపైసా అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దానిని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

# ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు

**ఐదుగురు మృతి.. ఆరుగురికి గాయాలు**

**భరూచ్, అక్టోబరు 17:** గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వాగ్రా తాలూకాలోని సైఖా గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (జీఐడీసీ) పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సింజీల్ ఫార్మాకెమ్ ఔషధ తయారీ పరిశ్రమలో హైడ్రోజనేషన్ ప్రక్రియ జరుగుతుండగా 15 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ పేలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు మృతి చెందగా, మరో ఆరుగురు గాయపడ్డారు. ప్రమాదం అనంతరం మిథిలీన్ డైక్లోరైడ్ వాయువు లీకైనట్లు సమాచారం. రియాక్టర్ పేలుడు తీవ్రతకు పరిశ్రమలోని యంత్రాల భాగాలు, లోహపు రేకులు చెల్లాచెదురుగా పడిపోయాయి. కొన్ని శకలాలు పరిశ్రమ ప్రాంగణం దాటి బయటకు ఎగిరిపడ్డాయని సమాచారం. అనంతరం వెలువడిన వాయువు, దుమ్ము కారణంగా ఆ ప్రాంతమంతా పొగమంచులా మారింది. అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇతరులు కళ్లలో తీవ్రమంటతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం భరూచ్, వడోదరలోని ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను భరూచ్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, జిల్లా అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గుజరాత్ కాలుష్య నియంత్రణ మండలి, పారిశ్రామిక భద్రత, ఆరోగ్య శాఖ అధికారులు ఘటనపై విచారణ ప్రారంభించారు. హైడ్రోజనేషన్ ప్రక్రియ జరుగుతున్న సమయంలోనే పేలుడు సంభవించినట్లు భరూచ్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ మనీషా మనానీ తెలిపారు.

# పూలను దేవతగా పూజించే బతుకమ్మ పండుగ

ప్రపంచ వ్యాప్తంగా ఒక్కో ప్రదేశంలో ఒక్కో విశిష్టత సంతరించుకొని ఉంటుంది. ముఖ్యంగా సంస్కృతి, సంప్రదాయాలలో భారతదేశం పేరెన్నికగలది. విభిన్న మతాలు ఉన్నప్పటికీ మేటికవే తమ సంస్కృతిని, సంప్రదాయాలలో భారతదేశం పేరెన్నికగలది. విభిన్న మతాలు ఉన్నప్పటికీ వెటికవే తమసంస్కతిని, సంప్రదాయాల్ని కాపాడుకుంటూ వస్తున్నవి. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలో అన్ని రకాల తెలుగువారి పండుగలలో ఘనంగా ప్రకృతి సహవాసంతో జరుపుకునే పండుగగా బతుకమ్మ పండుగ పేరెన్నికగన్నది.

సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే ఇది 'సద్దుల బతుకమ్మ' దద్యోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీ, నువ్వులు,కొబ్బరి పుట్నాలను పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యపిండితోగాని సజ్జపిండివతోగాని రొట్టెలుకాలుస్తారు. వేడివేడి రొట్టెలకుపంచదార లేదా బెల్లం కలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేస్తారు. వీటిని మలిజముద్దలు అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.



తెలంగాణ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఆటపాటల పండుగ బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా వెలుగొందే బతుకమ్మ పండుగ వేడుకలు ఆశ్వయుజ మహాలయ అమావాస్యంతో 'ఎంగిలి పూల రకరకాల పూలతో గమ్మడి పువ్వులు, తంగేడు, బీర, గన్నేరు, గునుగు, బంతి వంటి పువ్వులతో బతుకమ్మను పేర్చి పైన పసుపు ముద్దతో గౌరమ్మను ఉంచి కుంకుమ పెట్టి పూజిస్తారు. పెళ్ళికాని అమ్మాయిలు అయితే మంచి భర్త రావాలని, పెళ్ళైన స్త్రీలు నిండు నూరేళ్ల తన భర్త ఆయురారోగ్యాలతో బాగుండాలని బతుకమ్మని పూజించడం ఈ పండుగ ప్రత్యేకత తొమ్మిది రోజులపాటు బతుకమ్మను రకరకాల పేర్లతో పూజించడం విశేషం. మొదటిరోజు ఎంగిలిపువ్వుల బతుకమ్మ, రెండోరోజు అటుకుల బతుకమ్మ. మూడువరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు నానబియ్య బతుకమ్మ, ఏదోరోజు అట్ల బతుకమ్మ ఆరోరోజు అలిగిన బతుకమ్మ ఏడోరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదోరోజు వెన్నుముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజుల పాటు రకరకాల పూలతో, ప్రసాదాలతో పూలపండుగ చేసుకోవడం. తెలంగాణలోని సంస్కృతిలో ఒక ప్రత్యేకత అనే చెప్పవచ్చును. పూజాది కార్యక్రమాలు అయ్యాక బతుకమ్మలను చెరువులు, నదులలో నిమజ్జనం చేస్తారు. ప్రకృతికి, మనిషికి మధ్య అవినాభావ సంబంధం ఉంది అనడానికి బతుకమ్మ పూలపండుగే సాక్ష్యం. బతుకమ్మల పండుగకోసం సేకరించే పూలతో చేసిన బతుకమ్మను చెరువులు, నదులలో నిమజ్జనం చేయడం వలన కొత్తనీరు శుద్ధతను సంతరించుకొంటుంది. రోగకారక క్రిములు వంటివి కూడా నశిస్తాయి. అంతేకాకుండా ఈ తొమ్మిది రోజులపండుగ సందర్భంగా తయారుచేసే ప్రసాదాలు అన్నీ కూడా శారీరక ఆరోగ్యానిచ్చే వరప్రదాయినిగానే చెప్పవచ్చును. బతుకమ్మ పండుగ పూలపండుగగా ప్రకృతితో మమేకమైన పండుగగా ప్రత్యేకత ఉన్నప్పటికీ పాటల పండుగ అని కూడా ప్రత్యేకంగా చెప్పవచ్చు. బతుకమ్మ పండుగకు స్త్రీలు అనేక రకాల పాటలు పాడుతారు. ఒక స్త్రీ పాట పాడగా మిగతా వాళ్ళంతా ఆ పాటకి వంతపాడుతారు. ఉయ్యాల, కోలో, వలలో, కోయిలా, తమ్మెద, రామచిలుకా ఓ రాచగుమ్మడి, చెలియా మొదలైన వంత పదాలు పాడి, ఆ పాటను రక్తి కట్టిస్తారు. చప్పట్ల లేదా కోలోటంతో స్త్రీలు సామూహిక స్వరాలతో



వినసొంపుగా ఉంటుంది. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ-ఏమేమి కాయొప్పన్నే గౌరమ్మ గుమ్మడి పువ్వొప్పునే గౌరమ్మ-గుమ్మాడి కాయొప్పనే గౌరమ్మ గుమ్మాడి చెట్టుకింద గౌరమ్మా - ఆట సిలకాలార గౌరమ్మ అంటూ.. పూల ప్రాధాన్యతను తెలిపే బతుకమ్మపాటు శ్రీగౌరి నీపూజ ఉయ్యాలో-చేయబూనితినమ్మా ఉయ్యాలో కాపాడు మమ్ములా ఉయ్యాలో-కైలాసరాణివి ఉయ్యాలో శ్రీలలితవు నీవు ఉయ్యాలో-సరిలనిచ్చే తల్లినీ ఉయ్యాలో చదువుల నిత్తుమా ఉయ్యాలో - శ్రీ సరస్వతివి నీవు ఉయ్యాలో అంటూ బతుకమ్మను పార్వతీదేవిగా భావిస్తూ స్త్రీలు పాడే పాటలు బతుకమ్మ పండుగ విశిష్టతను ఇనుమడించేలా పాడడం విశేషం. ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములయె సందమామ రెండేసి పువ్వేసి సందమామ రెండు జాములయె సందమామ మూడేసి పువ్వేసి సందమామ మూడు జాములయె సందమామా అంటూ బతుకమ్మల చుట్టు తిరుగుతూ పాడడం వలన పండగ వైశిష్ట్యాన్ని మరింతగా ఇనుమడింపచేస్తుంది.

రామా రామా రామా ఉయ్యాలో
శ్రీరామరామ ఉయ్యాలో
శ్రీలక్ష్మిదేవియు ఉయ్యాలో
సృష్టిబతుకమ్మయె ఉయ్యాలో
భరతుని దేశమున ఉయ్యాలో
ధర్మాంగుడనురాజు ఉయ్యాలో
ఆరాజు భార్యయూ ఉయ్యాలో,
అతివ సత్యవతి ఉయ్యాలో
నూరు నోములనోచి ఉయ్యాలో
నూరుమందిని కనియె ఉయ్యాలో

అంటూ ప్రకృతిలోని పూలతో గౌరిదేవిని నిత్యం పూజించడం వలన మానవాళి బంగారు భవిష్యత్తును ఎటువంటి ఆపద రాకుండా నిండునూరేళ్ళు పచ్చని పంటలతో, ప్రకృతితో, బతుకు పండుగలా. సాగాలని గౌరీమాతను పూజిస్తూ పాటలు పాడుతారు. అంతేకాకుండా తెలంగాణలోని బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపే మరొక బతుకమ్మ పాటను పరికించి చూస్తే.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో తంగేడు గునుగులో ఉయ్యాలో తరలివచ్చేను ఉయ్యాలో గౌరమ్మ రూపానివే ఉయ్యాలో బంగారు తేజానివే ఉయ్యాలో బీర ఆకులతోటి ఉయ్యాలో పూలపందిరివోలె ఉయ్యాలో ఎత్తయిన బతుకమ్మ ఉయ్యాలో అంటూ సాగే ఈ పాట బతుకమ్మ పండుగను, ప్రాధాన్యతను ఇనుమడించేలా చేసింది. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా చేస్తారు. బతుకమ్మలు భారీఎత్తున పేర్చి చెరువుగట్టున కుటుంబాలతో సహా చేరుకుని గౌరీదేవికి, బతుకమ్మలకు పూజలు చేసి నైవేద్యాలను సమర్పించి ఆడిపాడి నిమజ్జనం చేస్తారు. బతుమ్మకల నిమజ్జనం అనంతరం 'పోయిరావమ్మ బతుకమ్మ, వచ్చే ఏడాది మరల రావమ్మా' అంటూ పాడుతూ ఇళ్లకు చేరతారు. ఎంతోగొప్ప చరిత్రను, ఘనత ను కలిగిన భారతదేశం తరతరాలకు ఆస్తులను వారసత్వంగా ఇవ్వకుండా సంస్కృతి, సంప్రదాయాలను వారసత్వ సంపదగా ఇవ్వడం గొప్ప విషయం. తీరాలు మారినా సంస్కృతి, ఆచారాలు వన్నె తగ్గవన్నది సత్యం. ఆధునిక యుగంలో కూడా బతుకమ్మ పండుగను పల్లెపల్లెలోనే కాకుండా పట్టణాల్లో కూడా వీధివీధుల్లో పెద్దఎత్తున జరుపుకోవడం విశేషం. అంతేకాకుండా ప్రవాస భారతీయులు కూడా మాతృదేశాన్ని వదిలి వృత్తిరీత్యా వెళ్ళినా అక్కడ కూడా బతుకమ్మ పండుగ సంబురాలు చేసుకోవడం ఎంతో గొప్పవిషయం.

- కె. లక్ష్మీ

## విజయవాడ కనక దుర్గ నేటి అలంకరణ

## శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ



**అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ !**
**చాలా పెద్దమ్మ సురారులమ్మ కడుపారడి బుచ్చినయమ్మ !!**
**తన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ !**
**దుర్గ మాయమ్మ కృపాబ్ధి నిచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్ !!**

దుర్గమ్మ ఈ అవతారములోనే దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గ రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి దుర్గతులను దూరం చేసి మోక్షాని న్ని ప్రసాదిస్తుంది. కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. వేదవిధులు కీర్తించే దుర్గమ్మ నామ స్మరణతోనే సకల గ్రహ బాధలు తొలగి పోతాయి. ఆరాధకులకు శీఘ్ర అనుగ్రహకారిణి దుర్గాదేవి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**వస్త్రం :** ఎరుపు వస్త్రం, ఎరుపు అక్షతలు,

**పుష్పాలు :** ఎర్రని పుష్పాలు

నివేదన : అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి.

మంత్రం : "ఓం దుం దుర్గాయైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు, దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

- భట్టిప్రోలు నటరాజకుమార్

## మెరిసే సీతమ్మ పువ్వులు



పూలు మన సంస్కృతిలో ఓ భాగం. అవి లేనిదే ఏ పూజ, పండగా పూరన్తి కాదు. అందులోనూ బతుకమ్మ అంటేనే పూల సంబరం. దీన్ని పేరేనచందుకు వాడే పూలలో సీతమ్మ జడ గంటలు ముందు వరుసలో ఉంటాయి. వీటికే కోడిజుట్టు పువ్వులు, సీతమ్మ జడ బంతులు, ముఖమల్ పువ్వులు, మహారాణీ పువ్వులు..అనే చాల పేర్లు ఉన్నాయి. ఆంగ్లంలో సెలోసియా అని పిలిచే ఈ మొక్క ప్రతి కొమ్మకూ సన్నాయి ఆకృతిలో పూలు వికసిస్తాయి. వర్షాకాలంలో మొదలైన ఈ పూల సందడి..చలికాలం దాటేవరకూ ఉంటుంది. ఇక, సూర్య కాంతి వీటిపై ప్రసరించినప్పుడు ఈ పూలు మెరిసిపోతూ ఆకట్టుకకుంటాయి. వీటిల్లో ఎక్కువగా రాణీరంగు పుష్పాలే ఎక్కువగా కనిపించినా ఎరుపు, పసుపు, ఉదా.. వంటి మరెన్నో వర్ణాల్లోనూ దొరుకుతున్నాయి. సెలోసియా మొక్కను పాశ్చాత్య దేశాల్లో ఎండబెట్టి పూల అలంకరణల్లో వాడతారు. సంప్రదాయ ఆయుర్వే వైద్యంలో రక్తసావ సమస్య లకు, గ్యాస్ సంబంధిత ఇన్ఫెక్షన్ల నివారణకు, అతిసారం, తలనొప్పి చికిత్సల్లోనూ వాడతారు.

## వెండి, బంగారు బతుకమ్మ





తెలంగాణ ఆడబిడ్డల ఆనందంగా జరుపుకొనే పూల పండగ బతుకమ్మ. పూలన్నీ వరుసలో పేర్చి పైన గౌరమ్మను ప్రతిష్ఠించి ఆరాధిస్తారు. మారిన పరిస్థితుల వల్ల అన్ని సార్లూ, అన్ని రకాల పూలూ అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా దూరంగా నగరాల్లో, విదేశాల్లో బతుకమ్మ చేసుకునే వారికి పూలు దొరక్కపోవచ్చు. ఇలాంటివారికోసమే వెండి, బంగారు బతుకమ్మలు, తాజాగా దొరికిన పూలనే అందంగా అమర్చుకునే వీలుతో డిజైన్ చేసిన వెండి బతుకమ్మలు, తాజాగా దొరికన పూలనే అందంగా అమర్చు కునే వీలుతో మరికొన్ని రకాలూ వచ్చేశాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే కొత్తకోడళ్లకు ఇచ్చే బతుకమ్మ వాయనంలో కాగితపు బతుకమ్మలకు బదులుగా ఈ వెండి బతుకమ్మల్ని చేరుస్తున్నారు. వీటికే పసిడి, ఎండి లోహాలతో చేసిన పువ్వులూ, రాళ్లూ, నవరతానసలు. వంటి హంగులను చేర్చికళ్లు తిప్పుకొనివ్వకుండా చేస్తున్నారు.

తెర

## గర్వపడే సినిమా 'రణబాలి': విజయ్ దేవరకొండ



'రణబాలి' గర్వపడే సినిమాగా మిగిలిపోతుంది ప్రెస్ మీట్ లో హీరో విజయ్ దేవరకొండ అన్నారు. కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ నేను ఈ సినిమాకు కో ప్రొడ్యూసర్గా కంటే రశ్మిక, విజయ్‌కు అభిమానిని. ఈ సినిమా చూస్తున్న ప్పుడు ఒక ఫ్యాన్‌గా గర్వపడ్డాను. విజయ్, రశ్మిక అభిమానులు అందరికీ అదే ఫీల్ కలిగి ఉంటుంది. మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ మాట్లాడుతూ మా సినిమాకు మార్నింగ్ టు మ్యాట్నీ ఇప్పుడు ఫస్ట్ షో..ప్రతి షో కు ప్రేక్షకుల ఆదరణ పెరుగుతోంది. జిల్లాల నుంచి కూడా మంచి ఫీడ్ బ్యాక్ ఉంది. ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాకు బాగా కనెక్ట్ అవుతున్నారు. ప్రొడ్యూసర్ రవిశంకర్ మాట్లాడుతూ మేము ఈవెంట్స్‌లో చెప్పినట్లు రశ్మిక, విజయ్ గారి ఎపిసోడ్స్ అన్నింటికీ సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. వారి సీన్స్ రియలెస్టిక్ ఫీల్‌తో ఆథెంటిక్ గా ఉన్నాయని ప్రశంసలు వస్తున్నాయి. ప్రొడ్యూసర్ నవీన్ యెర్నేని మాట్లాడుతూ యూఎస్ నుంచి మంచి టాక్ విన్నాం. అలాగే ఏపీ, తెలంగాణలోని అన్ని ఏరియాల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. నేను థియేటర్స్ కు వెళ్లి అక్కడ ఆడియెన్స్ నుంచి వస్తున్న స్పందన చూసి హ్యాపీగా ఫీలయ్యాను. డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ మాట్లాడుతూ మేము సినిమా తీసిన ఉద్దేశాన్ని అర్థం చేసుకుని ఆదరిస్తున్న రెండుతెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు థ్యాంక్స్.మార్నింగ్ సోషల్ మీడియాలో ఏవేవో వచ్చాయి గానీ తెలుగు మీడియా సినిమా చూసినప్పటి నుంచి మంచి పాజిటివ్ టాక్ వింటూ వచ్చాం. ఫస్టాఫ్ నుంచే రణబాలి బ్లాక్ బస్టర్ అనే రివ్యూ మీ దగ్గర నుంచి రావడం సంతోషంగా ఉంది.

## 'జైలర్ 2' ప్రభంజనంపై సంతోషం: సూర్యదేవర నాగవంశీ



'జైలర్ 2' ప్రభంజనంపై సంతోషం: సూర్యదేవర నాగవంశీ సూపర్ స్టార్ రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో రూపొందిన 'జైలర్ 2' చిత్రం 2023లో విడుదలై ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్‌గా 'జైలర్ 2' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులను ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ సొంతం చేసుకున్నారు. 'జైలర్ 2'సూర్యదేవర నాగవంశీ మాట్లా డుతూ.. "మేము నిర్మించిన సినిమా అయినా, పంపిణీ చేసిన సినిమా అయినా డిస్ట్రిబ్యూటర్లకు కమిషన్ వస్తే చాలా సంతోషంగా ఉంటుంది. ఎందుకంటే ఈ మధ్య కాలంలో డిస్ట్రిబ్యూటర్లకు కమిషన్ రావడం అనేది అరుదైపోయింది. 'జైలర్ 2'విషయంలో మొదట అందరూ భారీ రేటు పెట్టి తీసుకున్నామని భయపడ్డారు. కానీ, అక్టోబర్ 15 సాయంత్రం షోల వసూళ్లు చూసిన తర్వాత ఖచ్చితంగా కమిషన్ వస్తుందని డిస్ట్రిబ్యూటర్లు చెప్పారు. రజనీకాంత్ గారిని, నెల్సన్ గారిని, అనిరుధ్ గారిని నమ్మి రిస్క్ చేశాము. దానికి ప్రతిఫలం దక్కుతుండటం చాలా చాలా సంతోషంగా ఉంది. 'జైలర్ 2' విషయంలో మీడియా ఇచ్చిన మద్దతుని మరచిపోలేము. మైత్రి శశి మాట్లాడుతూ.. "జైలర్ 2 భారీ వసూళ్లు సాధిస్తుందని ఆశిస్తున్నాము.

## 'ఇట్లు అర్జున' హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్: నాగార్జున



ప్రెస్ మీట్‌లో కింగ్ నాగార్జున మాట్లా డుతూ.. కొత్త టాలెంట్ అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ ద్వారా వై.వి.ఎస్. చౌదరితో ఒక సినిమా నిర్మించాను. దాంతో కొత్తవాళ్లతో సినిమాలు తీసే జర్నీ మొదలైంది. రాజ్ తరుణ్ 'ఉయ్యాల జంపాల' సినిమా సమయంలో అప్పటికి టీజర్లు, ట్రైలర్లు ఏమీ లేవు. సినిమా చూడమన్నారు. చూశాను. నాకు చాలా నచ్చింది. దాంతో ఆ సినిమాలో నేను భాగస్వామి అయ్యాను. ఆ సినిమా చాలా మంచి విజయం సాధించింది. 'ఇట్లు అర్జున' సినిమాకి మహేష్, అనీష్, వెంకీ వచ్చి గ్లింప్స్‌కు వాయిస్ ఓవర్ చెప్పమన్నారు. నాకు నచ్చడంతో వాయిస్ ఓవర్ చెప్పాను. నాకు అనీష్‌తో పరిచయం ఉంది. తన తొలి సినిమాకే మూగవాడి క్యారెక్టర్ చేయడం నిజంగా చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. హీరో అనీష్ మాట్లాడుతూ.. నాగార్జున మా సినిమాను ప్రజెంట్ చేయడం మాటల్లో చెప్పలేనంత ఆనందాన్ని ఇచ్చింది. మాకు చాలా గర్వంగా ఉంది. వెంకీ కుడుముల మాట్లాడుతూ.. ఒక మనిషి స్టార్ అవడం గొప్ప. ఆ లెగసీని కంటిన్యూ చేయడం ఇంకా గొప్ప. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ కొత్త వారిని పరిచయం చేసి వాళ్లకు లైఫ్ ఇవ్వడం అన్నిటికంటే గొప్ప విషయం. అలాంటి గొప్ప మనిషి నాగార్జున. నాగార్జున ఈ సినిమాలో భాగం కావడమే. థాంక్యూ.

## విజయ్ కార్తీక్ టీమ్‌ను అభినందించిన చిరంజీవి



బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి మరోసారి కలిసి చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనా లను నెలకొల్పుతోంది. టైటిల్ గ్లింప్స్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.ఈ చిత్రానికి విజయ్ కార్తీక్ డీవోపీ పని చేస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, విజయ్ కార్తీక్, ఆయన టీమ్‌ను అభినందించారు.విజయ్ కార్తీక్ డీవోపీగా పని చేసిన జైలర్ 2 ఇటీవలే విడుదలై విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా జైలర్ 2 కోసం వారు చేసిన అద్భుతమైన వర్క్‌ను ప్రశంసించారు మెగాస్టార్.ప్రస్తుతం కాకా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాలో అనస్వర రాజన్, అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఆంటోనీ ఎల్ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

## 'ఐ హేట్ మ్యారేజ్' టీజర్ విడుదల



సుగి విజయ్, జుప్సీ భద్ర (తొలి పరిచయం) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఐ హేట్ మ్యారేజ్' ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో పరమేశ్ రేణు కుంట్ల దర్శకుడిగా పరిచయమ వుతున్నాడు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన 'అప్పుడే పెళ్లా' అనే లిరికల్ వీడియోకు అనూహ్యమైన స్పందన వచ్చింది. సోషల్ మీడియాలో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. కాగా తాజాగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి Gen Z తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నం ఈ చిత్రం.జీవితం లో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఈ చిత్రంలో కనిపించనుంది. ప్రతి యువత ఈ సినిమాలో క్యారెక్టర్స్‌తో కనెక్ట్ అవుతారు. కొత్త దనం కోరుకునే ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే ఫ్రెష్ కంటెంట్ మా చిత్రంలో వుంది అన్నారు. హారిక రాజేందర్, సాహితి కృష్ణ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్, రవివర్మ అద్దూరి,ప్రభావతి, ఆశ్రిత వేముగంటి, లోహిత్ కుమార్,బేబి తమోఘ్న, రాధ రాయసం, లక్ష్మి, జాకీర్, విజయ్ కుమార్, దాసరి పద్మ రేఖ, శ్రీదేవి ఆర్రోజు, మెయిల్ రమేష్, అరుణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ నటి ఇందు, అఖండ సుధాకర్ రెడ్డి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

## 'హైకూ' సిన్సియర్ లవ్ స్టోరి.. : కోన వెంకట్



హీరోయిన్ శ్రీదేవి మాట్లా డుతూ.. ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చు తుంది. . ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి. అన్నారు. హీరో ఏగన్ మాట్లాడుతూ.. నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్ బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. డైరెక్టర్ యువరాజ్ చిన్నస్వామి నాకు పదేళ్లుగా తెలుసు. ఇప్పుడే మేమిద్దరం కలిసి సినిమా చేశాము. డైరెక్టర్ రామ్ జగదీశ్ మాట్లాడుతూ.. హైకూ తమిళ సినిమా ఇప్పుడు తెలుగులోకి వస్తోంది. హైకూ కి నా పర్సనల్ స్పెషల్ ఇంట్రెస్ట్ జాబిలీ (శ్రీదేవి). ఆమెకు ఇది తమిళ్ డెబ్యూ. ఆవిడ కళ్ళతో ఏ భాష అయినా మాట్లాడగలదు. ఈ సినిమా కోసం ఆమె చాలా కష్టపడింది. కోన వెంకట్ మాట్లాడుతూ.. హైకూ అక్టోబర్ 23న వస్తోంది.

## 'ఆకాశంలో ఒక తార' టీజర్ రిలీజ్



వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'ఆకాశంలో ఒక తార్థతో పాన్ ఇండియా ప్రేక్షకులను అలరించేం దుకు సిద్ధమవుతున్నారు. విభిన్నమైన కథలతో గుర్తింపు తెచ్చు కున్న దర్శకుడు పవన్ సాధినేనితో దుల్కర్ సల్మాన్ తొలిసారి కలిసి పనిచేస్తున్న సినిమా ఇది. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కల్పన తన గ్రామం బౌండరీలు కూడా దాటలేదని చుట్టూ ఉన్నవారు చెబుతుంటారు. కానీ ఆమె మాత్రం భూమి హద్దులను దాటి ఆకాశాన్ని చేరుకుంటానని ధైర్యంగా చెబుతుంది. దుల్కర్ సల్మాన్ లాంటి స్టార్ ఇంతటి స్ఫూర్తిదాయకమైన, మహిళా సాధికారతను చాటిచెప్పే కథలో భాగం కావడమే ఈ సినిమాకు తొలి విజయం. ఈ కథలో కథానాయిక పాత్రకు ప్రాధాన్యతనిస్తూ, ఆమె కలలకు అండగా నిలిచే విధానం దుల్కర్ కథల ఎంపికను మరింత ప్రత్యేకంగా నిలబెడు తుంది. సాత్విక వీరవల్లికి మంచి డెబ్యు రోల్ లభించింది. టీజర్‌లో ఆమె ప్రజెన్స్ ఎంతగానో ఆకట్టుకుంది. పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ, అసాధారణమైన కలలు, ఆశయాలు కలిగిన పాత్రకు ఆమె చక్కగా సరిపోయారు.

18-10pg10exHMNWJQEBPRCKLT.qxdo/p:18-10pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:51 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.